PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 42 సంచిక : 150 | విజయవాడ, శనివారం 31 డిసెంబర్ 2022 | 8 + 8 పేజీలు వెల : రూ. 5. 50

Vol No | Vijayawada, Saturday 31 December 2022 | Rs

కేంద్రం సెస్ బాదుడు

- మూడేళ్లలో రెట్టింపైన వసూళ్లు
- కరోనాలోనూ ఖజానా గలగల
- రాష్ట్రాలకు మొండిచేయి

• లోపలి పేజీలో..•



హంపికి రజతం

- ప్రపంచ బ్లిట్జ్ ఛాంపియన్ షిప్

• లోపలి పేజీలో..•



జ్యుడీషియల్ అకాడమీని ప్రారంభిస్తున్న సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై.చంద్రచూడ్

కేసుల పరిష్కారంలో జాప్యం నివారించండి

- కోర్టు తీర్పుల్లో సామాజిక అంశాలను పరిగణనలోకి తీసుకోవాలి
- సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్
- మంగళగిరి వద్ద ఎపి జ్యుడీషియల్ అకాడమీ ప్రారంభం

ప్రజాశక్తి- గుంటూరు జిల్లా ప్రతినిధి

న్యాయస్థానాల్లో కేసుల పరిష్కారంలో జాప్యాన్ని నివారించాలని న్యాయమూర్తులకు, న్యాయవాదులకు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై.చంద్రచూడ్ సూచించారు. గుంటూరు జిల్లా మంగళగిరి మండలం కాజ వద్ద రాష్ట్ర జ్యుడీషియల్ అకాడమి భవనాన్ని, నాగార్జున విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేసిన సదస్సులో హైకోర్టు రికార్డుల డిజిటలైజేషన్ ప్రాజెక్టుతోపాటు ఆన్‌లైన్ సర్టిఫైడ్ కాపీల జారీకి సంబంధించిన స్టాఫ్టవేర్ అప్లికేషన్స్‌ను శుక్రవారం ఆయన ప్రారంభించారు. హైకోర్టు వార్షిక నివేదికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తులు, న్యాయవాదులనుద్దేశించి సిజెఐ ప్రసంగించారు. దేశంలో 63 లక్షలు కేసులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. తీర్పులు ఇచ్చే ముందు చట్టంలోని కీలక అంశాలతో పాటు సామాజిక పరిస్థితులను కూడా పరిగణలోకి తీసుకోవాలని సూచించారు. పౌరహక్కులను కూడా కాపాడాలన్నారు. ట్రయల్, జిల్లా కోర్టు స్థాయిలోనే జాప్యం నివారించాలని సూచించారు. న్యాయమూర్తులు సొంత సామర్థ్యంపై కూడా విశ్వాసం కలిగి ఉండాలని, నిత్య విద్యార్థులుగా ఉంటూ వృత్తి నైపుణ్యం పెంచుకోవాలని అన్నారు. న్యాయవ్యవస్థలో కేసుల సంఖ్య కన్నా నాణ్యతకు ఎక్కువ ప్రాధాన్యత ఉంటుందని, ఉత్తమ పద్ధతులను పరస్పరం అనుసరించడం ద్వారా లక్ష్యాన్ని చేరుకోవచ్చని తెలిపారు. దీర్ఘకాలికంగా విచారణ పూర్తి కాని కేసుల విషయాన్ని ఆయన ప్రస్తావిస్తూ, 35 ఏళ్ల పాటు గుంటూరు, అనంతపురం జిల్లాల్లో పెండింగ్‌లో ఉన్న కేసులను ఉదహరించారు. మహారాష్ట్రలో పనిచేసిన సందర్భంలో వివిధ అంశాలపై తరచూ చర్చిస్తుండే వారమని, కొన్ని సినిమాలపై కూడా చర్చించి కీలక అంశాలను పరిగణలోకి తీసుకునేవారమని, న్యాయవ్యవస్థ మెరుగపడాలంటే సాంకేతికతను కూడా అభివృద్ధి చేసుకోవాలని తెలిపారు. రాబోయే తరాలకు రికార్డులు భద్రంగా అందించేందుకు డిజిటలైజేషన్, ఇ-ఫైలింగ్ విధానం పగడ్బందీగా నిర్వహించాలని, రానున్న ఐదేళ్లలో ఇ-ఫైలింగ్ విధానం మెరుగుపడాలని పేర్కొన్నారు. దిగువ కోర్టులో మౌలిక సదుపాయాల కల్పన కష్టతరంగా మారిందని, మహిళా న్యాయవాదులకు, మహిళా కక్షిదారులకు కనీసం వాష్ రూములు కూడా ఉండడం లేదన్నారు. 2023లో అయినా జిల్లా, ట్రయల్ కోర్టుల్లో మహిళలకు కనీస మౌలిక సదుపాయాలు

మిగతా 2లో

ఆర్‌బికెలకు ఎరువు బంద్

డిబిటిలో సేల్స్ ఎంటర్ చేయని ఫలితం

కంపెనీలకు కేంద్రం సబ్సిడీ నిలిపివేత	దాంతో ఫెర్టిలైజర్లను ఆపిన సంస్థలు	కొరత ఎదుర్కొంటున్న రబీ రైతు

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి- అమరావతి

రైతు భరోసా కేంద్రాలకు (ఆర్‌బికె) ఎరువుల కంపెనీలు ఎరువుల సరఫరా నిలిపేశాయి. ప్రధానంగా యూరియా సరఫరాను ఆపేసినట్లు తెలుస్తోంది. ఆర్‌బికెలు కేంద్రం ప్రవేశపెట్టిన నగదు బదిలీ (డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్ఫర్- డిబిటి) విధానాన్ని సక్రమంగా అమలు చేయనందున కంపెనీలు ఎరువుల సరఫరాను నిలిపేసినట్లు చెబుతున్నారు. ఎరువులన్నింటిలోకి ఒక్క యూరియాను మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం ఆర్‌బికెలలో విక్రయిస్తుండటంతో కంపెనీలు కక్షపూరితంగా ఎరువుల సరఫరాకు కోతలు పెడుతున్నాయన్న ఆరోపణలూ వినిపిస్తున్నాయి. అటు కంపెనీలు ఇటు ప్రభుత్వం మధ్య రబీ రైతులను ఎరువుల కొరత వేధిస్తోంది. ఇప్పటికే రబీ పంటలు ఒక మోస్తరుగా సాగు చేసిన నెల్లూరు, ప్రకాశం, రాయలసీమ జిల్లాల్లో ఎరువుల సమస్య ఎక్కువగా ఉంది. ఆర్‌బికెలకు దాదాపు నెల రోజులుగా యూరియా, ఇతర ఎరువుల సరఫరా నిలిచిపోయింది. నిల్వలు నిండుకున్నాయి. ప్రభుత్వ ఆర్‌బికెలలో ఎరువులకు కొరత నెలకొనడంతో అవకాశంగా తీసుకున్న ప్రైవేటు డీలర్లు అధిక రేట్లను రైతుల నుంచి గుంజుతున్నారు.



ఇ-పోస్ తంటా

ఎరువుల సబ్సిడీ పాలసీలో కేంద్రం డిబిటిని ప్రవేశపెట్టింది. గతంలో ఎరువుల సబ్సిడీలను కంపెనీలకు ప్రణాళికాబద్ధంగా చెల్లించేది. డిబిటి విధానంలో ఇ-పోస్ యంత్రాల్లో నమోదైన సేల్స్ ప్రకారం ఏ రోజుకారోజు సబ్సిడీలను కంపెనీలకు బదిలీ చేస్తోంది. రైతులు ఎరువులు కొనేటప్పుడే ఆధార్ బేస్‌గా బయోమెట్రిక్ వేలిముద్రలు వేయాలి. మన రాష్ట్రంలో వైసిపి సర్కారు ప్రతి గ్రామంలో ఆర్‌బికె నెలకొల్పి అక్కడే ఎరువులు విక్రయిస్తోంది. ముఖ్యంగా యూరియానే అధికంగా అందుబాటులో ఉంచుతోంది. ఆర్‌బికెలకు ఎపి మార్క్‌ఫెడ్ ద్వారా ఎరువులు సరఫరా అవుతున్నాయి. ఆర్‌బికెలు, మార్క్‌ఫెడ్ మధ్యలో కొన్ని మండలాలకొక స్టోరేజి హబ్ ఉంది. ఆర్‌బికె సిబ్బంది రైతులకు ఎరువులు విక్రయిస్తున్నారు. కానీ పైనుంచి సరైన పర్యవేక్షణ లేక రైతుల నుంచి ఇ-పోస్ మిషన్లలో వేలిముద్రలు సక్రమంగా తీసుకోవట్లేదు. దాంతో ఎరువుల కంపెనీలకు ఆర్‌బికెలలో సేల్స్‌పై కేంద్రం నుంచి సబ్సిడీ పడట్లేదు. ఆ కారణం చూపించి కంపెనీలు మార్క్‌ఫెడ్‌కు ఎరువుల సరఫరా తగ్గించాయి. ఇంకో విషయమేమంటే ఆర్‌బికెలకు, హబ్‌లకు లైసెన్సులు, జిఎస్‌టి ఐడిలు లేవు. అందువలన ఇ-పోస్ యంత్రాల్లో సేల్స్ నేరుగా రికార్డ్ కావట్లేదు. పైలెట్ ప్రాజెక్టు కింద ఆర్‌బికెలకు, హబ్‌లకు లైసెన్సులు, జిఎస్‌టి ఐడిల ప్రక్రియ మొదలుపెట్టారు.

నడుస్తున్న వార్

ఎరువుల కంపెనీలు, ప్రభుత్వం మధ్య కొన్నాళ్లగా వార్ నడుస్తోంది. కేంద్రం రాష్ట్రానికి కేటాయించిన ఎరువులను కంపెనీల వారీగా వర్గీకరించి సక్రమంగా సరఫరా, పంపిణీ చేయించాల్సిన బాధ్యత రాష్ట్ర వ్యవసాయశాఖదే. ఆర్‌బికెల కోసమని రాష్ట్రానికి కేటాయించిన యూరియాలో సగం మార్క్‌ఫెడ్‌కు ఇస్తున్నారు. ఒక్కోక్క ప్రాంతంలో 60-75 శాతం కూడా తీసుకుంటున్నట్లు కంపెనీలు ఆరోపిస్తున్నాయి. ఇదిలా ఉండగా, చాలా ప్రైవేటు కంపెనీలు యూరియాతో లింక్ పెట్టి కాంప్లెక్స్, ఇతర బయో ఎరువులను రైతులకు బలవంతంగా అంటగడుతున్నాయి.

ప్రభుత్వం ఎక్కువ యూరియా తీసుకోవడంతో తమ లాభాలకు గండిపడుతోందని గుర్రుగా ఉన్న కొన్ని కంపెనీలు ఉద్దేశపూర్వకంగా మార్క్‌ఫెడ్, ఆర్‌బికెలకు ఎరువులు ఇవ్వట్లేదని ఆరోపణలొస్తున్నాయి. కాగా కంపెనీల, అధికారుల, డీలర్ల వాదన మరోలా ఉంది. ప్రకాశం, నెల్లూరు వంటి చోట్ల రైతులు మూడు నెలలకు అవసరమైన యూరియాను దొరకదేమోనని ముందే ఒకేసారి కొనిపెట్టుకోవడం వలన కొరత నెలకొందని చెబుతున్నారు. ఇదిలా ఉండగా, కంపెనీల కక్ష సాధింపుపై కేంద్రంతో మాట్లాడి సమస్యను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం సజావుగా స్పందించట్లేదని విమర్శలొస్తున్నాయి.

చెప్పిందే చేస్తా....

- నర్సీపట్నం సభలో సిఎం జగన్
- మెడికల్ కాలేజీతో పాటు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి- అనకాపల్లి ప్రతినిధి

తాను చెప్పిందే చేస్తానని, చేసిందే చెబుతానని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అన్నారు. అనకాపల్లి జిల్లా నర్సీపట్నం మండలం జోగునాథునిపాలెం వద్ద మెడికల్ కళాశాలతో పాటు మొత్తం 986 కోట్ల రూపాయల విలువైన పలు అభివృద్ధి కార్యక్రమాలకు గురువారం ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం నర్సీపట్నం ఎంఎల్‌ఎ పెట్ల ఉమాశంకర్ గణేష్ అధ్యక్షతన జరిగిన సభలో మాట్లాడుతూ నర్సీపట్నం రూపు రేఖలు త్వరలో మారనున్నాయని అన్నారు. 500 కోట్ల రూపాయలతో మెడికల్ కళాశాల నర్సీపట్నం ప్రాంతానికి రాబోతోందని, 150 మెడికల్ కళాశాల సీట్లు కూడా అదనంగా రాష్ట్రానికి వస్తాయని తెలిపారు. మెడికల్ కళాశాలతో పాటు అనుబంధంగా నర్సింగ్ కాలేజి కూడా రాబోతోందని చెప్పారు. 'ఇచ్చిన ప్రతిమాట నిలబెట్టుకుంటాం. వాటినే చెబుతాం.' అని ఆయన అన్నారు. వచ్చే జనవరి నుంచి సామాజిక పింఛను కింద రూ.2,750 చెల్లించనున్నట్లు తెలిపారు. ఈ పింఛన్లు పెరుగుతాయి తప్ప, తగ్గవన్నారు. ఎన్నికల మ్యానిఫెస్టోలో చెప్పిన అంశాల్లోని 98.4 శాతం హామీలు నెరవేర్చామన్నారు. రూ.470 కోట్లతో ఏలేరు-తాండవ కెనాల్ లింకు ప్రాజెక్టు అనుసంధాన పనులు త్వరలో ప్రారభంకానున్నాయన్నారు. తన సభకు జనం వచ్చారని చూపించడానికి ఫొటో, డ్రోన్ షాట్‌ల కోసం ఎనిమిది మందిని చంద్రబాబు బలిగొన్నారని విమర్శించారు.. ఉప ముఖ్యమంత్రులు బూడి ముత్యాలనాయుడు, పి.రాజన్నదొర, మంత్రులు అమర్‌నాథ్, దాడిశెట్టి రాజా, వి.రజని, అంబటి రాంబాబు, జిల్లా పరిషత్తు చైర్‌పర్సన్ సుభద్ర, అనకాపల్లి ఎంపి డాక్టర్ సత్యవతి, జిల్లా కలెక్టర్ రవి పట్టాన్‌శెట్టి, సినీనటుడు ఆర్.నారాయణమూర్తి, పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు.



మెడికల్ కాలేజీ మ్యాప్‌ను పరిశీలిస్తున్న సిఎం జగన్మోహన్ రెడ్డి

ఎక్కడికక్కడ అరెస్టులు

సిఎం పర్యటన నేపథ్యంలో పోలీసులు ఎక్కడికక్కడ ప్రతిపక్ష పార్టీల నాయకులను, ప్రజా సంఘాల నాయకులను అరెస్టులు చేశారు. పలువురిని గృహ నిర్బంధాలు చేశారు. సిపిఎం, సిపిఐ, టిడిపి నాయకుల అరెస్టును, గృహ నిర్బంధాలను టిడిపి మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు, సిపిఎం అనకాపల్లి జిల్లా కార్యదర్శి కె.లోకనాథం వేర్వేరుగా ఖండించారు.

ప్రధాని మోడీకి మాతృ వియోగం



- హీరాబెన్ కన్నుమూత

అహ్మదాబాద్ : ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మాతృమూర్తి హీరాబెన్ మోడీ (వందేళ్లు) శుక్రవారం తెల్లవారు జామున 3.30 గంటల సమయంలో కన్నుమూశారు. ఈ విషయాన్ని మోడీ సామాజిక మాధ్యమాల ద్వారా ప్రకటించారు. 'అద్భుతంగా సాగించిన శతాధిక వసంతాల జీవితం దేవుని పాదాల చెంతకు చేరింది. నిస్వార్థ కర్మయోగిలా, సన్యాసినిలా తన జీవితాన్ని సాగించిన ఆమె చివరి వరకు విలువలకు కట్టుబడిన జీవితాన్నే గడిపారు' అని ఆయన పోస్టు చేశారు. గత రెండు రోజులుగా ఇక్కడి యుఎన్ మెహతా హార్ట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఆమెను బుధవారం మధ్యాహ్నం మోడీ పరామర్శించి వెళ్లారు. వైద్యులతో మాట్లాడారు. పరిస్థితి విషమించడంతో ఆమె శుక్రవారం కన్నుమూశారు. అంత్యక్రియలు కూడా శుక్రవారమే ముగిశాయి. గాంధీనగర్‌లోని ఆమె నివాసం నుండి ప్రారంభమైన అంతిమయాత్రలో మోడీ తల్లి పాడెను మోసి, సోదరులతో కలిసి కన్నీటి వీడ్కోలు పలికారు. హీరాబెన్ మృతి పట్ల రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సహా పలువురు ప్రముఖులు సంతాపం తెలియజేశారు.

ఎంఎల్‌సి ఎన్నికల్లో భారీగా కొత్త ఓటర్లు

- తుది జాబితా విడుదల

ప్రజాశక్తి- అమరావతి బ్యూరో

త్వరలో జరగనున్న ఎంఎల్‌సి ఎన్నికలకు భారీగా కొత్త ఓటర్లు నమోదయ్యారు. ఈ మేరకు ఎన్నికల సంఘం ఓటర్ల తుది జాబితాను శుక్రవారం విడుదల చేసింది. దీని ప్రకారం ఎన్నికలు జరగనున్న మూడు గ్రాడ్యుయేట్ నియోజకవర్గాలు, రెండు ఉపాధ్యాయ నియోజక వర్గాలకు కలిపి 1,40,523 మంది ఈ ఎన్నికల్లో కొత్త ఓటర్లుగా నమోదయ్యారు. మరోవైపు ఈ ఓటర్ల జాబితాలో పెద్ద ఎత్తున అవకతవకలు చోటు చేసుకున్నాయని, అర్హతలు లేని వారిని ఓటర్లుగా నమోదు చేశారని విమర్శలు వచ్చిన సంగతి తెలిసిందే. ఈ మేరకు ఎన్నికల సంఘానికి కూడా పలు ఫిర్యాదులందాయి. దీంతో ఐదు నియోజకవర్గాలకు సంబంధించి 31,949 ఓట్లను ఎన్నికల కమిషన్ తొలగించింది. శ్రీకాకుళం, విజయనగరం గ్రాడ్యుయేట్ నియోజకవర్గంలో 10,884 ఓట్లను తొలగించగా, 50,730 మంది కొత్త ఓటర్లుగా చేరారు. ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు గ్రాడ్యుయేట్ నియోజకవర్గంలో 11,758 మందిని తొలగించగా, 30,866 మందికి కొత్తగా ఓటు హక్కు లభించింది. కడప, అనంతపురం, కర్నూలు గ్రాడ్యుయేట్ నియోజకవర్గంలో 7,911 మందిని ఓటర్ల జాబితా నుండి తొలగించగా, 46,070 మందికి కొత్త ఓటర్లుగా నమోదయ్యారు. ఉపాధ్యాయ నియోజకవర్గంలోనూ ఇదే పరిస్థితి. తొలగించిన ఓట్లకన్నా కొత్తగా నమోదైన ఓట్లే అధికంగా ఉన్నాయి. ప్రకాశం, చిత్తూరు, నెల్లూరు ఉపాధ్యాయ నియోజకవర్గంలో 788 ఓట్లను తొలగించగా, 6,781 మందికి కొత్తగా ఓటు హక్కు లభించింది. కడప, అనంతపురం, కర్నూలు ఉపాధ్యాయ నియోజకవర్గంలో

మిగతా 2లో

ఏప్రిల్ 3 నుంచి టెన్త్ పరీక్షలు

- 6.60 లక్షల మంది దరఖాస్తు
- ఆరు పేపర్లతోనే

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

పదో తరగతి పరీక్షలు ఏప్రిల్ 3 నుంచి 18వ తేదీ వరకూ నిర్వహించనున్నట్లు ప్రభుత్వ పరీక్షల విభాగం డైరెక్టర్ డి దేవానందరెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన టైమ్‌టేబుల్‌ను విడుదల చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 6,60,859 మంది విద్యార్థులు పరీక్షల కోసం దరఖాస్తు చేసుకున్నారని వివరించారు. ఫీజు చెల్లించే గడువు గురువారం ముగిసిందని తెలిపారు. రూ.200 అపరాధ రుసుంతో జనవరి 3వ తేదీ వరకు, రూ.500 అపరాధ రుసుంతో జనవరి 9వ తేదీ వరకు చెల్లించవచ్చునని వెల్లడించారు. కొన్ని ప్రైవేట్ పాఠశాలలు పరీక్ష ఫీజు రూ.125 కంటే అధికంగా తీసుకున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, ఇది వాస్తవమని తేలితే చర్యలు ఉంటాయని హెచ్చరించారు. పరీక్ష రుసుం తేదీల నోటిఫికేషన్ ప్రకారం ఎంఎన్‌ఆర్‌ను డిఇవో కార్యాలయంలో జనవరి 9వ తేదీలోపు సమర్పించాల్సి ఉంది. డిజిటలైజేషన్‌లో భాగంగా ఈ విద్యాసంవత్సరం నుంచి రాష్ట్రంలోని పాఠశాలలు ఎంఎన్‌ఆర్‌ను డిఇవో, ఇతర ఏ కార్యాలయంలో సమర్పించాల్సిన అవసరం లేదని వెల్లడించారు. ఏప్రిల్‌లో ఈ పరీక్షలు 11 పేపర్లకు బదులు 6 పేపర్లలోనే జరగనున్నాయి. మొత్తం వంద మార్కులకు పరీక్ష ఉంటుంది. ఫార్మెటివ్, సమ్మెటివ్ పరీక్షల నుంచి ఇస్తున్న అంతర్గత మార్కుల విధానాన్ని ప్రభుత్వం రద్దు చేసింది. సాధారణ విద్యార్థులకు ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.45 గంటల వరకు పరీక్ష జరగనుంది. అంటే ఒక్కో సబ్జెక్టు 3.15 గంటల పాటు విద్యార్థులు రాయనున్నారు.



పదో తరగతి షెడ్యూల్

తేది	సబ్జెక్ట్
03-04-2023 (సోమవారం)	మొదటి భాష (పేపర్-1)
06-04-2023 (గురువారం)	రెండవ భాష
08-04-2023 (శనివారం)	ఇంగ్లీష్
10-04-2023 (సోమవారం	మ్యాథమెటిక్స్
13-04-2023 (గురువారం)	సైన్స్
15-04-2023 (శనివారం)	సోషల్ స్టడీస్
17-04-2023 (సోమవారం)	ప్రథమ భాష పేపర్-2 (కంపొజిట్‌కోర్సు) ఒఎస్ఎస్‌సి మెయిన్ ల్యాంగ్వేజ్-1
18-04-2023 (మంగళవారం)	ఒఎస్ఎస్‌సి మెయిన్ లాంగ్వేజ్-2 ఎస్ఎస్‌సి వొకేషనల్ కోర్సు

జనవరి మొదటి వారంలో పొగాకు బోర్డు వద్దకు రాయబారం

- రౌండ్ టేబుల్ సమావేశం నిర్ణయం



కొత్త ఏడాదిలో 5జి బాదుడే..

• లోపలి పేజీలో..•

'వెలుగు' సర్క్యులర్లపై 6న రాష్ట్ర వ్యాప్త ఆందోళన

- ఎపి వెలుగు విఒఎ ఉద్యోగుల సంఘం రాష్ట్ర మహాసభలో తీర్మానం
- అధ్యక్షులుగా రూపాదేవి, ప్రధాన కార్యదర్శిగా ధనలక్ష్మి



రూపాదేవి



ధనలక్ష్మి

ప్రజాశక్తి- అనకాపల్లి

వెలుగు ఉద్యోగులకు నష్టం చేకూర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన సర్క్యులర్లను రద్దు చేయాలని కోరుతూ వచ్చే నెల ఆరున రాష్ట్ర వ్యాప్త ఆందోళన నిర్వహించాలని ఎపి వెలుగు విఒఎ (యానిమేటర్స్) ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాలుగో మహాసభలో తీర్మానించారు. అనకాపల్లిలోని వివి.రమణ రైతు భారతి వ్యవసాయదారుల సంఘం సమావేశ మందిరంలో రెండు రోజుల పాటు జరిగిన మహాసభ శుక్రవారంతో ముగిసింది. సంఘం నూతన అధ్యక్షులుగా రూపాదేవి (అనకాపల్లి), ప్రధాన కార్యదర్శిగా ధనలక్ష్మి (రాష్ట్ర కేంద్రం) ఎన్నికయ్యారు. విఒఎలుగా ఉన్న పురుషుల తొలగింపును నిలిపేయాలని, విఒఎలపై వేధింపులు ఆపాలని, దళిత, గిరిజన, మైనారిటీ మహిళలపై జరుగుతున్న దాడులు అరికట్టాలని, ఎస్‌సి, ఎస్‌టి అత్యాచార నిరోధక చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని మహాసభ డిమాండ్ చేసింది. రెండో రోజు మహాసభలో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ధనలక్ష్మి మాట్లాడుతూ మూడు సంవత్సరాల కాలపరిమితి సర్క్యులర్ ఉండగానే, 60 సంవత్సరాలు దాటిన వారిని తొలగించాలని రెండో సర్క్యులర్ జారీ చేయడంతో వెలుగు ఉద్యోగుల్లో ఆందోళన నెలకొందన్నారు. సంఘం రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్.రూపాదేవి, అనకాపల్లి జిల్లా గౌరవాధ్యక్షులు వివి.శ్రీనివాసరావు ప్రసంగించారు.

55 మందితో నూతన కమిటీ ఎన్నిక

సంఘం నూతన రాష్ట్ర కమిటీని 55 మందితో ఎన్నుకున్నారు. వీరిలో 19 మంది ఆఫీస్ బేరర్స్‌గా ఎన్నుకోబడ్డారు. కోశాధికారిగా ఎ.తిరుపతయ్య (నంద్యాల), ఉపాధ్యక్షులుగా వి.నిర్మలమ్మ, కృష్ణమ్మ, రెడ్డప్ప, సోమన్న, కె.లక్ష్మి, ఉమాదేవి, ఎల్‌బి.రాజ్ కుమార్, వి.నాగనిర్మల, కార్యదర్శులుగా రజని, రామకృష్ణ, నాగరాజు, పరంజ్యోతి, సుంకన్న ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

పింఛన్ల రద్దు అన్యాయం

- రాష్ట్రంలో పలుచోట్ల బాధితుల ఆందోళనలు

ప్రజాశక్తి-యంత్రాంగం

రాష్ట్ర ప్రభుత్వం తొలగించిన పింఛన్లను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ బాధితులు శుక్రవారం రాష్ట్రంలో పలుచోట్ల ఆందోళనలు చేశారు. నిబంధనల పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది మంది పేదల పింఛన్లు తొలగించడం దారుణమని, పింఛన్ల తొలగింపును ప్రభుత్వం విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ.. వితంతువులు, వికలాంగులు, వృద్ధులు, ఒంటరి మహిళల పింఛన్లను రద్దు చేయడం అన్యాయమన్నారు. ఆర్థిక భరోసాగా ఉన్న పింఛన్లను తొలగించడంతో వారంతా వీధిన పడాల్సి వచ్చిందని తెలిపారు. ప్రజాప్రతినిధులు, నాయకులు, ఇసుక, మద్యం మాఫియా కోట్ల రూపాయలను ఆర్జిస్తుంటే వారిపై ప్రతాపం చూపని ప్రభుత్వం పేదల పింఛన్లు తొలగించడం ఏమిటని ప్రశ్నించారు. వివిధ కారణాలతో తొలగించిన పింఛన్లను వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. అనంతపురం జిల్లాలోని గుత్తి, గుంతకల్లు, ఉరవకొండ, అనంతపురం పట్టణాల్లోని సచివాలయాల వద్ద సిపిఎం ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. అనంతరం పింఛన్లను పునరుద్ధరించాలని కోరుతూ సచివాలయ అధికారులకు వినతిపత్రం అందజేశారు. విశాఖలోని జివిఎంసి జోన్ - 4 కార్యాలయం వద్ద సిఐటియు జగదాంబ జోన్ కమిటీ ఆధ్వర్యాన నిరసన తెలిపారు. జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద వికలాంగుల హక్కుల పోరాట సమితి (విహెచ్‌పిఎస్) ఆధ్వర్యాన ఆందోళన చేపట్టారు. నెల్లూరు కార్పొరేషన్ కార్యాలయం ఎదుట సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా చేశారు. లబ్ధిదారులందరికీ పెన్షన్లు యథాతథంగా పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. తొలుత భారాషాహిద్ దర్గా నుంచి కార్పొరేషన్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం కార్పొరేషన్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ డిప్యూటీ మేయర్ మాదాల వెంకటేశ్వర్లు మాట్లాడారు.



నెల్లూరు నగరపాలక సంస్థ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న బాధితులు, సిపిఎం నేతలు

18.52 లక్షల టన్నుల ధాన్యం సేకరణ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రవ్యాప్తంగా రూ.3780.91 కోట్ల విలువైన 18,52,383 టన్నుల ధాన్యం సేకరించినట్లు పౌరసరఫరాల కమిషనర్ వీరపాండ్యన్ తెలిపారు. దీనికిగాను 2,84,089 మంది రైతులకు రూ.2924.77 కోట్లను చెల్లించినట్లు పేర్కొన్నారు. దీంతోపాటు గోనెసంచులు, హమాలీలు, రవాణా ఖర్చులు మద్దతు ధరతోపాటు 21 రోజులలోపు చెల్లించనున్నట్లు వివరించారు. గోనె సంచులు, హమాలీల తాలూకా రూ.45.91 కోట్లకుగాను రూ.20 కోట్లు రైతుల ఖాతాల్లో వేశామని తెలిపారు. గత మూడేళ్లతో పోలిస్తే ధాన్యం సేకరణ ఎక్కువగానే చేపట్టామని పేర్కొన్నారు. రైతు భరోసా కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేస్తున్నామని వివరించారు. రైతులకు ఎదురయ్యే సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.

ప్రజాశక్తిపై స్పందన ఫోన్ : 9490099006

ప్రజల పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. ప్రజాశక్తిలో మీకు నచ్చిన నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది.

94900 99006 ఫోన్ నెంబర్‌కు ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయింత్రం 6 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే..

స్పందన, ప్రజాశక్తి తెలుగు డైలీ, ప్రజాశక్తి భవనం-అమరరెడ్డి కాలనీ, అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి, గుంటూరు జిల్లా - 522 501కు కానీ **editorprajasakthi@gmail.com**కు పంపవచ్చు.

గంజాయి, డ్రగ్స్‌పై 644 కేసులు

- 101 మందిపై పిడి యాక్టు
- ఎస్ఇబి వార్షిక నివేదిక విడుదల
- అనధికార మద్యం విక్రయాలపై 6,490 కేసులు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్ కేసులు విపరీతంగా పెరిగాయి. రాష్ట్రంలో 685 ఎకరాల్లో సాగవుతున్న గంజాయిని ధ్వంసం చేసినట్లు ఎస్ఇబి శుక్రవారం విడుదల చేసిన వార్షిక నివేదికలో పేర్కొంది. నాటుసారా తయారుచేస్తున్న 2,196 గ్రామాల్లో 26,148 కేసులు నమోదు చేసి, 17,348 మందిని అరెస్టు చేశారు. 3.02 లక్షల లీటర్ల సారాయిని స్వాధీనం చేసుకున్నారు.

ఇతర రాష్ట్రాల నుంచి వస్తున్న 77,444 లీటర్ల మద్యాన్ని, అనధికార మద్యం విక్రయదారులపై 6490 కేసులు నమోదు చేశారు. వారి నుంచి 16,231 లీటర్ల లిక్కర్ సీజ్ చేశారు. గంజాయి, సింథటిక్ డ్రగ్స్‌పై 344 కేసులు నమోదు చేశారు. 26,242 కేజీల గంజాయి సీజ్ చేశారు. సాగు ప్రాంతాలపై దాడులు చేసి 30,93,000 మొక్కలను ధ్వంసం చేశారు. 77,210 కిలోల గంజాయిని, 147 లీటర్ల హాషిష్ ఆయిల్‌ను ధ్వంసం చేశారు. ఇసుక అక్రమ రవాణాకు సంబంధించి 3745 కేసులు నమోదు చేసి, 6,103 మందిని అరెస్టు చేశారు. పదేపదే నేరాలకు పాల్పడుతున్న 25,282 మందిని గుర్తించి వారిపై బైండోవర్ కేసులు నమోదు చేశారు. ఉల్లంఘించిన 377 మంది నుంచి రూ.64,18,500 జరిమానా వసూలు చేశారు. 101 మందిపై పిడి యాక్టు నమోదు చేశారు. సీజ్ చేసిన వాహనాలను జప్తు చేసి రూ.18,49,33,193 వసూలు చేసినట్లు సెబ్ అధికారులు వివరించారు. వచ్చే నాలుగు నెలల్లో డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడానికి సిఎం మార్గనిర్దేశంలో కార్యక్రమాలు చేపడతామని కమిషనర్ పేర్కొన్నారు.

భవిష్యత్తు పోరాటాలకు దిశానిర్దేశం

- భీమవరంలో 2 నుంచి సిఐటియు రాష్ట్ర మహాసభ
- హాజరుకానున్న కేరళ న్యాయ శాఖ మంత్రి రాజీవ్ : ఎమ్మెల్సీ షేక్ సాబ్జీ
- నుంచి సాంస్కృతిక కార్యక్రమాలు ప్రారంభం

ప్రజాశక్తి - భీమవరం

పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలో జనవరి 2, 3, 4 తేదీల్లో జరగనున్న సిఐటియు 16వ రాష్ట్ర మహాసభ భవిష్యత్ పోరాటాలకు దిశానిర్దేశం చేయనుందని ఆహ్వాన సంఘం గౌరవాధ్యక్షులు, ఎమ్మెల్సీ షేక్ సాబ్జీ తెలిపారు. స్థానిక యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. మొదటి రోజు జనవరి రెండన వేలాది మంది కార్మికులతో భారీ ప్రదర్శన, బహిరంగ సభ జరగనుందని తెలిపారు. మహాసభకు 26 జిల్లాల నుంచి 800 మంది కార్మిక, ఉద్యోగ సంఘాల నేతలు ప్రతినిధులుగా హాజరవుతారని అన్నారు. కార్మికులు, ఉద్యోగులు, కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ కార్మికులు, చిరుద్యోగుల సమస్యలతోపాటు నిరుద్యోగం, ఉద్యోగ భద్రత వంటి వాటిపై చర్చించి రాష్ట్ర వ్యాప్తంగా భవిష్యత్ కార్యాచరణ రూపొందించుకోవడం కోసం మహాసభలో చర్చిస్తారన్నారు. అల్లూరి శ్రీరామరాజు కల్యాణ మండపంలో సిఐటియు జెండా ఆవిష్కరణతో రాష్ట్ర మహాసభ ప్రారంభమవుందని ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి డిఎన్‌విడి.ప్రసాద్ తెలిపారు. ఈ నెల 28న ఇచ్ఛాపురం, కుప్పం, శ్రీకాకుళం జిల్లా మందాడ నుంచి మూడు కార్మిక చైతన్య యాత్రలు ప్రారంభమయ్యాయని, ఒకటో తేదీన పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం వద్ద అవి ప్రవేశిస్తాయని తెలిపారు. అదే రోజు సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు ప్రారంభమవుతాయని తెలిపారు. రెండో తేదీన తాడేపల్లిగూడెం నుంచి భారీ మోటార్ సైకిల్ ర్యాలీ భీమవరం వరకూ సాగుతుందని వివరించారు. బహిరంగ సభలో ముఖ్యఅతిథిగా కేరళ పరిశ్రమలు, న్యాయశాఖ మంత్రి పి.రాజీవ్, ప్రధాన వక్తలుగా సిఐటియు అఖిల భారత అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డాక్టర్ కె.హేమలత, తపన్ సేన్ హాజరు కానున్నారన్నారు. సిఐటియు రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సిహెచ్ నర్సింగరావు, ఎంఎ.గపూర్, ఎమ్మెల్సీలు ఇళ్ల వెంకటేశ్వరరావు, షేక్ సాబ్జీ, అఖిలభారత ఉపాధ్యక్షులు జి.బేబీరాణి, రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.ఉమామహేశ్వరరావు ప్రసంగిస్తారని తెలిపారు. విలేకరుల సమావేశంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు జెఎన్‌వి గోపాలన్, నాయకులు బి.వాసుదేవరావు పాల్గొన్నారు.



యలమందలో దెబ్బతిన్న పైరును చూపుతున్న కౌలురైతు సంఘం నాయకులు

మిర్చి రైతుకు రూ.50 వేల పరిహారం

- కౌలురైతు సంఘం డిమాండ్
- పల్నాడు జిల్లాలో దెబ్బతిన్న పొలాల పరిశీలన

ప్రజాశక్తి - నరసరావుపేట (పల్నాడు జిల్లా)

ప్రకృతి వైపరీత్యాలు, తెగుళ్ల కారణంగా నష్టపోయిన మిర్చి రైతులకు ఎకరాకు రూ.50 వేల చొప్పున నష్టపరిహారం ఇవ్వాలని ఏపి కౌలురైతు సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు వై.రాధాకృష్ణ, ఎం.హరిబాబు డిమాండ్ చేశారు. ఇ-క్రాప్‌లో నమోదైన పొలాలకు బీమా పరిహారం ఇవ్వాలని కోరారు. పల్నాడు జిల్లా నరసరావుపేట మండలంలోని యలమంద, పెద్దతురకపాలెం గ్రామాల్లో దెబ్బతిన్న మిర్చి పొలాలను శుక్రవారం వారు పరిశీలించారు. గతేడాది నీటి వసతున్న పైర్లకు పంటల బీమా లేకుండా, కేవలం వర్షాధార పంటలకే వర్తింపజేశారని తెలిపారు. దీంతో ఎకరాకు రూ.2.5 లక్షలు పెట్టుబడి పెట్టిన రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. ఈ ఏడాది కౌలు కాకుండా లక్ష రూపాయల వరకు రైతులు ఖర్చు చేశారని, తెగుళ్ల బెడద నుండి పైరును కాపాడుకోవడానికి అప్పులు చేసి మరీ మందులు పిచికారీ చేస్తున్నా పంట చేతికందక నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెగుళ్లు, వర్షాల కారణంగా పంటలు నష్టపోతున్నా అధికారులుగానీ, ప్రభుత్వంగానీ పొలాలను పరిశీలించలేదని అన్నారు. గతేడాది మిర్చి పంట మొత్తం దెబ్బతిన్నా రైతులకు ఒక్క రూపాయి కూడా పరిహారం దక్కలేదని గుర్తు చేశారు. పంటల బీమాలో లోపాలను సరిదిద్దాలని డిమాండ్ చేశారు. వీటన్నింటిపై ప్రభుత్వం స్పందించి బాధిత రైతులకు పరిహారం చెల్లించాలని, రైతుల ఆత్మహత్యలను ఆడ్డుకోవాలని కోరారు. లేకుంటే పోరాటం తప్పదని హెచ్చరించారు. పంటలను పరిశీలించిన వారిలో సంఘం పల్నాడు జిల్లా అధ్యక్షులు కె.రామారావు, నాయకులు కె.శివరామకష్ణ, కె.ఆంజనేయులు, ఐ.కోటేశ్వరరావు ఉన్నారు.



ఎస్‌డబ్ల్యుఎఫ్ డైరీ ఆవిష్కరణ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ 2023వ సంవత్సర వార్షిక డైరీని ఆర్‌టిసి మేనేజింగ్ డైరెక్టర్ ద్వారకా తిరుమలరావు శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్‌డబ్ల్యుఎఫ్ నూతన కమిటీని రాష్ట్ర అధ్యక్షులు సుందరయ్య ఎమ్‌డికి పరిచయం చేశారు. ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు జిలానీబాషా, ప్రధాన కార్యదర్శి అయ్యపరెడ్డి, ప్రచార కార్యదర్శి టిపిఆర్ దొర, ఉపాధ్యక్షులు పరశురామ్, కృష్ణారావు, రామయ్య, తిరుపతిరెడ్డి, హరిప్రసాదు, ట్రెజరర్ దివాకర్, రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్‌టిసిలో సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రాన్ని సమర్పించారు.



కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహిస్తున్న నేతలు

అంత్యక్రియల చార్జి పెంచొద్దు

- అఖిలపక్షం ఆధ్వర్యాన ధర్నా

ప్రజాశక్తి - ఏలూరు

ఏలూరు మున్సిపల్ కార్పొరేషన్ శ్మశాన వాటికల్లో అంత్యక్రియలకు మృతదేహానికి రూ.ఐదు వేలు డబ్బు వసూలు చేయాలనే 53వ తీర్మానం రద్దు చేయాలని కోరుతూ అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యాన శుక్రవారం ఏలూరు కలెక్టరేట్ వద్ద భారీ ధర్నా జరిగింది. ఈ ధర్నాకు అధ్యక్షత వహించిన సిపిఎం నగర కార్యదర్శి పళ్లెం కిషోర్‌తో పాటు సిపిఐ జిల్లా సమితి కార్యదర్శి ఉప్పులూరి హేమశంకర్, సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులు బద్దా వెంకట్రావు, కాంగ్రెస్ నగర అధ్యక్షులు రాజనాల రామ్మోహన్‌రావు, జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి రెడ్డి అప్పలనాయుడు, టిడిపి మాజీ కార్పొరేటర్ చోడే వెంకటరత్నం నాయుడు మాట్లాడారు. రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా ఏలూరు మున్సిపల్ కార్పొరేషన్‌లోని శ్మశాన వాటికల్లో అంత్యక్రియలకు రూ.ఐదు వేలు వసూలు చేయాలనే తీర్మానం 53ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. వైసిపి ప్రభుత్వం ఇప్పటికే ఏ రాష్ట్రంలోనూ లేనివిధంగా చెత్త పన్ను వేసిందని, నేడు అంత్యక్రియలకు డబ్బు వసూళ్లు చేస్తున్నారన్నారని విమర్శించారు. కాటికాపరులను మున్సిపల్ కార్పొరేషన్ సిబ్బందిగా గుర్తించి, వారికి కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. విద్యుత్ స్మశాన వాటికలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్, జెసి, ఇన్‌ఛార్జి కమిషనర్లకు వినతిపత్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమానికి సిపిఎం నేతలు బి సోమయ్య, వి సాయిబాబు, బి జగన్నాథరావు, సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ బండి వెంకటేశ్వరరావు, జనసేన నగర అధ్యక్షుడు కాశీ నరేష్, సిపిఐ, సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ, కాంగ్రెస్, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

రూ.1,000కి మించి ఉండకూడదు

- ఉద్యోగుల హ్యాండ్‌క్యాష్‌పై ప్రభుత్వ ఉత్తర్వులు

ప్రజాశక్తి- అమరావతి బ్యూరో

విధి నిర్వహణలో ఉన్న ప్రభుత్వ ఉద్యోగుల వద్ద వెయ్యి రూపాయలకు మించి నగదు ఉండకూడదని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది. ఈ మేరకు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఇటీవల కాలంలో డిజిటల్ చెల్లింపులు భారీగా పెరిగిన నేపథ్యంలో అంతకుమించి నగదు విధి నిర్వహణ సమయంలో ఉంచుకోవాల్సిన అవసరం లేదని ఉత్తర్వులలో పేర్కొంది. వెయ్యి రూపాయలకు మించి నగదు ఉంటే ఎంత ఉందో పేర్కొంటూ విధులకు హాజరయ్యే సమయంలోనే సంబంధిత అధికారి వద్ద డిక్లరేషన్ ఇవ్వాలని ఆదేశించింది. వాస్తవానికి ఇప్పటివరకు హ్యాండ్‌క్యాష్‌కు పరిమితి 500 రూపాయలుగా ఉంది. అయితే, ఆ నిబంధన దాదాపుగా అమలుకాలేదు. దాడులు చేసిన సమయంలో మాత్రం ఆ పరిమితిని ఎసిబి అధికారులు ప్రామాణికంగా తీసుకునేవారు. దీంతో ఇది రెండు విధాల దుర్వినియోగం అవుతోందన్న అభిప్రాయం వ్యక్తమయ్యేది. ఈ నేపథ్యంలో హ్యాండ్ క్యాష్ మొత్తాన్ని పెంచాలన్న ప్రతిపాదన ఎసిబి నుండి కూడా ప్రభుత్వానికి అందింది. వీటిని పరిశీలించిన అనంతరం రాష్ట్ర ప్రభుత్వం తాజా నిర్ణయాన్ని తీసుకున్నట్లు ఉత్తర్వులలో పేర్కొన్నారు.

క్షీణిస్తోన్న పారిశ్రామికాభివృద్ధి

- జెన్‌కోను ప్రైవేటీకరించడం సిగ్గుచేటు
- రాష్ట్రంలోని అన్ని రంగాలూ దెబ్బతిన్నాయి
- కోవూరు బహిరంగ సభలో చంద్రబాబునాయుడు

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి/కోవూరు

తమకు వస్తున్న అన్నీ సదుపాయాలను ఎస్‌సి, ఎస్‌టి, మైనార్టీ, బిసిలు కోల్పోయి ఇబ్బందులు పడుతున్నారని మాజీ సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. చదువుకున్న విద్యార్థులకు ఉద్యోగాలు లేవని, ఆక్వా, చేనేత, వ్యవసాయం, పరిశ్రమలు, ఇలా అన్ని రంగాలూ దెబ్బతిన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

'ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నెల్లూరు జిల్లాలో కొనసాగింది. కోవూరులో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలోని అన్ని రంగాలూ, అన్ని వర్గాలూ దెబ్బతిన్నాయని, తానొస్తే రాష్ట్రాన్ని గాడిలో పెడతానని తెలిపారు. తాను అధికారంలో ఉన్నప్పుడు 16 లక్షల కోట్ల రూపాయలు పెట్టుబడులు తెచ్చి ఐదు లక్షల మందికి ఉద్యోగాలు కల్పించామన్నారు. ఇప్పుడు పారిశ్రామిక రంగం ఎలాంటి అభివృద్ధి లేక నిర్వీరామం అయిందని తెలిపారు. తాను ముందు చూపుతో ఐటి రంగాన్ని అభివృద్ధి చేశానని, తెలుగు రాష్ట్రాల నుంచి 30 శాతం మంది ఉద్యోగులు ఐటి రంగంలో పనిచేయడం తన ముందుచూపునకు నిదర్శనమన్నారు. తాను 50 లక్షల పింఛన్లు పంపిణీ చేశానని, ప్రస్తుత ముఖ్యమంత్రి 16 లక్షల రేషన్‌కార్డులను తొలగించారని తెలిపారు. జెన్‌కో పరిశ్రమను ప్రయివేటీకరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నించడం సిగ్గుచేటన్నారు. ఇద్దరు అన్నదమ్ముల మధ్య వివాదం పెట్టి కృష్ణపట్నం పోర్టును మరో వ్యక్తికి అప్పగించారని విమర్శించారు. నెల్లూరు, తిరుపతి, చెన్నై నగరాలను కలుపుతూ త్రిభుజాకారంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపడితే వాటిని సిఎం జగన్ మంటగలిపారన్నారు. దగదర్తి విమానాశ్రయం కోసం భూసేకరణ చేసి ఏర్పాట్లు చేస్తే ఇప్పుడు రామాయపట్నం అంటూ సిఎం మాటమారుస్తున్నారని విమర్శించారు. అంతకుముందు దగదర్తి విమానాశ్రయాన్ని పరిశీలించి, భూములిచ్చిన రైతులతో మాట్లాడారు. కార్యక్రమంలో టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, కోవూరు మాజీ ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

జెన్‌కో కార్మికుల పోరాటానికి మద్దతు

జెన్‌కో ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా 345 రోజులుగా జరుగుతోన్న ఆందోళనకు మద్దతు ప్రకటించాలని కోరుతూ పరిరక్షణ కమిటీ, జెఎసి ఆధ్వర్యంలో గురువారం చంద్రబాబును కలిసి వినతిపత్రం అందజేశారు. ఆందోళనకు చంద్రబాబు తన సంపూర్ణ మద్దతును తెలియజేశారు.



కోవూరు రోడ్‌షోలో మాట్లాడుతున్న చంద్రబాబు

హీరా బెన్ మృతి పట్ల పలువురి సంతాపం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ప్రధాని మోడీ తల్లి హీరాబెన్ మృతి పట్ల గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్, ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి, ప్రతిపక్షనేత చంద్రబాబునాయుడు సంతాపం వ్యక్తం చేశారు. ఆమె మరణం ప్రధానికి తీరనిలోటని పేర్కొన్నారు.

జనసేన అధినేత పవన్‌కల్యాణ్, మంత్రులు చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ, కారుమూరి నాగేశ్వరరావు సంతాపం ప్రకటించారు. టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు, సినీనటుడు బాలకృష్ణ తదితరులు సంతాపం వ్యక్తం చేశారు.

కేసుల పరిష్కారంలో జాప్యం నివారించండి

మొదటి పేజీ తరువాయి

కల్పించేందుకు కృషి జరగాలని కోరారు. జ్యుడీషియల్ అకాడమి భవనంలోని వివిధ విభాగాలను ఆయన పరిశీలించారు. జ్యుడీషియల్ అధికారులతో గ్రూపు ఫొటో దిగారు.

హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా, ఎపి జ్యుడీషియల్ అకాడమి బోర్డు ఆఫ్ గవర్నస్ హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ ప్రవీణ్ కుమార్, జస్టిస్ ఆకుల శేషసాయి, జస్టిస్ యు.దుర్గాప్రసాద్, జస్టిస్ ఎస్ఎస్.సోమయాజులు, జస్టిస్ మానవేంద్రనాథ్‌రాయ్, జ్యుడీషియల్ అకాడమి డైరెక్టర్ ఎం.హరిహరనాథశర్మ, హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ డాక్టర్ వై.లక్ష్మణరావు, గుంటూరు జిల్లా జడ్జి వై.వి.ఎస్.బి.జి.పార్థసారథి, లా సెక్రటరీ సత్యప్రభాకర్, జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.



ఎర్రవరంలో ర్యాలీ నిర్వహిస్తున్న గిరిజనులు

హైడ్రో ప్రాజెక్టుపై ప్రభుత్వ మెడలు వంచుతాం

- 20న కలెక్టరేట్ ముట్టడి
- 'చలో ఎర్రవరం' సభలో ఎపి గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.అప్పలనర్స

ప్రజాశక్తి - పాడేరు (అల్లూరి సీతారామరాజు జిల్లా)

గిరిజనులకు నష్టం చేకూర్చే హైడ్రో పవర్ ప్రాజెక్టు అనుమతిని రద్దు చేసే విధంగా పోరాటాలతో రాష్ట్ర ప్రభుత్వం మెడలు వంచుతామని ఆదివాసీ అధికార్ రాష్ట్రీయ మంచ్ జాతీయ కార్యవర్గ సభ్యులు, ఎపి గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.అప్పలనర్స తెలిపారు. అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి మండలం గొందిపాకల పంచాయతీ ఎర్రవరం గ్రామంలో హైడ్రో పవర్ ప్రాజెక్టు నిర్మాణాన్ని వ్యతిరేకిస్తూ గిరిజన సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం చలో ఎర్రవరం కార్యక్రమం చేపట్టారు. పలు గ్రామాల నుంచి తరలివచ్చిన గిరిజనులతో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అక్కడ జరిగిన సభను ఉద్దేశించి అప్పలనర్స మాట్లాడుతూ ఆదివాసీల హక్కులను, అభిప్రాయాన్ని గౌరవించని ప్రభుత్వాన్ని వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. హైడ్రో పవర్ ప్రాజెక్టు అనుమతుల రద్దుకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నర్సీపట్నంలో తలపెట్టిన సభ ద్వారా ప్రకటన చేయాలని గిరిజనులు డిమాండ్ చేసినా పట్టించుకోకపోవడం దారుణమన్నారు. ఏకపక్షంగా హైడ్రో పవర్ ప్రాజెక్టులను అదానీకి, కార్పొరేట్ కంపెనీలకు అప్పగించేందుకు రాష్ట్ర ప్రభుత్వం పూనుకుందని విమర్శించారు.

సెల్ టవర్ ఏర్పాటు చేస్తామని మాయమాటలు చెప్పి హైడ్రో పవర్ ప్రాజెక్టు నిర్మాణానికి డ్రోన్‌లతో సర్వే నిర్వహించడం మోసపూరితమన్నారు. అటవీ హక్కుల చట్టం, పీసా చట్టం, పంచాయతీ గ్రామ సభ ఆమోదం, గిరిజన సలహా మండలి తీర్మానం లేకుండా రాష్ట్ర ప్రభుత్వం ఏకపక్షంగా కార్పొరేట్ సంస్థలకు హైడ్రో పవర్ ప్రాజెక్టులను కేటాయించడాన్ని అందరూ వ్యతిరేకించాలని కోరారు. పోలవరం ప్రాజెక్టు విషయంలో గిరిజన నిర్వాసితులను ఆదుకోలేని ప్రభుత్వాలు హైడ్రో పవర్ ప్రాజెక్టు బాధితులకు న్యాయం చేస్తాయని ఎలా నమ్మాలన్నారు. గిరిజన సహజ సంపదను దోపిడీ చేస్తున్న పాలకులకు వ్యతిరేకంగా జనవరి 20న నిర్వహించే అల్లూరి జిల్లా కలెక్టరేట్ ముట్టడిని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో హైడ్రో పవర్ ప్రాజెక్ట్ వ్యతిరేక కమిటీ కన్వీనర్ బోనంగి చిన్నయ్య పడాల్, గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు పి.లక్కు తదితరులు పాల్గొన్నారు.

'ఉక్కు' ప్రజా గర్జనతో కనువిప్పు కలిగిస్తాం

ప్రజాశక్తి-ఉక్కునగరం (విశాఖపట్నం)

ఉక్కు నగరంలోని తృష్ణా మైదానంలో జనవరి 27న జరిగే ఉక్కు ప్రజా గర్జన సభను విజయవంతం చేయడం ద్వారా మోడీ ప్రభుత్వానికి కనువిప్పు కలిగిస్తామని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు అన్నారు. వైజాగ్ స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా కూర్మన్నపాలెం కూడలిలో చేపట్టిన దీక్షలు శుక్రవారానికి 687వ రోజుకు చేరుకున్నాయి. దీక్షల్లో స్టీల్ ఎంఎంఎస్ఎం, ఎస్‌టిఎం విభాగాలకు చెందిన ఉద్యోగులు కూర్చున్నారు. వారినుద్దేశించి పోరాట కమిటీ చైర్మన్ డి ఆదినారాయణ, నాయకులు జె రామకృష్ణ, జె అయోధ్యరామ్, వరసాల శ్రీనివాసరావు, డివిఆర్ రెడ్డి మాట్లాడుతూ విశాఖ ఉక్కు కర్మాగారం ప్రజల సంపదని, దీనిని కార్పొరేట్లకు కట్టబెడితే సహించేది లేదని హెచ్చరించారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రభుత్వ రంగాన్ని నిర్వీర్యం చేసి, కార్మిక వర్గాన్ని సర్వనాశనం చేయడానికి కంకణం కట్టుకుందన్నారు. ఉక్కు ప్రజా గర్జన సభలో అన్ని రాజకీయ పార్టీలు, కార్మిక సంఘాల నేతలు పాల్గొననున్నట్లు తెలిపారు. దీక్షల్లో కార్మిక నేతలు డి దేముడు, జి ఆనంద్, గుమ్మడి నరేంద్ర కుమార్, పిట్టా రెడ్డి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అయోధ్యరామ్

ఎంఎల్‌సి ఎన్నికల్లో భారీగా కొత్త ఓటర్లు

మొదటి పేజీ తరువాయి

608 ఓట్లను తొలగించగా, 6,126 మంది కొత్త ఓటర్లుగా చేరారు.

నియోజకవర్గాలుగా ఓటర్ల వివరాలు

నియోజకవర్గం	పోలింగు స్టేషన్లు	డ్రాఫ్టురోల్	చేర్పులు	తొలగింపులు	ఫైనల్ రోల్
శ్రీకాకుళం, విజయనగరం గ్రాడ్యుయేట్	297	243903	50730	10884	283749
ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు గ్రాడ్యుయేట్	320	364288	30866	11758	383396
కడప, అనంతపురం కర్నూలు గ్రాడ్యుయేట్	358	291089	46070	7911	329348
ప్రకాశం నెల్లూరు చిత్తూరు, టీచర్స్	175	20914	6781	788	26907
కడప అనంతపురం, కర్నూలు టీచర్స్	173	22256	6126	608	27774

భారత ప్రభుత్వము
రోడ్డు రవాణా మరియు రహదారుల మంత్రిత్వ శాఖ

Rc.Lands8 (G1.A)/571 /2021 **బహిరంగ ప్రకటన** తేది : 26.12.2022

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కృష్ణా జిల్లా, గుడివాడ మండలంలోని బిల్లపాడు గ్రామములో జాతీయ రహదారి నెం.165 కి.మీ. 230.100 నుండి కి.మీ. 232.300 వరకు ఉన్న భూమి కోసం, లెవెల్ క్రాసింగ్ నంబర్ 52కి బదులుగా కి.మీ. 230.600 వద్ద మరియు ఎన్‌హెచ్-165లోని లెవెల్ క్రాసింగ్ నంబర్ 3కి బదులుగా కి.మీ. 231.700 వద్ద రైల్ ఓవర్ బ్రిడ్జి (ROB) నిర్మాణం కోసం నిర్మించుటకు, విస్తరణ, మెయింట్‌నెన్స్ నిమిత్తం దిగువ షెడ్యూల్‌లోని తెలిపిన భూములు మరియు చెట్లు మొదలగు వాటితో సహా భారత ప్రభుత్వం రోడ్డు రవాణా మరియు రహదారుల మంత్రిత్వ శాఖ వారి ఉత్తర్వులు **యస్ ఓ.నెం. 5110(ఇ)** తేది.02.11.2022 న ప్రకటించబడిన భారతదేశపు గజిట్ ఎక్స్ట్రా ఆర్డినరి నెంబరు 4891 పార్ట్-2 సెక్షన్-3 సబ్ సెక్షన్-ii తేది.02.12.2021న జాతీయ రహదారుల చట్టం 1956 (48/1956) సెక్షన్ -3డి (2) భారత ప్రభుత్వానికి అన్ని విధాలుగా ఋణ విముక్తమై ధారదత్తమైనది. అట్టి భూములతో సంబంధం, ఆసక్తి గల వ్యక్తులు తమ భూములకు చెందిన ఒరిజినల్ డాక్యుమెంట్లు, వాటి జిరాక్స్ కాపీలు, పట్టాదారు పాస్ పుస్తకములు, టైటెల్ డీడ్స్ కట్టడములు ఏమైనా ఉన్నచో వాటి అప్రోవుడ్ ప్లాన్లు, పన్ను అస్సెస్మెంట్ మరియు పన్ను రసీదుతో స్వయంగా గాని లేక ప్రతినిధి ద్వారా గాని లేదా న్యాయవాది ద్వారా గాని **కాంపిటేంట్ ఆథారిటీ మరియు జాయింట్ కలెక్టర్ (భూసేకరణ) కృష్ణా, మచిలీపట్టణం** వారి ఎదుట సంబంధిత తహశీల్దారు వారి కార్యాలయంలో క్రింద తెలిపిన తేదిలో హాజరై ఆయా భూములతో తమకు గల సంబంధిత హక్కులను ప్రకటించవలసినదిగా కోరడమైనది **జాతీయ రహదారుల చట్టం 1956 (48/1956)** సెక్షన్ 3జి, (3) క్రింద జారీ చేయడమైనది.

జిల్లా పేరు	మండలం పేరు	గ్రామము పేరు	తహసిల్దార్ కార్యాలయము	తేది మరియు సమయం
కృష్ణా జిల్లా	గుడివాడ	బిల్లపాడు	గుడివాడ	తేది : 04-01-2023 సమయం : మ॥12 :00

మండలం : గుడివాడ **షెడ్యూల్** గ్రామం : బిల్లపాడు

క్ర. సం	జిల్లా పేరు	మండలం పేరు	గ్రామం పేరు	సర్వే నెం	భూమి వివరము	విస్తీర్ణము చ.మీలో	విస్తీర్ణము హెక్టార్లలో	పట్టాదారు మరియు అనుభవదారు	కట్టడములు / మరియు చెట్లు
1				26-2B	ప్రైవేటు	40.47	0.004047	రాళ్ళపల్లి రమేష్	కాంపౌండ్ వాల్
2				26-2B	ప్రైవేటు	80.94	0.008094	రాళ్ళపల్లి రమేష్	...
3				26-2B	ప్రైవేటు	40.47	0.004047	ఆలపాటి సరోజ	రేకుల షెడ్
4				28-2B	ప్రైవేటు	121.4	0.01214	ఉపద్రష్ట ఎస్టేట్స్	ఆర్చ్
5				30-2	ప్రైవేటు	40.47	0.004047	ఉపద్రష్ట ఎస్టేట్స్	...
6				30-2	ప్రైవేటు	80.94	0.008094	గోవాడ మేరీ కుమారి	కాంపౌండ్ వాల్
7				33-1	ప్రైవేటు	80.94	0.008094	అల్లాడ శ్రీనివాసరావు	...
8				33-1	ప్రైవేటు	14.21	0.001421	రెబ్బ భాస్కరరావు	రాంప్
9				33-1	ప్రైవేటు	13.38	0.001338	గుర్రం సుబ్బారావు	...
10				33-1	ప్రైవేటు	40.47	0.004047	జంగేటి వెంకటేశ్వరరావు	...
11				33-1	ప్రైవేటు	15.89	0.001589	మేకతోటి శివ ప్రసాద్	...
12				33-1	ప్రైవేటు	7.525	0.0007525	వేర్ని సీతారావమ్మ	...
13	కృష్ణా	గుడివాడ	బిల్లపాడు	33-1	ప్రైవేటు	5.017	0.0005017	ప్రైవేటుదారి (గుత్తా వెంకటేశ్వరరావు మరియు ఇతరులు)	...
14				33-1	ప్రైవేటు	7.525	0.0007525	గుత్తా వెంకటేశ్వరరావు	...
15				33-1	ప్రైవేటు	16.72	0.001672	గూడపాటి ఉషారాణి	...
16				50-2	ప్రైవేటు	80.94	0.008094	అల్లాడ శ్రీనివాసరావు	బోర్
17				50-2	ప్రైవేటు	40.47	0.004047	గుమ్మడి రామారావు	...
18				50-2	ప్రైవేటు	40.47	0.004047	నూతక్కి కవిత మరియు విశాల	...
19				50-2	ప్రైవేటు	25.08	0.002508	నూతక్కి పవన్	కాంపౌండ్ వాల్, ఐరన్ గేట్స్
20				50-2	ప్రైవేటు	3.345	0.0003345	గుడే వెంకట రమణ	...
21				50-2	ప్రైవేటు	6.689	0.0006689	సొంటి శ్రీనివాసరావు	...
22				50-2	ప్రైవేటు	1.672	0.0001672	కేశవరావు	...
23				50-2	ప్రైవేటు	3.345	0.0003345	నూతక్కి ఫణి	కాంపౌండ్ వాల్
					మొత్తం	**808.378**	**0.0808378**		

సం/- కాంపిటెంట్ అథారిటీ (యల్.ఎ)NH- **165**
మరియు జాయింట్ కలెక్టర్, కృష్ణా, మచిలీపట్నం

భారత ప్రభుత్వము
రోడ్డు రవాణా మరియు రహదారుల మంత్రిత్వ శాఖ

Rc.Lands8 (G1.A)/572 /2021 **బహిరంగ ప్రకటన** తేది : 27.12.2022

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కృష్ణా జిల్లా, గుడివాడ మండలంలోని గంగాధర పురం గ్రామములో జాతీయ రహదారి నెం.165 కి.మీ. 230.100 నుండి కి.మీ. 232.300 వరకు ఉన్న భూమి కోసం, లెవెల్ క్రాసింగ్ నంబర్ 52కి బదులుగా కి.మీ. 230.600 వద్ద మరియు ఎన్‌హెచ్-165లోని లెవెల్ క్రాసింగ్ నంబర్ 3కి బదులుగా కి.మీ. 231.700 వద్ద రైల్ ఓవర్ బ్రిడ్జి (ROB) నిర్మాణం కోసం నిర్మించుటకు, విస్తరణ, మెయింట్‌నెన్స్ నిమిత్తం దిగువ షెడ్యూల్‌లోని తెలిపిన భూములు మరియు చెట్లు మొదలగు వాటితో సహా భారత ప్రభుత్వం రోడ్డు రవాణా మరియు రహదారుల మంత్రిత్వ శాఖ వారి ఉత్తర్వులు **యస్ ఓ.నెం. 5110(ఇ)** తేది.02.11.2022 న ప్రకటించబడిన భారతదేశపు గజిట్ ఎక్స్ట్రా ఆర్డినరి నెంబరు 4891 పార్ట్-2 సెక్షన్-3 సబ్ సెక్షన్-ii తేది.02.12.2021న జాతీయ రహదారుల చట్టం 1956 (48/1956) సెక్షన్ -3డి (2) భారత ప్రభుత్వానికి అన్ని విధాలుగా ఋణ విముక్తమై ధారదత్తమైనది. అట్టి భూములతో సంబంధం, ఆసక్తి గల వ్యక్తులు తమ భూములకు చెందిన ఒరిజినల్ డాక్యుమెంట్లు, వాటి జిరాక్స్ కాపీలు, పట్టాదారు పాస్ పుస్తకములు, టైటెల్ డీడ్స్ కట్టడములు ఏమైనా ఉన్నచో వాటి అప్రోవుడ్ ప్లాన్లు, పన్ను అస్సెస్మెంట్ మరియు పన్ను రసీదుతో స్వయంగా గాని లేక ప్రతినిధి ద్వారా గాని లేదా న్యాయవాది ద్వారా గాని **కాంపిటేంట్ ఆథారిటీ మరియు జాయింట్ కలెక్టర్ (భూసేకరణ) కృష్ణా, మచిలీపట్టణం** వారి ఎదుట సంబంధిత తహశీల్దారు వారి కార్యాలయంలో క్రింద తెలిపిన తేదిలో హాజరై ఆయా భూములతో తమకు గల సంబంధిత హక్కులను ప్రకటించవలసినదిగా కోరడమైనది **జాతీయ రహదారుల చట్టం 1956 (48/1956)** సెక్షన్ 3జి, (3) క్రింద జారీ చేయడమైనది.

జిల్లా పేరు	మండలం పేరు	గ్రామము పేరు	తహసిల్దార్ కార్యాలయము	తేది మరియు సమయం
కృష్ణా జిల్లా	గుడివాడ	గంగాధరపురం	గుడివాడ	తేది : 04-01-2023 సమయం : ఉ॥ 10:00

మండలం : గుడివాడ **షెడ్యూల్** గ్రామం : గంగాధరపురం

క్ర. సం	జిల్లా పేరు	మండలం పేరు	గ్రామం పేరు	సర్వే నెం	భూమి వివరము	విస్తీర్ణము చ.మీలో	విస్తీర్ణము హెక్టార్లలో	పట్టాదారు మరియు అనుభవదారు	కట్టడములు / మరియు చెట్లు
1				5-3B	ప్రైవేటు	33.4451	0.003345	భైరవబొట్ల వీరరాఘవయ్య	...
2				5-3B	ప్రైవేటు	6.68902	0.000669	షేక్ మీరాజా అలీ	కాంపౌండ్‌వాల్, బోర్
3				12-1B5A	ప్రైవేటు	80.9372	0.008094	బొడ్డు సోమేశ్వరరావు	...
4				12-1B5A	ప్రైవేటు	40.4686	0.004047	బొడ్డు నాగరాజు	RCC స్లాబ్
5				12-1B5A	ప్రైవేటు	40.4686	0.004047	పెందుంటి దుర్గాప్రసాద్ మరియు శ్రీనివాస్	...
6				12-1B5A	ప్రైవేటు	5.01676	0.000502	దారి (పాగోలు మల్లిఖార్జునరావు మరియు అల్లాడి కొండలరావు	...
7				12-1B5A	ప్రైవేటు	34.2812	0.003428	పిచ్చిరెడ్డి	...
8				12-1B5A	ప్రైవేటు	27.5922	0.002759	బోయిన శివ రామకృష్ణ	...
9				12-1B5A	ప్రైవేటు	25.0838	0.002508	కూకటి పీటర్	...
10				12-1B5A	ప్రైవేటు	29.2645	0.002926	బోయిన శివ రామకృష్ణ	వేప చెట్టు
11				12-2B2A	ప్రైవేటు	121.406	0.012141	శ్రీ వీరంజనేయ స్వామి వారి దేవస్థానం	...
12				13/1	ప్రైవేటు	121.406	0.012141	కొండ్రు రామస్వామి	RCC బిల్డింగు, స్టెయిర్ కేసు
13	కృష్ణా	గుడివాడ	గంగాధరపురం	13/1	ప్రైవేటు	40.4686	0.004047	హరిజనవాడ (శ్రీను)	...
14				13/1	ప్రైవేటు	40.4686	0.004047	కొంగాల మణెమ్మ	...
15				13/1	ప్రైవేటు	40.4686	0.004047	రెబ్బా సంగీతరావు	కంపౌండ్ వాల్
16				13/1	ప్రైవేటు	40.4686	0.004047	ఏడుకొండల వెంకటేశ్వరరావు	...
17				13/1	ప్రైవేటు	8.36127	0.000836	దారి (ఏడుకొండల వెంకటేశ్వరరావు, బొడ్డు లక్ష్మణరావు, బొడ్డు వెంకటేశ్వరరావు	...
18				13/1	ప్రైవేటు	40.4686	0.004047	బొడ్డు లక్ష్మణరావు	...
19				13/1	ప్రైవేటు	40.4686	0.004047	బొడ్డు వెంకటేశ్వరరావు	షెడ్, వాల్
20				13/1	ప్రైవేటు	30.1006	0.00301	దాసరి కుమారి	...
21				13/1	ప్రైవేటు	21.7393	0.002174	మేడేపల్లి జాన్స్	...
22				13/1	ప్రైవేటు	40.4686	0.004047	నత్త జోజిబాబు	షెడ్
23				13/1	ప్రైవేటు	22.5754	0.002258	డెక్క నాగరాజు	...
24				13/1	ప్రైవేటు	23.4116	0.002341	మేకతోటి రవి బాబు	ఆర్.సి.సి బిల్డింగు
25				13/1	ప్రైవేటు	22.5754	0.002258	సాలె తిరుమలరావు	...
26				13/1	ప్రైవేటు	22.5754	0.002258	జక్కుల ఆంజనేయులు	రేకుల షెడ్
27				13/1	ప్రైవేటు	9.1974	0.00092	కోటేశ్వరరావు (దారి)	...
28				13/1	ప్రైవేటు	26.7561	0.002676	గోవాడ నరసింహారావు	టాయిలెట్స్
					మొత్తం	**1036.63**	**0.103663**		

సం/- కాంపిటెంట్ అథారిటీ (యల్.ఎ)NH- **165**
మరియు జాయింట్ కలెక్టర్, కృష్ణా, మచిలీపట్నం

జనవరి మొదటి వారంలో
పొగాకు బోర్డు వద్దకు రాయబారం

- రౌండ్ టేబుల్ సమావేశం నిర్ణయం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

మాండూస్ తుపాను కారణంగా దెబ్బతిన్న పొగాకు రైతులను ఆదుకోవాలని జనవరి మొదటి వారంలో పొగాకు బోర్డు కార్యాలయం వద్దకు రాయబారం వెళ్లాలని ఎపి రైతు సంఘం నాయకులు నిర్ణయించారు. పొగాకు రైతులను ఆదుకోవాలని కోరుతూ శుక్రవారం స్థానిక ఎల్‌బిజి భవన్‌లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా కార్యదర్శి పమిడి వెంకటరావు మాట్లాడుతూ ప్రకాశం జిల్లాలో 49,735 ఎకరాలలో పొగాకు పంట దెబ్బతిందని తెలిపారు. దిగుబడి ఎకరాకు నాలుగు క్వింటాళ్లకు తగ్గుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారన్నారు. అఖిల భారత రైతు సంఘాల సమన్వయ సమితి జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పొగాకును నిషేధపు పంటలో చూపించి ఫసల్ బీమా పథకాన్ని వర్తింపచేయడంలేదన్నారు. ఎక్సైజ్ డ్యూటీ, విదేశీ మారక ద్రవ్యం పొగాకు ద్వారా కేంద్ర ప్రభుత్వం వేల కోట్ల రూపాయలు పొందుతూ ఆదుకునే సమయంలో నిషేధపు పంటగా చెప్పడం రైతులను మోసం చేయటమేనని తెలిపారు.

రంగా కిసాన్ సంస్థ జిల్లా ప్రధాన కార్యదర్శి చుంచు శేషయ్య, కందుకూరు వేలం కేంద్రం పొగాకు ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షులు మాదాల రమణయ్య, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్‌కె మాబు ప్రసంగించారు. రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి అధ్యక్షత వహించారు. వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు జాలా అంజయ్య, జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి వి బాలకోటయ్య పాల్గొన్నారు.

'కందుకూరు' మృతుల కుటుంబాలకు చెక్కులు

- ఒక్కొక్కరికి రూ. రెండు లక్షలు

ప్రజాశక్తి- కందుకూరు

నెల్లూరు జిల్లా కందుకూరులో ఈనెల 28న జరిగిన దుర్ఘటన దురదృష్టకరమని, మృతుల కుటుంబాలను రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి అన్నారు. కందుకూరు సబ్ కలెక్టరేట్‌లో కలెక్టర్ చక్రధర్ బాబు, ఎమ్మెల్యే మహీధర్ రెడ్డితో కలిసి మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికీ రూ.రెండు లక్షల చొప్పున చెక్కును మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. దుంఘటన జరిగిన వెంటనే రాష్ట్ర ముఖ్యమంత్రి స్పందించి అధికారులను, స్థానిక ఎమ్మెల్యేలను అప్రమత్తం చేశారని, బాధితులకు సహాయ సహకారాలు అందజేయాలని, క్షతగాత్రులకు వైద్య సహాయం అందించాలని సూచించారన్నారు. కుటుంబ సభ్యులను కోల్పోయిన వారిని పలకరించి, అన్ని విధాలుగా అండగా ఉంటుందని ధైర్యం చెప్పామని తెలిపారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. దుర్ఘటనపై పోలీసులు విచారణ జరిపి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కందుకూరు ఇన్‌ఛార్జి ఆర్‌డిఒ, కావలి ఆర్‌డిఒ శీనా నాయక్, తహశీల్దార్ సీతారామయ్య పాల్గొన్నారు.

ఢిల్లీ భేటీ వివరాలను సిఎం వెల్లడించాలి

- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర మంత్రులతో సిఎం వైఎస్ జగన్ భేటీ అంశాలను, కేంద్రం స్పందించిన తీరును సిఎం తక్షణమే వెల్లడించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ కోరారు. దాసరిభవన్లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రధాని మోడీ తల్లి హీరాబెన్ మృతిపట్ల సిపిఐ తరపున సంతాపాన్ని, సానుభూతిని తెలిపారు. సిఎం జగన్ ఢిల్లీ వెళ్లి మోడీ, కేంద్రమంత్రులు అమిత్‌షా తదితరులను కలిసి చర్చించిన అంశాలను వెల్లడించాలని కోరారు. సంక్షేమ పథకాలపై ఆర్భాటంగా ప్రచారం చేసుకుంటూ పెన్షన్‌దారుల సంఖ్యను తగ్గించేస్తున్నారని, దీనిపై లబ్ధిదారుల్లో ఆందోళన నెలకొందని తెలిపారు. ఇల్లే లేని వారికి కరెంటు బిల్లు ఎక్కువ వచ్చిందని కోతపెట్టడం దుర్మార్గమన్నారు. జనవరి 17 నుంచి 31 వరకు క్షేత్రస్థాయిలో అన్ని చోట్ల జగనన్న కాలనీ ఇళ్లు, టిడ్కో ఇళ్ల సమస్యలపై లబ్ధిదారులతో కలిసి ప్రభుత్వ యంత్రాంగం దృష్టికి తీసుకెళ్తామన్నారు. 6వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో నిరసనలు చేపడతామని, ప్రభుత్వం దిగిరాకపోతే రాష్ట్రస్థాయి ఉద్యమం చేపట్టి ఫిబ్రవరి 22న వేలాది మందితో విజయవాడలో మహాధర్నా నిర్వహిస్తామని చెప్పారు. మూడున్నరేళ్ల జగన్ పాలనలో ఇరిగేషన్ ప్రాజెక్టులను పూర్తిగా నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. ఫిబ్రవరి 8 నుంచి 14వ తేదీ వరకు సిపిఐ బృందం రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టులను సందర్శిస్తుందని తెలిపారు. విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ పరిరక్షణకు జనవరి 27న జరిగే గర్జనకు సిపిఐ సంపూర్ణ సంఘీభావం తెలుపుతోందని వివరించారు. జనవరి 23, 24, 25 తేదీల్లో అన్ని జిల్లాల కలెక్టర్, ఆర్డీవో కార్యాలయాల వద్ద దీక్షలు చేపడతామని వెల్లడించారు. కృష్ణానది యాజమాన్య బోర్డు కార్యాలయం విజయవాడ లేదా కర్నూలులో ఉండాలని రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జి.ఓబులేసు డిమాండ్ చేశారు. స్మార్ట్ మీటర్ల పేరుతో ప్రజలపై భారాలు మోపడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. ఈ సమావేశంలో నాయకులు రావుల వెంకయ్య, కెవివి ప్రసాదు పాల్గొన్నారు.

కొత్త ఏడాదిలో 5జి బాదుడే..



న్యూఢిల్లీ : కొత్త ఏడాదిలో 5జి వినియోగదారులపై భారం మోపడానికి ప్రయివేటు టెలికం కంపెనీలు కసరత్తు చేస్తున్నట్లు సమాచారం. పెట్టుబడుల అవసరాల పేరుతో ప్రజలను ముక్కుపిండి వసూలు చేయనున్నాయి. పెరుగుతున్న వ్యయాలకు అనుగుణంగా టారిఫ్ చార్జీలను పెంచే అవకాశం ఉందని టెలికం వర్గాల సమాచారం. ఇప్పటికే భారీ లాభాల్లోనే ఉన్న టెల్కోలు స్పెక్ట్రమ్ చెల్లింపులు, పెట్టుబడులు, నెట్‌వర్క్ విస్తరణ పేరుతో చార్జీలను పెంచనున్నాయి. రూ.100లోపు ఉన్న నెలవారి ఛార్జీలను 4జి తెచ్చిన కొత్తలో ఉచిత కాల్స్ పేరుతో మార్కెట్లోకి వచ్చి రూ.120 ఛార్జ్ చేయగా, ఇప్పుడు దాదాపు రూ.300 చేరువకు చేర్చిన విషయం తెలిసిందే.

జగన్ ఎలా అత్యంత సంపన్న సిఎం?

- టిడిపి నేత వర్ల ప్రశ్న

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

దేశంలోనే అత్యంత ధనవంతుడైన సిఎంగా వైఎస్ జగన్ ఎలా అయ్యారని టిడిపి పొలిట్ సభ్యులు వర్ల రామయ్య ప్రశ్నించారు. జగన్‌కు 2004కు ముందు హైదరాబాద్‌లో ఉండేందుకు సరైన ఇల్లులేదని తెలిపారు. టిడిపి కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. తనతండ్రి ముఖ్యమంత్రి అయ్యేనాటికి జగన్ పెద్ద రాజకీయవేత్త, బడా పారిశ్రామికవేత్త కూడా కాదన్నారు. 2004 ఎన్నికల్లో రాజశేఖర్ రెడ్డి కుటుంబానికి ఉన్న ఆస్తుల విలువ రూ.2.12 కోట్లు అని తెలిపారు. 2009లో జగన్ తన ఆస్తి రూ.77.40 కోట్లుగా, 2011లో రూ.445 కోట్లుగా, 2014లో రూ.416 కోట్లుగా, 2019లో రూ.405 కోట్లుగా ఎన్నికల అఫిడవిట్‌లో చూపారని వివరించారు.

డిజిపికి లేఖ

దళిత యువకుడు పైడి హర్ష హత్యకు కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి వేధింపులే కారణమని డిజిపికి వర్ల రామయ్య లేఖ రాశారు. పోలీసుల సహకారంతో వైసిపి నాయకులు దళితులపై వేధింపులకు పాల్పడుతున్నారని విమర్శించారు. ఎమ్మెల్యే రామిరెడ్డిపై ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

దోచుకోవడం, దాచుకోవడమే జగన్‌కు తెలుసు

- టిడిపి ప్రధాన కార్యదర్శి నారా లోకేష్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

సిఎం జగన్‌కు తెలిసినవి మూడే విద్యలు అని, అది దోచుకోవడం, దాచుకోవడం, ప్రశ్నిస్తే ప్రాణాలు తీయడమేనని టిడిపి ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆరోపించారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఓదార్పు, పాదయాత్రలకు చేసింది ప్రీవెడ్డింగ్ షూట్లా అని జగన్‌ను ప్రశ్నించారు. రాజకీయం అంటే ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడం, డెవలప్‌మెంట్ అంటే డ్రగ్స్, జె బ్రాండ్స్ అమ్మడమా? అని ప్రశ్నించారు. ప్రజాసేవ అంటే ఎస్‌సి, ఎస్‌టి, బిసి మైనార్టీ, నిరుపేదల్ని దోచుకోవడమా అని మండిపడ్డారు. బాబాయ్ హత్య కేసు నుంచి బయటపడేందుకు ప్రత్యేకహోదాను, ఢిల్లీ లిక్కర్ స్కాం నుంచి తప్పించాలని రైల్వేజోన్‌ను, 38 క్రిమినల్ కేసుల్నించి గట్టెక్కేందుకు రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టుపెట్టారని ఆరోపించారు. కోడి కత్తి నుంచి నేటివరకూ తన మాయమాటలు, నాటకాలు జనానికి తెలిసిపోయాయని పేర్కొన్నారు.

దాడులు తీవ్రమైతే ప్రతిదాడులే: లోకేష్

చట్టాన్ని గౌరవిస్తూ వస్తున్నామని దాడులు తీవ్రమైతే ప్రతిదాడులూ ఉంటాయని గుర్తుంచుకుంటే మంచిదని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని లోకేష్ హెచ్చరించారు. పెద్దిరెడ్డి కనుసన్నల్లో పుంగనూరు, తంబళ్లపల్లెలో వైసిపి ఫ్యాక్షన్ ముఠాలు అరాచకాలకు పాల్పడుతున్నాయని ఆరోపించారు. చిత్తూరు జిల్లా నంజంపేటలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించకుండా వైసిపి అడ్డుకోవడం అప్రజాస్వామికమని పేర్కొన్నారు. టిడిపి నేతలు, కార్యకర్తలపై రాళ్ల దాడి చేసిన వైసిపి మూకల తీరును ఖండిస్తున్నట్లు తెలిపారు. పుంగనూరులో టిడిపి నేతలపై వైసిపి గూండాల దాడి దుర్మార్గమని తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు మరో ప్రకటనలో పేర్కొన్నారు. పెద్దిరెడ్డి సోదరుల అరాచకాలకు అడ్డు, అదుపు లేకుండా పోతోందని తెలిపారు.

భారత ప్రభుత్వము
రోడ్డు రవాణా మరియు రహదారుల మంత్రిత్వ శాఖ

Rc.Lands8 (G1.A)/585 /2021 **బహిరంగ ప్రకటన** తేది : 28.12.2022

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కృష్ణా జిల్లా, గుడివాడ మండలంలోని గుడివాడ అర్బన్ గ్రామములో జాతీయ రహదారి నెం.165 కి.మీ. 230.100 నుండి కి.మీ. 232.300 వరకు ఉన్న భూమి కోసం, లెవెల్ క్రాసింగ్ నంబర్ 52కి బదులుగా కి.మీ. 230.600 వద్ద మరియు ఎన్‌హెచ్-165లోని లెవెల్ క్రాసింగ్ నంబర్ 3కి బదులుగా కి.మీ. 231.700 వద్ద రైల్ ఓవర్ బ్రిడ్జి (ROB) నిర్మాణం కోసం నిర్మించుటకు, విస్తరణ, మెయింట్‌నెన్స్ నిమిత్తం దిగువ షెడ్యూల్‌లోని తెలిపిన భూములు మరియు చెట్లు మొదలగు వాటితో సహా భారత ప్రభుత్వం రోడ్డు రవాణా మరియు రహదారుల మంత్రిత్వ శాఖ వారి ఉత్తర్వులు **యస్ ఓ.నెం. 5110(ఇ)** తేది.02.11.2022 న ప్రకటించబడిన భారతదేశపు గజిట్ ఎక్స్ట్రా ఆర్డినరి నెంబరు 4891 పార్ట్-2 సెక్షన్-3 సబ్ సెక్షన్-ii తేది.02.12.2021న జాతీయ రహదారుల చట్టం 1956 (48/1956) సెక్షన్ -3డి (2) భారత ప్రభుత్వానికి అన్ని విధాలుగా ఋణ విముక్తమై ధారదత్తమైనది. అట్టి భూములతో సంబంధం, ఆసక్తి గల వ్యక్తులు తమ భూములకు చెందిన ఒరిజినల్ డాక్యుమెంట్లు, వాటి జిరాక్స్ కాపీలు, పట్టాదారు పాస్ పుస్తకములు, టైటెల్ డీడ్స్ కట్టడములు ఏమైనా ఉన్నచో వాటి అప్రోవుడ్ ప్లాన్లు, పన్ను అస్సెస్మెంట్ మరియు పన్ను రసీదుతో స్వయంగా గాని లేక ప్రతినిధి ద్వారా గాని లేదా న్యాయవాది ద్వారా గాని **కాంపిటేంట్ ఆథారిటీ మరియు జాయింట్ కలెక్టర్ (భూసేకరణ) కృష్ణా, మచిలీపట్టణం** వారి ఎదుట సంబంధిత తహశీల్దారు వారి కార్యాలయంలో క్రింద తెలిపిన తేదిలో హాజరై ఆయా భూములతో తమకు గల సంబంధిత హక్కులను ప్రకటించవలసినదిగా కోరడమైనది **జాతీయ రహదారుల చట్టం 1956 (48/1956)** సెక్షన్ 3జి, (3) క్రింద జారీ చేయడమైనది.

జిల్లా పేరు	మండలం పేరు	గ్రామము పేరు	తహసిల్దార్ కార్యాలయము	తేది మరియు సమయం
కృష్ణా జిల్లా	గుడివాడ	గుడివాడ అర్బన్	గుడివాడ	తేది : 04-01-2023 సమయం : మ॥ 3:00

మండలం : గుడివాడ **షెడ్యూల్** గ్రామం : గుడివాడ అర్బన్

క్ర. సం	జిల్లా పేరు	మండలం పేరు	గ్రామం పేరు	టిఎస్ నెం.	టిఎస్ క్లాసిఫికేషన్	సర్వే నెం	భూమి వివరము	విస్తీర్ణము చ.మీలో	విస్తీర్ణము హెక్టార్లలో	పట్టాదారు మరియు అనుభవదారు	కట్టడములు / మరియు చెట్లు
1				4-1	ప్రైవేట్ హౌస్ సైట్స్	191-3	ప్రైవేటు	75	0.0075	వట్టెం సీతామహాలక్ష్మమ్మ	టాయిలెట్స్
2				27-1A	ప్రైవేట్ నంజ	191-3	ప్రైవేటు	13	0.0013	వట్టెం సీతామహాలక్ష్మమ్మ	ఖాళీ స్థలం
3				27-2A	ప్రైవేట్ నంజ	191-3	ప్రైవేటు	63	0.0063	వట్టెం లలిత	ఖాళీ స్థలం
4				27-2C	ప్రైవేట్ నంజ	191-3	ప్రైవేటు	7	0.0007	వట్టెం లలిత	ఖాళీ స్థలం
5				28-1	ప్రైవేట్ హౌస్ సైట్స్	191-3	ప్రైవేటు	80	0.008	వట్టెం లలిత	బోర్
6				30-1	ప్రైవేట్ హౌస్ సైట్స్	223-2	ప్రైవేటు	78	0.0078	శ్రీ శ్రీ శ్రీ సత్యనారాయణ స్వామి వారి కోవెల	కాంపౌండ్ వాల్
7				31-1	ప్రైవేట్ హౌస్ సైట్స్	223-2	ప్రైవేటు	314	0.0314	శ్రీ శ్రీ శ్రీ సత్యనారాయణ స్వామి వారి కోవెల	కాంపౌండ్ వాల్
8				33-2	ప్రైవేట్ నంజ	192-1A	ప్రైవేటు	20	0.002	దాతి సింహాచలం (వెంకటేశ్వర ఆటోఇండస్ట్రీస్)	స్టెప్స్ స్లాబ్ పోర్టికో
9				33-2	ప్రైవేట్ నంజ	192-1A	ప్రైవేటు	13	0.0013	దాసరి సత్యనారాయణ	G+1 RCC బిల్డింగ్
10				35-2	ప్రైవేట్ హౌస్ సైట్స్	192-1B	ప్రైవేటు	27	0.0027	దాతి సింహాచలం (వెంకటేశ్వర ఆటోఇండస్ట్రీస్)	G+1 RCC బిల్డింగ్
11				36-2	ప్రైవేట్ హౌస్ సైట్స్	192-1B	ప్రైవేటు	25	0.0025	బసవ ధన సూర్యవతి	G+1 RCC బిల్డింగ్
12				37-2	ప్రైవేట్ హౌస్ సైట్స్	192-2	ప్రైవేటు	50	0.005	టి. యల్. పెరుమాళ్ళు	ఐరన్ గేటు & కాంపౌండ్ వాల్
13				37-2	ప్రైవేట్ హౌస్ సైట్స్	192-2	ప్రైవేటు	9	0.0009	షేక్ మీర్జా అలీ	RCC (స్ట్రక్చర్స్
14				38-2	ప్రైవేట్ హౌస్ సైట్స్	192-2	ప్రైవేటు	47	0.0047	షేక్ మీర్జా అలీ	RCC (స్ట్రక్చర్స్
15				40-2	ప్రైవేట్ నంజ	192-3	ప్రైవేటు	86	0.0086	చల్లా జమలయ్య	RCC (స్ట్రక్చర్స్
16				41-2	ప్రైవేట్ హౌస్ సైట్స్	192-5	ప్రైవేటు	25	0.0025	చల్లా జమలయ్య	ఖాళీ స్థలం
17				42-2	ప్రైవేట్ హౌస్ సైట్స్	192-5	ప్రైవేటు	24	0.0024	షేక్ షరీఫ్ (ఎ.కే ఆటోకన్సల్టెన్సీ)	G+1 RCC బిల్డింగ్
18				43-2	ప్రైవేట్ హౌస్ సైట్స్	192-5	ప్రైవేటు	23	0.0023	బలుసు ఆంజనేయులు / బలుసు రంగారావు	ఖాళీ స్థలం
19				44-2	ప్రైవేట్ హౌస్ సైట్స్	192-6,7B	ప్రైవేటు	21	0.0021	నూగలపు గోవిందరావు	ఎ సి షెడ్
20				48-2	ప్రైవేట్ నంజ	193-3A	ప్రైవేటు	48	0.0048	దుక్కిపాటి లీల ప్రసాద్	2 ఎ సి షెడ్ రూఫ్ షాప్స్ కాంపౌండ్ వాల్, ఐరన్ గేటు
21				48-2	ప్రైవేట్ నంజ	193-3A	ప్రైవేటు	37	0.0037	యాలాల సూర్యనారాయణ	కాంపౌండ్ వాల్
22				48-2	ప్రైవేట్ నంజ	193-3A	ప్రైవేటు	8	0.0008	గంగుల శ్రీనివాసరావు మరియు ఇతరులు	(జాయింట్ పాత్ వే) ఐరన్ గేటు
23				49-2	ప్రైవేట్ హౌస్ సైట్స్	190-3B	ప్రైవేటు	43	0.0043	గంగుల శ్రీనివాస అప్పారావు	ఎ సి తో షాప్స్ రూఫ్ షెడ్ & RCC బిల్డింగ్
24				50-2	ప్రైవేటు	193-1	ప్రైవేటు	55	0.0055	పోస్ట్ మరియు టెలిగ్రాఫ్ ఎక్స్చేంజి	కాంపౌండ్ వాల్
25				52-2	ప్రైవేట్ హౌస్ సైట్స్	193-3C2	ప్రైవేటు	32	0.0032	జూపూడి నాగేంద్రుడు	ఖాళీ స్థలం
26				52-2	ప్రైవేట్ హౌస్ సైట్స్	193-3C2	ప్రైవేటు	20	0.002	బచ్చు బేబీ సరోజిని	RCC స్లాబ్‌తో షాప్స్
27	కృష్ణా	గుడివాడ	గుడివాడ అర్బన్	54-2	ప్రైవేట్ హౌస్ సైట్స్	193-6	ప్రైవేటు	168	0.0168	తాతినేని వెంకటేశ్వరరావు	RCC బిల్డింగ్
28				54-2	ప్రైవేట్ హౌస్ సైట్స్	193-6	ప్రైవేటు	87	0.0087	నూగలపు శ్రీనివాసరావు (సుజుకి షోరూం)	G+1 RCC బిల్డింగ్
29				55-2B	ప్రైవేట్ హౌస్ సైట్స్	193-4B	ప్రైవేటు	31	0.0031	రాజుగారు	ఖాళీ స్థలం
30				55-2B	ప్రైవేట్ హౌస్ సైట్స్	193-4B	ప్రైవేటు	24	0.0024	తాతినేని వెంకటేశ్వరరావు (ప్రైవేటు జాయింట్ పాత్‌వే)	ఖాళీ స్థలం
31				55-2C	ప్రైవేట్ హౌస్ సైట్స్	193-4B	ప్రైవేటు	38	0.0038	మానికొండ శ్రీనివాసరావు	ఎ సి రూఫ్ షెడ్
32				55-2C	ప్రైవేట్ హౌస్ సైట్స్	193-4B	ప్రైవేటు	102	0.0102	గాదిరెడ్డి చిరంజీవి రెడ్డి	ఎ సి రూఫ్ షెడ్
33				55-2C	ప్రైవేట్ హౌస్ సైట్స్	193-4B	ప్రైవేటు	115	0.0115	బుద్ధా గోపాలకృష్ణ (సామిల్)	ఎ సి రూఫ్ షెడ్
34				55-2C	ప్రైవేట్ హౌస్ సైట్స్	193-4B	ప్రైవేటు	17	0.0017	బొర్రా అలివేలమ్మ	ఖాళీ స్థలం
35				60-2	ప్రైవేట్ నంజ	193-5	ప్రైవేటు	45	0.0045	సూర్యనారాయణ లైవ్ ఫిష్	ఎ సి రూఫ్ షెడ్
36				61-2	ప్రైవేట్ హౌస్ సైట్స్	193-4B	ప్రైవేటు	100	0.01	రాజుగారు	ఖాళీ స్థలం
37				61-2	ప్రైవేట్ హౌస్ సైట్స్	193-4B	ప్రైవేటు	119	0.0119	బొర్రా అలివేలమ్మ	ఎ సి రూఫ్ షెడ్
38				65-2	ప్రైవేట్ నంజ	635	ప్రైవేటు	22	0.0022	బొర్రా అలివేలమ్మ (ప్రైవేటు సి.సి.రోడ్డు)	ఖాళీ స్థలం
39				65-2	ప్రైవేట్ నంజ	635	ప్రైవేటు	213	0.0213	గొడవర్తి శివ రామకృష్ణ	ఎ సి రూఫ్ షెడ్, RCC బిల్డింగ్
40				65-2	ప్రైవేట్ నంజ	635	ప్రైవేటు	65	0.0065	గొడవర్తి శివ రామకృష్ణ (చెంచు కాలనీ రోడ్)	ఖాళీ స్థలం
41				73-2	ప్రైవేట్ నంజ	216-1	ప్రైవేటు	182	0.0182	టెక్కెం రవి కుమార్	ఖాళీ స్థలం
42				73-2	ప్రైవేట్ నంజ	216-1	ప్రైవేటు	86	0.0086	నరం ప్రసాద్	G+2 RCC బిల్డింగ్
43				73-2	ప్రైవేట్ నంజ	216-1	ప్రైవేటు	100	0.01	జూపూడి నాగభూషణం	G+1 RCC బిల్డింగ్
44				78-2	ప్రైవేట్ హౌస్ సైట్స్	216-2	ప్రైవేటు	19	0.0019	టెక్కెం రవి కుమార్ (జాయింట్ పాత్ వే)	ఖాళీ స్థలం
45				79-2	ప్రైవేట్ హౌస్ సైట్స్	216-2	ప్రైవేటు	93	0.0093	జూపూడి శివ మోహన వెంకట సుబ్బారావు	ఎ సి షెడ్ రూఫ్ షాప్స్, RCC బిల్డింగ్
46				80-2	ప్రైవేట్ హౌస్ సైట్స్	216-2	ప్రైవేటు	38	0.0038	మల్లప్రగడ సుబ్బారావు	RCC రూఫ్(స్ట్రక్చర్స్, కాంపౌండ్ వాల్
47				80-2	ప్రైవేట్ హౌస్ సైట్స్	216-2	ప్రైవేటు	32	0.0032	గంగుల శ్రీనివాసరావు	RCC రూఫ్ (స్ట్రక్చర్స్, కాంపౌండ్ వాల్
48				83-2	ప్రైవేట్ హౌస్ సైట్స్	216-3	ప్రైవేటు	17	0.0017	లింగం అన్నపూర్ణమ్మ	ఖాళీ స్థలం
49				43-6A	ప్రైవేట్ నంజ	224-4	ప్రైవేటు	267	0.0267	ఆర్.సి.ఎం.చర్చి	కాంపౌండ్ వాల్, గేటు స్టాట్యు తో RCC (స్ట్రక్చర్స్
50				43-6A	ప్రైవేట్ నంజ	224-4	ప్రైవేటు	184	0.0184	తంబాబత్తుల వెంకట నాగేశ్వరరావు	RCC (స్ట్రక్చర్స్
51				43-6A	ప్రైవేట్ నంజ	224-4	ప్రైవేటు	109	0.0109	తంబాబత్తుల ఝాన్సీ లక్ష్మి	RCC బిల్డింగ్
52				43-6A	ప్రైవేట్ నంజ	224-4	ప్రైవేటు	328	0.0328	రిలయన్స్ ప్రోలిఫిక్ ట్రేడర్స్ & ప్రైవేటు లిమిటెడ్	కాంపౌండ్ వాల్ & జనరేటర్ షెడ్
53				43-6A	ప్రైవేట్ నంజ	224-4	ప్రైవేటు	136	0.0136	అట్లూరి శ్రీదేవి & పొట్లూరి దశరథ రామయ్య (హెచ్ పి పెట్రోల్ బంక్)	కాంపౌండ్ వాల్ ప్లాట్ ఫారం హెూర్డింగ్
54				42-5B	ప్రైవేట్ నంజ	225-5	ప్రైవేటు	200	0.02	గ్రంధి బాల కోటేశ్వరరావు	కాంపౌండ్ వాల్, G+1 RCC (స్ట్రక్చర్స్ స్టెప్స్
							మొత్తం	**4180**	**0.4180**		

సం/- కాంపిటెంట్ అథారిటీ (యల్.ఎ) NH-**165**
మరియు జాయింట్ కలెక్టర్, కృష్ణా, మచిలీపట్నం

సంపాదకీయం

ఆహార భద్రతకు ముప్పు

ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన (పిఎంజికెవై) పథకాన్ని ఆహార భద్రత చట్టం (ఎఫ్ఎస్ఎ) - 2013లో విలీనం చేస్తూ కేంద్రం ప్రభుత్వం ఇటీవల తీసుకున్న 'ఉచిత రేషన్' నిర్ణయం ఒకే దెబ్బకు రెండు పిట్టలు వ్యూహంగా కనిపిస్తోంది. సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో దేశ జనాభాలో మూడింట రెండొంతుల ప్రజానీకానికి (81.35 కోట్ల మంది) ఏడాది పాటు ఉచితంగా ఆహార ధాన్యాలు అందజేస్తామని ప్రకటించి సబ్సిడీ ఆహార ధాన్యాల పంపిణీ కొనసాగించబోమని ప్రకటించడంతో నిరుపేదలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతాయి. ప్రపంచ ఆహార సూచీలో భారత్ అట్టడుగున నిలిచిన నేపథ్యంలోనూ ఆహార ధాన్యాలను కుదించడం ఒక ఎత్తుగడ కాగా, రెండోది 'ఉచితం' ప్రచార హోరుతో సార్వత్రిక ఎన్నికల్లో ఓట్లకు గాలం వేయవచ్చున్నది సర్కారు ఎత్తుగడ. 81.35 కోట్ల మందికి ఒక్కొక్కరికి 5 కిలోలు చొప్పున మాత్రమే ఇక నుంచి ఉచిత ఆహార ధాన్యాలు అందుతాయి. ఇదే సమయంలో ఆహార భద్రత చట్టం కింద ఒంటరి మహిళలు, వికలాంగులు, నిరాశ్రయులు, వితంతు ఫించను పొందేవారు, ఏ ఆసరా లేని నిరుపేదలు, నిరుద్యోగులు, వయోవృద్ధులు వంటి లక్షిత కుటుంబాలకు రాయితీ ధరకు లభించే బియ్యం (కిలో రూ.3), గోధుమలు (కిలో రూ.2), ఇతర తృణ ధాన్యాలు (కిలో రూ.1) ఇక అందవు. కేవలం ఉచితంగా ఇచ్చే 5 కిలోల బియ్యం మాత్రమే అందుతాయి. పర్యవసానంగా ఈ నిరుపేదలంతా పౌష్టికాహారం కోసం ప్రయివేటు మార్కెట్‌పై ఆధారపడాల్సివస్తుంది. బయట మార్కెట్లో తక్కువలో తక్కువ కిలో గోధుమల ధర రూ.30గాను, కిలో బియ్యం ధర రూ.40గాను ఉంటోంది. రెక్కాడితే కానీ డొక్కాడని శ్రమ జీవులకే నోటి ముద్ద గగనమైపోతున్న ధరాఘాత సమయంలో ఏ ఆసరా, ఏ పని చేయలేని నిస్సహాయ జీవితాలకు రాయితీ తిండి గింజలు నిరాకరించడం దుర్మార్గం.

ఆరోగ్యకరమైన జీవనాన్ని సాగించేందుకు ప్రజలందరికీ అన్ని వేళలా అవసరమైన ఆహార ధాన్యాలను తగిన మోతాదులో అందుబాటులో ఉండేలా చూడటం, పౌష్టికాహారం తీసుకునేలా ప్రజలను ప్రోత్సహించడం, సహకరించడం ప్రభుత్వాల బాధ్యత. తద్వారా ఆహార సుస్థిరతను సాధించడమనేది ఆహార భద్రతకు విశ్వవ్యాప్తంగా ఆమోదయోగ్యమైన నిర్వచనం. ఆహార భద్రత హక్కును మన రాజ్యాంగంలో నేరుగా ప్రస్తావించలేదు. కానీ రాజ్యాంగంలోని అధికరణ 21 ప్రకారం కల్పించిన 'జీవించే హక్కు' అర్థంలోనే హుందాగా జీవించడమని స్పష్టతనిచ్చింది. హుందాగా జీవించడమంటే అర్థాకలితో అనికాదు కదా. అందుకనే ఆహారం, మనిషి జీవనానికి అవసరమైన ప్రాథమిక అవసరాలు అనేవి కూడా రాజ్యాంగ కల్పించిన హక్కులే. 2013లో ఆహార భద్రత చట్టాన్ని తీసుకొచ్చింది కూడా ఈ నేపథ్యంలోనే. కానీ ప్రపంచ ఆహార సూచీలో దేశం ఏటికేడూ దిగజారిపోతోంది. పాలకుల 'అమృతోత్సవ భారతావని' గొప్పలు ఎంత ఘోరమైనవో.. ఉత్తరప్రదేశ్, బీహార్ వంటి రాష్ట్రాల్లో తరుచూ వెలుగుచూస్తున్న ఆకలి చావులు స్పష్టం చేస్తున్నాయి. మోడీ సర్కార్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఆహార భద్రత హక్కు, ఉపాధి హామీ వంటి పేదలకు సంబంధించినవాటిపైనే కన్నేసి వాటిని నీరుగార్చే కుట్రలు సాగిస్తూనేవుంది. ఇప్పుడు ఉచిత ఆహారధాన్యాల ఎత్తుగడ కూడా అలాంటిదేనన్న విమర్శకుల విశ్లేషణ సమంజసంగానే కనిపిస్తోంది.

కోవిడ్ సంక్షోభం, లాక్‌డౌన్ నిర్బంధాల నేపథ్యంలో 2020 మార్చిలో పిఎంజికెవైని మోడీ సర్కార్ అమల్లోకి తీసుకొచ్చింది. ఈ పథకానికి ముందు 'జాతీయ ఆహార భద్రతా చట్టం' కింద ఆహార ధాన్యాల సబ్సిడీ కోసం కేంద్ర ప్రభుత్వం 2021-22లో రూ.1.85 లక్షల కోట్లు ఖర్చు చేసింది. సబ్సిడీ ఆహార ధాన్యాల్ని నిలిపివేయడం అంటే ఈ మేరకు పేదలందరిపై భారం వేయడమేన్న మాట. గర్భిణీలకు, తల్లులకు, చిన్నారులకు పౌష్టికాహరం అందించే ఐసిడిఎస్‌లకు, మధ్యాహ్న భోజన పథకాలకు కూడా కేంద్రం నిధులను తెగ్గోస్తోంది. ఆ మేరకు రాష్ట్రాలపై భారాలు పెరిగి ఆ పథకాలు క్రమంగా నీరుగారిపోతున్నాయి. కోవిడ్ కారణంగా ఉపాధి కోల్పోయి పేదరికం కోరలు చాచిన నేపథ్యంలో పాలకులు ఆహార ధాన్యాల సబ్సిడీ కవరేజీని విస్తృతం చేయాల్సిన అవసరముంది. అలాంటి సమయంలో కోటాకు కోత పెట్టడం అమానుషం. కేంద్ర ప్రభుత్వం తన నిర్ణయాన్ని పున్ణ పరిశీలించడం అవసరం. ఉచిత ధాన్యాలతో పాటు సబ్సిడీ ఆహార ధాన్యాలను కూడా కొనసాగించాలి.

మంచి మాట



ఏ మతమైతే నిన్ను
అంటరాదనీ ముట్టుకోరాదనీ
నీవు అభివృద్ధి చెందరాదనీ
శాసిస్తుందో...
అది నిజంగా మతం కాదు.

- డా॥బి.ఆర్. అంబేద్కర్,
భారత రాజ్యాంగ నిర్మాత.

ప్రభుత్వ ప్రచార సాధనంగా యుజిసి

విశ్లేషణ

ఉన్నత విద్యాసంస్థలు, విద్యార్థులు, అధ్యాపకుల కోసం ధ్యాన సమావేశాలను నిర్వహించాలని యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యుజిసి) కోరుకుంటున్నది. శ్రీ శ్రీ రవిశంకర్ ఏజెన్సీ 'ద ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఫౌండేషన్' అభివృద్ధిపరచిన ధ్యాన విధానాన్ని అనుసరించాలని నవంబర్ 24న జారీ చేసిన సర్క్యులర్‌లో యుజిసి స్పష్టం చేసింది. ఆ సంస్థకు ప్రచారం కల్పించే సంస్థగా యుజిసి మారిందేమిటని ప్రతీ ఒక్కరూ ఆశ్చర్యపోతున్నారు.

ఇంతకు ముందు ఇలాంటి ఆజ్ఞలు ఆశ్చర్యాన్ని కలిగించేవి. యూనివర్శిటీలో ఎటువంటి కార్యక్రమాలను, సెమినార్లను నిర్వహించాలనే ఆదేశాలు జారీ చేయడం యుజిసి పని కాదు. ఉన్నత విద్యను ప్రోత్సహించడం, ఉన్నత విద్యారంగాన్ని సమన్వయపరచడం, ఉన్నత విద్యా శ్రేష్ఠతను, స్థాయిని నిలబెట్టే విధంగా యుజిసి ఆదేశాలు ఉండాలి. విద్యార్థులకు ఏం బోధించాలి? ఎలాంటి కోర్సులకు రూపకల్పన చేయాలి? విద్యార్థులనెలా చేర్చుకోవాలి? అధ్యాపకులనెలా నియమించుకోవాలి? యూనివర్సిటీ బయట నిర్వహించాల్సిన కార్యక్రమాలు ఏమిటి? లాంటి అంశాలను యూనివర్సిటీలు వేటికవి నిర్ణయించుకోవాల్సి ఉంటుంది. ఎలాంటి సమావేశాలను, సెమినార్లను, సాంస్కృతిక కార్యక్రమాలను వివిధ శాఖలు నిర్వహించాలనే విషయాల్ని నిర్ణయించే స్వేచ్ఛ యూనివర్సిటీలకు ఉంటుంది. ఇలాంటి అన్ని విషయాల్లో యూనివర్సిటీలు పూర్తి స్వతంత్రంగా ఉంటాయి. ప్రతీ యూనివర్సిటీ స్వంత చట్టాల ద్వారా నిర్వహించపబడుతుంది కాబట్టి, యూనివర్సిటీ సంబంధిత విషయాల్లో యుజిసి ఎట్టి పరిస్థితుల్లోనూ జోక్యం చేసుకోకూడదు. అంతేకాక, ఇలాంటి ఆదేశాలను జారీ చేయడం కోసం యుజిసిని ఏర్పాటు చేయలేదు. యూనివర్శిటీ చట్టాలను పరిశీలిస్తే ఆఖరికి ప్రభుత్వానిక్కూడా వాటి వ్యవహారాల్లో జోక్యం చేసుకోకూడదని మనకు స్పష్టమవుతుంది.



అపూర్వానంద్

ఈ పరిస్థితి 2014 నుండి మారుతూ వస్తున్నది. ఆర్ట్ ఆఫ్ లివింగ్ ధ్యాన కార్యక్రమాలను యుజిసి ఎలా ప్రోత్సహిస్తుందని ఆశ్చర్యపోతున్నవారు, గడచిన 8 సంవత్సరాల్లో యుజిసి రికార్డ్‌ను చూడాలి. భారత ప్రభుత్వ కార్యక్రమాలు లేదా పాలక పార్టీ సైద్ధాంతిక కార్యక్రమాలు లేదా దాని ప్యాట్రన్ ఆరెస్సెస్ కోసం ప్రచారకర్తగా యుజిసి పని చేస్తున్నది. 2014 లో నరేంద్ర మోడీ ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన నాటి నుండి ఇలాంటి కార్యక్రమాలు ఒకదాని తరువాత ఒకటి వరుసగా జరుగుతూనే ఉన్నాయి. అవి అక్టోబర్ 2న నిర్వహించబడే స్వచ్ఛ భారత్ దివస్ తో ప్రారంభమై వెంటనే సర్దార్ వల్లభాయ్ పటేల్ పుట్టినరోజైన అక్టోబర్ 31న నేషనల్ యూనిటీ డే ను, అటల్ బిహారీ వాజ్‌పేయి పుట్టినరోజైన డిసెంబర్ 25న గుడ్ గవర్నెన్స్ డే ను, జూన్ 21న యోగా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు.

ప్రభుత్వం దృష్టిలో విద్యార్థుల్లో, అధ్యాపకుల్లో జాతీయవాదం లేదా దేశభక్తి లోపించింది. దేశభక్తికి, ధైర్యసాహసాలకు మధ్య ఉండే సంబంధం అందరికీ తెలిసిందే. దేశభక్తి గురించి సైనికునికంటే ఎవరికి ఎక్కువ తెలుసు? సైన్యం పట్ల గౌరవం పెంపొందించడానికి యూనివర్సిటీలలో ధైర్యసాహసాల కుడ్యాలను ఏర్పాటు చేయాలని ఉత్తర్వులు జారీ చేశారు. ఈ కుడ్యాలపై పరమవీరచక్ర లాంటి అవార్డులు పొందిన సైనికుల చిత్రాలుండాలట. అది కూడా సరిపోక, ప్రతీ యూనివర్సిటీ క్యాంపస్‌లో జాతీయ జెండాను శాశ్వతంగా ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఆజ్ఞలు జారీ చేసింది. అలాంటి కార్యక్రమాల ఫొటోలు, వీడియోల్ని తప్పకుండా యుజిసికి, మంత్రిత్వ శాఖకు విధిగా పంపాలి. ఆ ఆజ్ఞలను సూచనలుగానే పంపించారు కాబట్టి అధ్యాపకులు వాటికనుగుణంగా వ్యవహరిస్తారో లేదోనని యుజిసి సందేహిస్తున్నది. కాబట్టి ఆ ఆజ్ఞలు పాటిస్తారనే హామీ కోసం ప్రతీ కార్యక్రమాన్ని రికార్డ్ చేసి ఆయా సంస్థల వెబ్‌సైట్లో పెట్టాలి.



"విద్యార్థులందరిలో ఒక విమర్శనాత్మక సామర్థ్యాన్ని అభివృద్ధి చేయడం యూనివర్సిటీల పని. అందుకే, యూనివర్సిటీలు ఒకే విషయం పైన భిన్నాభిప్రాయాలను, భిన్న వైఖరులను విద్యార్థులకు పరిచయం చేస్తాయి. ప్రతీ భావాన్ని, ప్రతీ ఆలోచనను పరిశీలించడానికి విద్యార్థులకు మేధోపరమైన సాధనాలను లేదా విధానాలను సమకూర్చిపెట్టడం వాటి బాధ్యత. అధ్యాపకునికి తనకంటూ ఒక స్వంత అభిప్రాయం ఉండవచ్చు, కానీ అది విద్యార్థులు అంగీకరించకుండా ఉండలేని అధికారిక అభిప్రాయం కాదు. కానీ, ఇప్పుడు ప్రస్తుత ప్రభుత్వ భావజాలంపై ఏకాభిప్రాయాన్ని సృష్టించి, ఏకాభిప్రాయాన్ని నిర్మించాలని యుజిసి యూనివర్సిటీల్ని అడుగుతుండడంతో అక్కడ ఎలాంటి భిన్న స్వరానికి చోటు లేదు. ఇది యూనివర్సిటీలు చేయాల్సిన పనికి ఖచ్చితంగా వ్యతిరేకం."

ప్రచార సంస్థలుగా యూనివర్సిటీలు

హిందూత్వ జాతీయవాద భావజాలాన్ని ప్రచారం చేస్తూ... యూనివర్సిటీలు ఈ భావజాల ప్రచార కేంద్రాలుగా మారాలని ప్రభుత్వం కోరుకుంటున్నది. రవిశంకర్ 'ధ్యాన ప్రచారానికి' కొద్ది రోజుల ముందు, నవంబర్ 26 రాజ్యాంగ దినోత్సవం నాడు "ఇండియా: మదర్ ఆఫ్ డెమోక్రసీ"పై సెమినార్లు, ఉపన్యాసాలు నిర్వహించాలనే ప్రభుత్వ ఆదేశాలను యుజిసి విద్యా సంస్థలకు పంపింది.

ముఖ్యమైన "జాతీయంగా ప్రత్యేకతలున్న సందర్భాల్లో" గతంలో ఎన్నడూ ఇలాంటి మార్గదర్శకాలను జారీ చేసిన సందర్భం ఎవరికీ గుర్తు లేదు. యూనివర్శిటీలను స్వతంత్ర ఆలోచనలున్న సంస్థలుగా పరిగణించేవారు. విద్యార్థుల్ని "జాతీయవాదులు"గా మార్చడం వాటి బాధ్యతగా ఉండేది కాదు. కానీ పరిస్థితులు మారాయి. ధ్యానానికి సంబంధించిన లేఖ లాంటిదే, ఇక్కడ కూడా ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ హిస్టారికల్ రిసెర్చ్ (ఐసిహెచ్ఆర్) తయారు చేసిన ఒక నోట్‌ను యుజిసి పంపింది. ఆ నోట్ లోని ఆదేశాలకు అనుగుణంగానే విషయంపై చర్చ నిర్వహించాల్సి వచ్చింది. భారతదేశం, ప్రపంచంలోనే అతి పురాతనమైన ప్రజాస్వామ్య దేశం, దాని ప్రజాస్వామిక సాంప్రదాయాలను కాప్ పంచాయతీల్లోనే చూడవచ్చని ఆ నోట్ చెపుతుంది. ఆ ప్రజాస్వామ్యం దాని మూలాలను వేద కాలంలోనే కలిగిఉందనీ, ఈ భూమిపై భారతదేశం మనుషుల జ్ఞప్తికి అందనంత కాలం నుండి ఉనికిలో ఉంటుంది కాబట్టి భారతదేశం చాలా గొప్పదట. ఐసిహెచ్ఆర్ నుండి వచ్చిన ఈ నోట్‌పై మీడియాలో విమర్శలు వచ్చాయి. ఈ అధికార ప్రకటనను విమర్శిస్తూ అభిప్రాయాలను కార్యక్రమాల్లోనే వ్యక్తం చేయడం సాధ్యమేనా? చర్చా ప్రక్రియ, ఐసిహెచ్ఆర్ ప్రకటించిన అధికార వైఖరినే అనుసరించాలి కాబట్టి చర్చ, సంవాదం, వాదనల ప్రశ్నే తలెత్తదని యుజిసి స్పష్టం చేసింది.

అందువల్ల దాన్ని చర్చ అనే దానికంటే ప్రచారమని అనడం సముచితంగా ఉంటుంది. ఒక భావాన్ని ప్రచారం చేయడం యూనివర్సిటీల పని కాదు. అన్ని భావాలను, భావజాలాలను, పరిశీలించి దానిని విమర్శనాత్మకంగా అర్థం చేసుకొనే ప్రయత్నం చేయించడం యూనివర్సిటీల పని. ఒక తత్వవేత్తను లేదా ఒక భావజాలాన్ని విశ్వసించే విధంగా విద్యార్థులకు బోధించడం అధ్యాపకుని పని కాదు. గొప్పతనం గురించి ప్రతీ వాదన తరగతి గదుల్లో, సెమినార్లలో, పరిశోధనా పత్రాల్లో పరీక్షిస్తారు. విద్యార్థులందరిలో ఒక విమర్శనాత్మక సామర్థ్యాన్ని అభివృద్ధి చేయడం యూనివర్సిటీల పని. అందుకే, యూనివర్సిటీలు ఒకే విషయం పైన భిన్నాభిప్రాయాలను, భిన్న వైఖరులను విద్యార్థులకు పరిచయం చేస్తాయి. ప్రతీ భావాన్ని, ప్రతీ ఆలోచనను పరిశీలించడానికి విద్యార్థులకు మేధోపరమైన సాధనాలను లేదా విధానాలను సమకూర్చిపెట్టడం వాటి బాధ్యత. అధ్యాపకునికి తనకంటూ ఒక స్వంత అభిప్రాయం ఉండవచ్చు. కానీ అది విద్యార్థులు అంగీకరించకుండా ఉండలేని అధికారిక అభిప్రాయం కాదు. కానీ, ఇప్పుడు ప్రస్తుత ప్రభుత్వ భావజాలంపై ఏకాభిప్రాయాన్ని సృష్టించి, ఏకాభిప్రాయాన్ని నిర్మించాలని యుజిసి యూనివర్సిటీల్ని అడుగుతుండడంతో అక్కడ ఎలాంటి భిన్న స్వరానికి చోటు లేదు. ఇది యూనివర్సిటీలు చేయాల్సిన పనికి ఖచ్చితంగా వ్యతిరేకం. కానీ కాసేపు ఈ ఆలోచనను పక్కన పెట్టి, ఈ అధికారిక ఆదేశాలు యూనివర్సిటీలను, ఉన్నత విద్యా సంస్థలను పాఠశాలల విస్తరణలుగా ఎలా మారుస్తున్నాయనేది అర్థం చేసుకోవాలి.

జెండా ఆవిష్కరణ, జాతీయ దినాలు లేదా ప్రత్యేక దినాలను ప్రభుత్వ ఉత్తర్వుల ద్వారా నిర్వహించబడాలి. ఇలాంటివి గతంలో యూనివర్సిటీల ద్వారా జరగలేదు. మన యూనివర్సిటీలపై చేస్తున్న అదుపును ప్రపంచ వ్యాప్తంగా విద్యావేత్తలు విమర్శించారు. ప్రభుత్వ భావజాలానికి అనుగుణంగా విద్యార్థులను సామాజీకరణ చేయడానికి వాటిని ఉపయోగించుకుంటున్నారని వారన్నారు. కానీ ఉన్నత విద్యంటే ఎప్పటికీ స్వేచ్ఛ అనే అర్థాన్ని ఇస్తుంది. వ్యక్తిత్వానికి చోటు, అధ్యాపకులు, విద్యార్థులపై సంస్థాగత అదుపు నామమాత్రంగానే మిగిలి ఉన్నాయి. అధ్యాపకుల పని, తరగతి గదుల పని విద్యార్థుల మనసులను ప్రత్యేకమైన ఆకారంలోకి రూపొందించడం కాదు. కానీ ప్రభుత్వం ఇప్పుడు యుజిసి ద్వారా ఖచ్చితంగా అదే పని చేస్తుంది.

మనం అలాంటి హాస్యాస్పదమైన, అవివేకమైన ఉత్తర్వులను పరిగణలోకి తీసుకోకుండా తిరస్కరించాలని చాలామంది అంటున్నారు. జాతీయ జెండా ఆవిష్కరణ, పరిశుభ్రత చాలా మంచి విషయాలని చెప్పే సందేశాన్ని వ్యాప్తి చేయడం లేదా జాతీయ ఐక్యత అనుభూతిని వ్యాప్తి చేయడంలో ఏం తప్పుందని కొందరు ప్రశ్నిస్తున్నారు. అదేవిధంగా యోగా శారీరక ఆరోగ్యానికి మంచిది, ధ్యానం మానసిక ఆరోగ్యానికి మంచిదని కొందరు అంటున్నారు. ప్రభుత్వం లేదా యుజిసి ఈ పనులన్నీ చేయమని మనను ప్రోత్సహిస్తే మనం ఎందుకు ఆక్షేపించాలి?

పైకి చూడడానికి ఈ మార్గదర్శకాలు చాలా నిష్కపటంగానే కనిపిస్తాయి. కానీ వాటిని విశాలమైన సందర్భంలో అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉంది. అలాంటి కేంద్ర ప్రభుత్వ ఉత్తర్వులను, ప్రతీ దాన్ని కేంద్రీకృతం చేసి, భిన్న విద్యాసంస్థల్లో ఏకరీతి (యూనిఫామిటీ)ని రూపొందించే లక్ష్యాలు గల ఇతర ఆదేశాలతో పాటు కలిపి చదవాల్సి ఉంటుంది. విద్యాసంస్థలు వాటికవే ఆలోచించి, నిర్ణయాలు చేయడానికి అనుమతించడం లేదు. కామన్ యూనివర్సిటీ ఎంట్రెన్స్ టెస్ట్ ద్వారా అడ్మిషన్ల ప్రక్రియ కేంద్రీకృతం చేయబడుతున్నది. ఏకరీతి ప్రమాణాల ద్వారా అధ్యాపకులు, వైస్ ఛాన్సలర్ల ఎంపిక ఇప్పుడు చట్టం అయింది. కోర్సులన్నీ ఏకరీతిగానే రూపొందించ బడుతున్నాయి. పాలనా వ్యవహారాలు, విద్యావిషయక అంశాల్లో యూనివర్సిటీల స్వతంత్ర ప్రతిపత్తిని లాగేసుకుంటున్నారు.

ఏకరీతి పిలుపు ఒక జనరంజకమైన విన్నపాన్ని కలిగి ఉంటుంది. కుర్రాళ్ళను జాతీయవాదులుగా తయారు చేయాలనే ఆలోచనకు దుర్బుద్ధిని పుట్టించే లక్షణం ఉంటుంది. కానీ అదే సమయంలో నీవు ప్రపంచ స్థాయి జాతీయవాదివి కాలేవు. ప్రపంచం లోని ఏ గొప్ప యూనివర్సిటీ కూడా తన విద్యార్థుల్లో జాతీయవాదాన్ని నాటుకొనేట్లు చేసే ప్రయత్నం చేయదు. సమాజం దృష్టిలో యూనివర్సిటీ అనే భావనను మార్చేయడమే అలాంటి ఉత్తర్వుల వెనుక ఉన్న అసలు ఉద్దేశం. అసలు ఒక ఉన్నత విద్యా సంస్థ లక్ష్యం ఏమిటి? విజ్ఞానం, దాని అభివృద్ధే యూనివర్సిటీల లక్ష్యమైతే, మరి విద్య ఏమిటి? విజ్ఞానాన్నందించేది ఏమిటి? పురాతన కాలాల నాటి గొప్ప విజ్ఞానం గురించి విజయ గీతాలనాలపించి, దాన్ని పునరుద్ధరించడమా?

ఉన్నత విద్యా సంస్థలు ఇప్పుడు మనసులను భారతీయీకరణ చేసే యంత్రాలుగా తయారయ్యాయి. కొద్ది సంవత్సరాల క్రితం ఢిల్లీ యూనివర్సిటీ అధ్యాపకులు కొందరు నన్ను కలిసేందుకు వచ్చారు. వారు రీఓరియెంటేషన్, రిఫ్రెషర్ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు వచ్చారు. సాధారణంగా ఇలాంటి కార్యక్రమాలు, అధ్యాపకులకు వారి వారి విషయ సంబంధిత అంశాల్లో నూతన పరిశోధనా పద్ధతులను పరిచయం చేయడానికి ఉద్దేశించబడతాయి. కానీ అధ్యాపకులు హాజరైన ఈ కార్యక్రమంలో ఆరెస్సెస్, దాని అనుబంధ సంస్థలకు చెందిన నాయకులను ఉపన్యాసాలు ఇవ్వడానికి పిలిపించారు. అంతా లేచి నిలబడి "చైనా వస్తువులు, తలాక్, తలాక్, తలాక్" అని నినాదాలివ్వాలని ఒక ఉపన్యాసకుడు అధ్యాపకులను అడిగాడు. "మాకు అఖండ భారత్ లోనే చావు రానివ్వండి" అనే ప్రమాణాన్ని అధ్యాపకులందరిచేత బలవంతంగా చెప్పించారు.

ఇలాంటి అసంగతమైన విషయాలు సర్వసాధారణమై, అధ్యాపకులు ఫిర్యాదులు చేయడం కూడా ఆపేశారు. ఢిల్లీ యూనివర్సిటీకి అనుబంధంగా ఉన్న కళాశాలల్లో నిర్వహించబడిన ఆరెస్సెస్ నాయకుల ప్రసంగాలను వినేందుకు అధ్యాపకులు హాజరవ్వాలని పిలుపిచ్చారు. ఆరెస్సెస్ నాయకత్వానికి తెలిసే విధంగా ఇప్పుడు వైస్ ఛాన్సలర్లు, డీన్లు, వివిధ శాఖాధిపతులు ఉత్తర్వుల కోసం ఎదురుచూడకుండానే వారి కార్యక్రమాలకు హాజరవుతున్నారు. బోధనా సిబ్బంది నియామకాలకు దరఖాస్తు చేసుకుంటున్న స్కాలర్లు అలాంటి కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొనడం లేదా ఆరెస్సెస్ కు విశ్వాసంగా ఉన్నారని రుజువు చేసుకునేందుకు అలాంటి కార్యక్రమాలను వారే నిర్వహిస్తున్నారు. వీరు ఆరెస్సెస్ కార్యక్రమాల కోసం విద్యార్థులు, అధ్యాపకులతో కూడిన జాబితాను తయారు చేసి, వారిని సమీకరిస్తున్నారు.


ఫలితంగా విద్య, విజ్ఞానం, పరిశోధనల భావం లేదా అర్థం మన సమాజం దృష్టిలో నుండి మాయమైపోతుంది. యూనివర్శిటీ అనేది జాతీయవాద భావనల సంస్థ కాదు. అది అంతర్జాతీయ విజ్ఞాన సంఘంలో ఒక భాగంగా ఉండాల్సి ఉంటుంది, అక్కడ తన ఉనికిని చాటుకోవాల్సి ఉంటుంది. దురదృష్టవశాత్తు, మనం దీనిని మర్చిపోతున్నాం. మన యూనివర్సిటీలు ఇప్పుడు సంకుచిత వ్యవస్థలుగా మారుతున్నాయి. ఇలాంటి పరిస్థితిలో నూతన భావాలు ఉద్భవించే అవకాశాలు చాలా కొద్దిగానే ఉన్నాయి. సంకుచిత హిందూత్వ ఆధారిత మతోన్మాద దృష్టిని ప్రోత్సహించడం ద్వారా యూనివర్సిటీలు కూడా హిందూయేతరులకు పరాయి ప్రాంతాలుగా మారుతున్నాయి.

("ఫ్రంట్ లైన్" సౌజన్యంతో)

★

సైన్స్ ఆవిష్కరణలపై ప్రచారమేది!

అభిప్రాయం



ఈ ఏడాది సైన్స్ పరిశోధనలలో ఎవరికి నోబెల్ బహుమతి వచ్చిందని అడిగితే...చాలా చోట్ల విద్యార్థులతో పాటు, అనేక మంది ఉపాధ్యాయులు కూడా సరైన సమాధానం చెప్పలేని పరిస్థితి కనిపిస్తోంది. దీనికి ప్రధాన కారణం సైన్స్ ఆవిష్కరణల గురించి వివిధ మాధ్యమాలు పెద్ద ఎత్తున ప్రచారం చేయకపోవడమే. సినిమాలు, ఆటలు, రాజకీయాల గురించే ప్రసార మాధ్యమాలు ఎక్కువగా చర్చలు పెడుతుంటాయి. సాధారణ ప్రేక్షకులను అలరించే విధంగా వీరు కార్యక్రమాలు రూపొందిస్తుంటారు. సమాజంలో ఇటువంటి పరిస్థితులు నెలకొన్నపుడు విద్యార్థులకు సైన్స్ ఆవిష్కరణల పట్ల ఆసక్తి పెంచడానికి సైన్స్‌వాదులు కృషి చేయాలి.

ఇటీవల కొన్ని ఆవిష్కరణలను చూస్తే...బ్రిటన్ కు చెందిన ఇంజినీర్ ఆర్ట్స్ అనే సంస్థ అమెకా పేరుతో ఒక చురుకైన హ్యూమనాయిడ్ రోబోను తయారు చేసింది. ఇది అచ్చం మనిషిలానే స్పందిస్తుంది. నవ్వుతుంది. బాధపడుతుంది. కృత్రిమ మేధో రంగంలో ఇదొక ముందడుగుగా చెప్పవచ్చు.

నాసా అంతరిక్ష పరిశోధన సంస్థ నాసా అంగారక గ్రహంపై చాలా ఏళ్లుగా పరిశోధనలు సాగిస్తోంది. ఇందుకోసం రెండు రకాల రోవర్లను పంపింది. ఈ క్రమంలో నాలుగేళ్ల కిందట పంపిన ఇన్‌సైట్ ల్యాండర్ అనేక కొత్త విషయాలను సేకరించి భూమికి పంపింది. అయితే, ఈ మిషన్ త్వరలో తన పని తీరుకు ముగింపు పలుకుతోంది. అంగారక గ్రహంపై భూ ప్రకంపనలు, వాటి తీరుపై అధ్యయనానికి దీనిని నాసా ప్రయోగించడం చెప్పుకోదగ్గ అంశం.

అంగారక గ్రహంపై భూకంప కార్యకలాపాల అధ్యయనం చేయడం దాని పరిశోధనలలో ఒకటి. అరుణ గ్రహంపై దిగినప్పటి నుంచి 1,300 కంటే ఎక్కువ భూకంపాల డేటాను సేకరించింది. అక్టోబర్ 2022లో ఇన్‌సైట్ 16-39 అడుగుల ఎత్తులో ఉన్న ఉల్క గ్రహాన్ని ఢీకొన్న తర్వాత రిక్టర్ స్కేల్‌పై 4 తీవ్రతతో భూకంపాన్ని గుర్తించింది. భూమి కంటే మార్స్ మాంటిల్‌లో ఎక్కువ ఇనుము ఉందని ఇన్‌సైట్ పంపిన సమాచారంతో పరిశోధకులు ఇటీవల కనుగొన్నారు. నాసా ప్రకారం అంగారక గ్రహం అంతర్గత నిర్మాణాన్ని అధ్యయనం చేయడం వల్ల అంతర్గత సౌర వ్యవస్థలో రాతి గ్రహాలు ఎలా ఏర్పడ్డాయో సమాధానం లభిస్తుంది. 'రాతి గ్రహాల నిర్మాణం, పరిణామాన్ని అధ్యయనం చేయడానికి ఇది సరైన ప్రయోగశాల' అని తెలిపింది.

తాజాగా 30 ఏళ్ల కిందట భద్రపరిచిన పిండం సాయంతో కవలలకు జన్మనిచ్చి గత రికార్డును అమెరికా జంట అధిగమించింది. ఒరేగాన్ రాష్ట్రానికి చెందిన రేచెల్ రిడ్జ్‌వే, ఫిలిప్ రిడ్జ్‌వే దంపతులకు అక్టోబరు 31న కవలలు జన్మించారు. వీరిలో ఒకరు పాప, ఇంకొకరు బాబు. ఈ కవలలకు లిడియా, తిమోతీ రిడ్జ్‌వే అనే పేర్లు పెట్టారు. నేషనల్ ఎంబ్రియో డొనేషన్ సెంటర్ (అమెరికా) ప్రకారం...లిడియా, తిమోతీ రిడ్జ్‌వే అనే కవలలు సుదీర్ఘకాలం భద్రపరిచిన పిండాలతో జన్మించారు. పుట్టినప్పుడు పాప లిడియా 5 పౌండ్ల 11 ఔన్సులు (2.5 కిలోలు), బాబు తిమోతీ 6 పౌండ్లు 7 ఔన్సులు (2.92 కిలోలు) బరువు ఉన్నారు. జీవ శాస్త్రంలో దీనిని ఒక గొప్ప విషయంగా చెప్పవచ్చు.

ఇవే కాకుండా రంగులు మార్చే కారును, మడతపెట్టుకోవడానికి వీలుగా వుండే ల్యాపీని, శరీరంపై ఎటువంటి చిన్న కోత లేకుండా అంగుళం చిప్‌తో అల్ట్రా సౌండ్ పరీక్షలు చేయడం, ఉప్పు నీటితో వెలిగే వాటర్ లైట్ వంటి ఆవిష్కరణలు 2022లో సాధ్యం అయ్యాయి.

అలాగే ప్రముఖ శాస్త్రవేత్త స్వాంటే పాబోకి 2022కుగాను నోబెల్ పురస్కారం దక్కింది. ఫిజియాలజీలో ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా ఈ అత్యున్నత పురస్కారం లభించింది. అంతరించిపోయిన ఆదిమానవుల జీనోమ్స్, మానవ పరిణామ క్రమంపై ఆయన చేసిన పరిశోధనలకు ఈ అవార్డు వరించింది. శాస్త్రరంగంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా భావించే నోబెల్ పురస్కార గ్రహీత 10 మిలియన్ల స్వీడిష్ క్రోన్స్ అందుకున్నారు. ఆయన జీనోమ్ సీక్వెన్స్‌పై విస్తృత స్థాయిలో పరిశోధనలు చేశారు.

ఇక మన దేశంలో క్రమంగా సైన్స్ పరిశోధనలకు నిధుల కేటాయింపు తగ్గుతున్నది. టీవీల్లో కూడా ఆధ్యాత్మిక కార్యక్రమాలు మాత్రం జోరుగా ప్రసారం అవుతున్నాయి. మత ప్రబోధకులకు లభించిన గౌరవం సైంటిస్టులకు రావడం లేదు. పైగా సైన్సు ప్రచారకులపై దాడులు జరుగుతున్నాయి. ఒకవైపు అంతరిక్షంలో ఇస్రో సంస్థ సాధించిన విజయాలు ఊరట కల్గిస్తున్నా, నూతన ఆవిష్కరణల విషయంలో మనమింకా వెనుకబడే ఉన్నాం.

ఈ స్థితిని మనం అధిగమించాలంటే సైన్స్ ఆవిష్కరణలపై మరింత ప్రచారం జరగాలి. విద్యాలయాల్లో సొంతంగా సైన్స్ ప్రయోగాలు చేసే విధంగా ఉపాధ్యాయులు విద్యార్థులను ప్రోత్సహించాలి. విశ్వవిద్యాలయాల్లో సైన్స్ పరిశోధనలకు ప్రాముఖ్యతనివ్వాలి. సైన్స్ పరిశోధన సంస్థలకు ప్రభుత్వాలు అధిక నిధులు మంజూరు చేయాలి.

జన విజ్ఞాన వేదిక వంటి సైన్స్ ప్రచార సంస్థలు మరింత బలోపేతం కావాలి. అప్పుడే ఆవిష్కరణల విషయంలో మనం స్వయంప్రతిపత్తి సాధించగల్గుతాం.

- యం.రాం ప్రదీప్,
సెల్: 9492712836

సమస్య

ఈ హిమపాతం పర్యావరణ ప్రకోపమేనా?



తీవ్రమైన శీతాకాలపు తుఫాను గుప్పిట్లో ఉత్తర అమెరికా, కెనడాలు అతలాకుతలం అవుతున్న వార్తలు ప్రపంచ మానవాళిని ఆందోళనకు గురిచేస్తున్నాయి. ఈ ప్రాంతాల్లో క్రిస్మస్ వేడుకల స్థానంలో దాదాపు 6 కోట్ల అమెరికన్ ప్రజలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నారు.

ఇప్పటికే ఉత్తర అమెరికా, కెనడాల్లో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న మంచు తుపాన్‌లతో జనజీవనం అతలాకుతలం అమవుతోంది. కొంత మంది పౌరులు మరణించారు కూడా. అడుగుల కొద్దీ పేరుకు పోయిన మంచు గుట్టలతో ప్రజలు బయటకు రాలేని దుస్థితి ఏర్పడింది. మృతుల సంఖ్య అంతకంతకు పెరగడంతో పాటు 6,000లకు పైగా జాతీయ, అంతర్జాతీయ విమాన సర్వీసులు రద్దు కావడం లేదా దారి మళ్లించడం, హోటళ్లు మూసివేయడం, దుకాణాల్లో సరుకులు దొరక్కపోవడం, హైవేలు మూసి వేయడం, అడుగు లోతుల్లో కార్లు కూరుకుపోవడం, కార్లలోనే వ్యక్తులు శవాలుగా మారడం, విద్యుత్తు సరఫరా ఆగిపోవడంతో అంధకారాలు కమ్ముకోవడం, దుకాణాలు లూటీ కావడం లాంటి వార్తలు హృదయవిదారకంగా తోస్తున్నాయి.

వాతావరణ పీడనం కనిష్ఠ స్థాయికి పడిపోవడంతో ఇది 'బాంబ్ సైక్లోన్'గా మారి గజగజ వణికిస్తున్నది. డెన్వర్, లాస్‌వేగాస్, షికాగో, అట్లాంటా, బాల్టిమోర్ రాష్ట్రాల్లో హిమపాతం ప్రమాదకరంగా మారిందని అమెరికా ప్రభుత్వమే ప్రకటించే స్థితి రావడం విచారకరం. భీకర మంచు తుపానుతో సాధారణ ఉష్ణోగ్రతలు మైనస్ 57 డిగ్రీల సెల్సియస్ వరకు పడిపోవడంతో ప్రజల కష్టాలు రెట్టింపు అయ్యాయి. ప్రభుత్వ యంత్రాంగం మంచు గుట్టల్ని తొలగించే విశ్వ ప్రయత్నాలు చేసినప్పటికీ పరిస్థితులు అదుపులోకి రావడం లేదు. చలి తీవ్రతకు మరిగే నీరు కూడా క్షణాల్లో గడ్డకట్టి పోతున్నది. 'స్నో టెర్రర్' గుప్పిట్లో కోట్లాది ప్రజలు ఊపిరి పీల్చుకోవడం కష్టం అవుతున్నది.

ప్రపంచవ్యాప్తంగా వస్తున్న వాతావరణ ప్రతికూల మార్పులే ఇలాంటి విపత్తులకు కారణమని శాస్త్రజ్ఞులు హెచ్చరిస్తున్నారు. ఆర్కిటిక్ శీతల గాలులు వెచ్చటి గాలులతో కలవడంతో వాతావరణ పీడనం తగ్గడంతో ప్రతికూల మార్పులు చోటు చేసుకుంటున్నాయి. నేడు చూస్తున్న వాతావరణ విపత్తుకు కారణాలుగా శిలాజ ఇంధనాల వినియోగం, కర్బన ఉద్గారాలు, భూతాపం, పర్యావరణ కాలుష్యాలు వంటి అంశాలను పేర్కొంటున్నారు. అమెరికాను ముంచెత్తిన ఈ మంచు తుఫాను ఫలితంగా 20 లక్షల గృహాలు, కార్యాలయాలకు విద్యుత్తు సరఫరా ఆగిపోయింది. 'ఆర్కిటిక్ కోల్డ్ బ్లాస్ట్' కాస్తా 'బాంబ్ సైక్లోన్'గా మారడంతో పెనం లోంచి పొయ్యిలో పడినట్లు అయ్యింది. దీనిని అమెరికా, కెనడా దేశాల చరిత్రలో కనీవినీ ఎరగని వాతావరణ విపత్తుగా అభివర్ణిస్తున్నారు.

వారం రోజుల్లో తుఫాను ప్రభావం తగ్గవచ్చునే వార్తలు కొంత ఊరట ఇస్తున్నప్పటికీ నేడు అష్టకష్టాల్లో ఉన్న అమెరికన్లకు సత్వరమే ఆపన్నహస్తాలు అందుతూ, ప్రాణాపాయాలు తగ్గాలని కోరుకుందాం. ఇప్పటికైనా ప్రపంచ దేశాలు వాతావరణ సానుకూల మార్పుల దిశగా వడివడిగా అడుగులు వేయాలి. ఈ బృహత్తర కార్యక్రమానికి అగ్రదేశాలే ముందు పూనుకోవాలి. మనిషి ఉంటేనే అభివృద్ధి అని, ఆరోగ్యంగా ఉంటేనే జీవితమని, పర్యావరణమే మానవ ఉనికి అని ఈ దేశాధినేతలకు ఎప్పుడు బోధపడుతుందో!

- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
సెల్ : 9949700037

తప్పొకరిది.. శిక్ష మరొకరికి..

- శింగనమల కెజిబివిలో కిందిస్థాయి ఉద్యోగులపై చర్యలు

ప్రజాశక్తి-శింగనమల

అనంతపురం జిల్లా శింగనమల కస్తూరిబా పాఠశాలలో సిబ్బంది మధ్య నెలకొన్న కోల్డ్‌వార్ కారణంగానే ఫుడ్‌పాయిజన్ అయిందని భావించిన ఉన్నతాధికారులు విచారణ చేపట్టారు. విచారణ అనంతరం కిందిస్థాయి సిబ్బందిపై చర్యలు తీసుకుంటూ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నెల 2న మొదటిసారి ఫుడ్‌పాయిజన్ జరగడంతో సుమారు 86 మంది అస్వస్థతకు గురయ్యారు. వంట సిబ్బంది, పనిచేసే సిబ్బందికి మధ్య తలెత్తిన వివాదాలే కారణంగానే ఫుడ్ పాయిజన్ జరిగిందని భావించి ఎస్‌ఒ, సిఆర్‌టి, హెడ్ కుక్, అసిస్టెంట్ కుక్‌ను విధుల నుంచి తొలగించారు. తిరిగి ఈనెల 23వ తేదీన రెండోసారి మజ్జిగలోకి బల్లి పడి 40 మంది విద్యార్థులు ఆసుపత్రి పాలయ్యారు. ఈ ఘటనపై జిల్లా ఉన్నతాధికారులు వచ్చి విచారణ చేపట్టారు. ఈ విచారణలో అటెండర్, ఎఎన్ఎం, ఒక అసిస్టెంట్ కుక్, డే, నైట్ వాచ్‌మెన్లను బాధ్యులను చేస్తూ విధుల నుంచి తొలగించారు. అకౌంటెంట్, మరో కుక్‌ను బదిలీ చేస్తూ ఉన్నతాధికారులు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. అకౌంటెంట్, అసిస్టెంట్ కుక్‌కు అధికార పార్టీ నాయకులు వత్తాసు పలకడంతోనే ఉద్యోగం నుంచి తొలగించకుండా కేవలం బదిలీ చేశారన్న విమర్శలు వినిస్తున్నాయి. విధుల నుంచి తొలగించిన అటెండర్, ఎఎన్ఎం, ఒక అసిస్టెంట్ కుక్, డే, నైట్ వాచ్‌మెన్లను బిసి, ఎస్‌సిలు కావడంతోనే చర్యలు తీసుకున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

కారుచౌకగా భూముల స్వాధీనం!

- ఎకరా ఆరేడు లక్షలకే ఇవ్వాలని అధికారుల హుకుం
- రూ.20 లక్షలు కోరుతున్న 'సాగరమాల' నిర్వాసితులు

ప్రజాశక్తి- తిరుపతి బ్యూరో

'సాగరమాల' అభివృద్ధి పేరుతో ప్రభుత్వం రైతుల నుంచి కారుచౌకగా భూములను స్వాధీనం చేసుకుంటోంది. ఎకరాకు ఆరేడు లక్షల రూపాయల కంటే ఎక్కువ ఇచ్చేది లేదని గ్రామసభల్లో రెవెన్యూ ఉన్నతాధికారులు తేల్చి చెప్తున్నారు. కనీసం రూ.20 లక్షలు ఇవ్వాలని నిర్వాసిత రైతులు కోరుతున్నారు. తిరుపతి జిల్లాలోని నాలుగు మండలాల్లో 21 గ్రామాల పరిధిలో 725 ఎకరాలను 'సాగరమాల' ప్రాజెక్టుకు ప్రభుత్వం సేకరిస్తోంది. కృష్ణపట్నం ఓడరేవు నుంచి తిరుపతి జిల్లాలోని నాయుడుపేట-బెంగళూరు రహదారిని కలుపుతూ 'సాగరమాల' ఆరు వరుసల జాతీయ రహదారి నిర్మాణం జరగనుంది.

జిల్లాలో చిల్లకూరు, కోట, ఓజిలి, నాయుడుపేట మండలాల్లో రైతుల నుంచి ప్రభుత్వం భూములను సేకరిస్తోంది. అధికారులు గ్రామసభలు నిర్వహిస్తూ వారి అభిప్రాయాలను తెలుసుకుంటున్నారు. ఇటీవల ఓజిలిలో జరిగిన గ్రామసభలో రెవెన్యూ అధికారులు ఎకరాకు ఆరేడు లక్షలు ఇస్తామని, కలెక్టర్ చొరవతో మరో రెండు మూడు లక్షల రూపాయలు పెరిగే అవకాశం ఉందని చెప్పారు. అంతకంటే ఎక్కువ ఇచ్చేది లేదని తేల్చి చెప్తున్నారు. ఈ భూములే తమకు జీవనాధారమని, ఏటా మూడు పండే ఈ భూములు ఎకరా 20 లక్షలపైనే ధర పలుకుతోందని రైతులు తెలిపారు.


ఓజిలి మండలంలో 'సాగరమాల' అభివృద్ధికి కారుచౌకగా తీసుకోనున్న మూడు కార్లు పండే సారవంతమైన పొలం

నష్టపరిహారం పెంచాలి

ఓజిలి మండలం కురుగొండ గ్రామంలో 43 మంది రైతులు 42.6 ఎకరాల భూములు కోల్పోతున్నారు. ఈ భూముల్లో ఏడాదికి మూడు పంటలు పుష్కలంగా పండుతున్నాయి. బోర్ల ద్వారా మేము పంటలు సాగు చేసుకుంటున్నాము. పంట భూముల్లో జాతీయ రహదారి రావడం వల్ల సన్న, చిన్న కారు రైతులు సాగు భూములను కోల్పోయి రోడ్డున పడనున్నారు. నష్టపరిహారం పెంచాలి.

-వై.భాస్కర్‌రెడ్డి, కురుగొండ గ్రామం, ఓజిలి మండలం

సమస్య పరిష్కరించాకే రహదారి ఏర్పాటు

కృష్ణపట్నం ఓడరేవుకు జాతీయ రహదారి ఏర్పాటు చేస్తూనే గ్రామస్తులకు ఆటంకం కలగకుండా సర్వీసు రహదారులు ఏర్పాటు చేయాలి. వరదల సమయంలో మామిడి కాలువ పొంగి రైతులు నష్టపోకుండా చర్యలు తీసుకోవాలి. నీరు పారేందుకు వీలుగా అడ్డంకులు లేకుండా చూడాలి. రైతులు కోరిన నష్టపరిహారం చెల్లిస్తే జాతీయ రహదారి ఏర్పాటుకు మాకు ఎటువంటి అభ్యంతరమూ లేదు.

-ఎన్.సురేష్, కురుగొండ గ్రామం, ఓజిలి మండలం

రైతుల విన్నపాలు విన్నాం

సాగరమాల ప్రాజెక్టు పరిధిలో గ్రామసభలు పెట్టి రైతులకు వివరిస్తున్నాం. మేము ప్రకటించిన నష్టపరిహారం చాలదని వారు చెబుతున్నారు. ఈ విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళి, త్వరలోనే సమస్య పరిష్కరిస్తాను.

-కిరణ్‌కుమార్, సబ్‌కలెక్టర్, గూడూరు

ఛిద్రమైన బతుకులు

ఆటో ప్రమాద కూలీల బాధలు వర్ణనాతీతం

ప్రజాశక్తి-గుంతకల్లు

గుత్తి పట్టణ శివారులో రెండు రోజుల క్రితం ఆటో బోల్తాపడిన ప్రమాదంలో మృతి చెందిన ఇద్దరు వ్యవసాయ కూలీల కుటుంబాలు, తీవ్ర గాయాలతో బాధపడుతున్న 13 మంది కూలీల కన్నీటి గాధలు వర్ణనాతీతం. ప్రమాదంలో మృతిచెందిన వారి కుటుంబాలను, క్షతగాత్రులను సిపిఎం జిల్లా కార్యదర్శి వి.రాంభూపాల్, స్థానిక నాయకులు శుక్రవారం పరామర్శించారు. ఈ సందర్భంగా బాధితులు తమ గోడును సిపిఎం నాయకుల దృష్టికి తీసుకెళ్లి బోరున విలపించారు. మూడు రోజుల క్రితం గుంతకల్లు మండలం వైటి.చెరువు గ్రామానికి చెందిన 15 మంది వ్యవసాయ కూలీలు పొట్టకూటి కోసం కల్లూరు మండలం కాసేపల్లి గ్రామ పొలాల్లో పత్తి పంట కోతలకు ఆటోలో వెళ్లారు. పనుల అనంతరం వారందరూ ఆటోలో ఇళ్లకు బయలుదేరారు. గుత్తి పట్టణ శివారులో ఆటో బోల్తాపడి ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు. 13 మంది క్షతగాత్రులయ్యారు. వ్యవసాయి కూలీ లక్ష్మీదేవి అక్కడికక్కడే మృతి చెందగా, చెన్నమ్మ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించింది. ప్రజా ప్రతినిధులు, రెవెన్యూ అధికారులు మరణించిన వారి కుటుంబ సభ్యులను, క్షతగాత్రులను పరామర్శించిన పాపాన పోలేదని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒకే ఇంట్లోని జయమ్మ (ఆడబిడ్డ), సంధ్య, తులసి (తోడి కోడళ్లు) కాళ్లు చేతులు విరిగి గుంతకల్లులోని ఓ ప్రయివేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. గాయపడ్డ మరో కూలీ ఎనిమిదినెలల గర్భిణి లక్ష్మమ్మ, మరో కూలి సరళ వీపు భాగంపై తీవ్ర గాయాలు కావడంతో నరకయాతన అనుభవిస్తున్నారు. మరో కూలీ పద్మావతికి కాలు విరిగింది. ఈమె భర్త పదేళ్ల క్రితం మరణించారు. కూలి పనికి వెళ్లిన తన 11 ఏళ్ల కూతురుకి ప్రమాదంలో కనుబొమ్మలు పగిలిపోయాయి. కుటుంబ పోషణ కోసం కూలి పనులకు వెళ్లి మూలనపడ్డానని పద్మావతి వాపోయింది. ఆర్థిక స్థోమత లేక మెరుగైన వైద్యం చేయించుకోలేక పోతున్నామని దీనంగా రోధించారు. ఈ ప్రమాదంలో 62 ఏళ్ల ముసలమ్మ, పెద్దక్క లకు భుజం ఎముకలు రెండూ విరిగిపోయాయి. మరో మహిళ సాలమ్మకు కూడా భుజం విరిగింది. వీరందరూ ఖరీదైన వైద్యం చేయించుకోలేక డోన్ దగ్గర రూ.1700 ఖర్చుతో నాటు వైద్యం చేయించుకుంటున్నారు. పూర్తిగా నయం కావడానికి మరో రూ.50 వేల వరకు ఖర్చు అవుతుందని బాధితులు కన్నీటిపర్యంతం అయ్యారు.

బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలి : సిపిఎం

గుత్తి వద్ద ఆటో ప్రమాదంలో మరణించిన కూలీల కుటుంబాలను, క్షతగాత్రులను ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వి.రాంభూపాల్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతంలో పామిడి వద్ద జరిగిన ప్రమాదం తరహాలో ప్రభుత్వం మరణించిన వారి కుటుంబాలకు రూ.5 లక్షల నష్టపరిహారం, రెండున్నర ఎకరాల సాగు భూమి ఇవ్వాలన్నారు. తీవ్రంగా గాయపడిన వారికి ప్రభుత్వమే మెరుగైన వైద్యం అందించాలని, కాళ్లు చేతులు విరిగి మూలనపడ్డ కూలీలకు ప్రభుత్వం మూడు నెలలు నిత్యావసర సరుకులు అందజేయాలని డిమాండ్ చేశారు.

హంపికి రజతం

- ప్రపంచ బ్లిట్జ్ ఛాంపియన్‌షిప్



ఆల్మట్టి(కజకిస్తాన్): ఇక్కడ జరుగుతున్న ఫిడే ప్రపంచ బ్లిట్జ్ ఛాంపియన్‌షిప్‌లో భారత మహిళా గ్రాండ్‌మాస్టర్ కోనేరు హంపి తృటిలో స్వర్ణపతకాన్ని చేజార్చుకుంది. శుక్రవారం జరిగిన చివరి రౌండ్ మ్యాచ్‌ను గెలుపొందినా.. 12.5పాయింట్లతో రెండోస్థానంలో నిలిచి రజత పతకానికి పరిమితమైంది. దీంతో అరపాయింట్ తేడాతో స్వర్ణ పతకం సాధించే అవకాశాన్ని కోల్పోయింది. ఈ టోర్నమెంట్‌లో అద్భుత ప్రదర్శనతో రాణించిన హంపి.. శుక్రవారం జరిగిన 17వ, చివరిరౌండ్ పోటీలో ఝోంగీ టాన్‌పై సంచలన విజయం సాధించింది. ఈ టోర్నమెంట్‌లో తొలి 9రౌండ్‌లలోనే 4విజయాలు సాధించిన 35ఏళ్ల హంపి టాప్‌లో నిలిచింది. ఇక భారత్‌కే చెందిన ద్రోణవల్లి హారిక 14రౌండ్‌లు ముగిసేసరికి 7విజయాలను నమోదు చేసుకొని పతకం సాధించడంలో విఫలమైంది. స్వర్ణ పతకం బిబిసరా అసుభయేవా(కజకిస్తాన్)కు లభించగా.. పోలినా షువలోవా(రష్యా-ఫిడే)కు లభించాయి.



ఆంధ్ర పరాజయం

- 131పరుగుల తేడాతో మహారాష్ట్ర గెలుపు

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

విజయనగరంలోని చింతల వలస పివిజి రాజు క్రికెట్ మైదానంలో జరుగుతున్న రంజీ మ్యాచ్‌లో మహారాష్ట్ర జట్టు 131 పరుగులు తేడాతో విజయం సాధించింది. నాలుగు రోజులుగా మహారాష్ట్ర, ఆంధ్ర జట్ల మధ్య జరుగుతున్న రంజీ మ్యాచ్‌లో చివరి రోజు ఇరుజట్లను ఊరించిన విజయం మహారాష్ట్ర వైపు మొగ్గింది. మహారాష్ట్ర మొదటి ఇన్నింగ్స్‌లో 200, రెండో ఇన్నింగ్స్‌లో 250 పరుగులు చేసింది. ఆంధ్ర మొదటి ఇన్నింగ్స్‌లో 211, రెండో ఇన్నింగ్స్‌లో 108 పరుగులకే కుప్పకూలింది. శుక్రవారం మహారాష్ట్ర బౌలర్ల పైచేయి సాధించారు.

ఓవర్‌నైట్ స్కోర్ నాలుగు వికెట్ల నష్టానికి 100పరుగులతో నాల్గోరోజు ఆటను కొనసాగించిన ఆంధ్ర జట్టు కేవలం 8 పరుగులు మాత్రమే జత చేసి మిగిలిన ఆరు వికెట్లు కోల్పోయి ఓటమి పాలైంది. 6 వికెట్లు తీసి మహారాష్ట్ర గెలుపులో కీలక పాత్ర పోషించిన బౌలర్ పిసి దదేకు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు లభించింది.

18పరుగుల తేడాతో హైదరాబాద్ ఓటమి

ఎలైట్ గ్రూప్-బిలో అస్సాం జట్టు 18పరుగుల తేడాతో హైదరాబాద్‌పై విజయం సాధించింది. 250పరుగుల లక్ష్యంతో రెండో ఇన్నింగ్స్ కొనసాగించిన హైదరాబాద్ జట్టు 231పరుగులకు ఆలౌటైంది. ఓవర్ నైట్ స్కోర్ 9వికెట్ల నష్టానికి 228పరుగులతో చివరిరోజు ఆటను కొనసాగించిన హైదరాబాద్ జట్టు మరో 3పరుగులు జతచేసి చివరి వికెట్‌ను కోల్పోయింది. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ రియాన్ పరాగ్‌కు లభించింది.

ప్రతి పోలీస్ స్టేషన్‌లో ప్రత్యేక విభాగం

- శిక్షణ పొందిన పోలీసు అధికారుల నియామకం
- సకాలంలో ఎఫ్ఐఆర్ నమోదుకు సుప్రీం మార్గదర్శకాలు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

మోటార్ యాక్సిడెంట్ క్లెయిమ్ కేసుల దర్యాప్తును సులభతరం చేసేందుకు మూడు నెలల్లోగా పోలీస్ స్టేషన్లలో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయాలని, శిక్షణ పొందిన పోలీసు అధికారులను నియమించాలని అన్ని రాష్ట్రాల పోలీసు శాఖలను సర్వోన్నత న్యాయస్థానం ఆదేశించింది. మోటర్ యాక్సిడెంట్ క్లెయిమ్స్ ట్రిబ్యునల్ (ఎంఎసిటి) ఇచ్చిన అవార్డుపై దాఖలైన అప్పీల్‌ను తోసిపుచ్చుతూ 2018 సెప్టెంబర్ 9న అలహాబాద్ హైకోర్టు ఇచ్చిన తుది ఉత్తర్వులను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌పై అత్యున్నత న్యాయస్థానం ఈ మార్గదర్శకాలు జారీ చేసింది.

ఎంవి సవరణ చట్టం, దాని కింద రూపొందించిన నిబంధనలను సమర్థవంతంగా అమలు చేయడానికి, మోటారు ప్రమాద క్లెయిమ్ కేసులను పరిష్కరించడానికి అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లోని హోం శాఖ అధిపతి, డిజిపిలు ప్రతి పోలీస్ స్టేషన్‌లోనూ, లేకపోతే పట్టణ స్థాయిల్లో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయాలని, శిక్షణ పొందిన పోలీసు సిబ్బందిని నియమించాల్సిన అవసరం ఉందని సుప్రీం కోర్టు పేర్కొంది.

48 గంటల్లో క్లెయిమ్స్ ట్రిబ్యునల్‌కు సమర్పించాలి

"బహిరంగ ప్రదేశంలో మోటారు వాహనం రోడ్డు ప్రమాదం గురించి సమాచారం అందుకున్నప్పుడు, సంబంధిత స్టేషన్ హౌస్ ఆఫీసర్ (ఎస్‌హెచ్‌ఒ) మోటారు వాహన సవరణ చట్టంలోని సెక్షన్ 159 ప్రకారం చర్యలు తీసుకోవాలి. ఎఫ్ఐఆర్ నమోదు చేసిన తరువాత, దర్యాప్తు అధికారి ఎఫ్ఐఆర్‌ను 48 గంటల్లోగా క్లెయిమ్స్ ట్రిబ్యునల్‌కు సమర్పించాలి. మధ్యంతర ప్రమాద నివేదిక, వివరణాత్మక ప్రమాద నివేదిక కూడా నిర్ణీత గడువులోపు పోలీసులు మూడు నెలల్లోగా క్లెయిమ్స్ ట్రిబ్యునల్‌కు దాఖలు చేయాలి" అని తెలిపింది.

అన్ని పత్రాలు స్థానిక భాషలోనే ఉండాలి

"రిజిస్ట్రేషన్ అధికారి వాహనం రిజిస్ట్రేషన్, డ్రైవింగ్ లైసెన్స్, వాహనం ఫిట్‌నెస్, పర్మిట్ ఇలా ఇతర అనుబంధ అంశాలను ధృవీకరించాలి. క్లెయిమ్స్ ట్రిబ్యునల్ ముందు పోలీసు అధికారి సమన్వయంతో నివేదికను సమర్పించాలి. నిబంధనలలో పేర్కొన్న ఫ్లోచార్ట్, అన్ని ఇతర పత్రాలు స్థానిక భాష, లేదా ఆంగ్ల భాషలో ఉండాలి. విచారణ అధికారి (ఐఒ) పాత్ర చాలా ముఖ్యమైనదని గమనించి, మోటారు వాహనాల సవరణ నిబంధనలను అనుసరిస్తూ తీసుకున్న చర్యలకు సంబంధించి సమాచారాన్ని బాధితుడు లేదా చట్టపరమైన ప్రతినిధి, డ్రైవర్, యజమాని, బీమా కంపెనీలు, ఇతర వాటాదారులకు తెలియజేయాలి. సాక్షులను ట్రిబ్యునల్ ముందు హాజరుపరిచేందుకు చర్యలు తీసుకోవాలి" అని పేర్కొంది.

ఉమ్మడి వెబ్ పోర్టల్‌ను అభివృద్ధి చేయాలి

"ఒకవేళ, క్లెయిమ్‌దారు లేదా మరణించిన వ్యక్తి, చట్టపరమైన ప్రతినిధి వేర్వేరు హైకోర్టుల ప్రాదేశిక పరిధిలో వేర్వేరు క్లెయిమ్ పిటిషన్‌ను దాఖలు చేసినట్లయితే, క్లెయిమ్‌దారు, చట్టపరమైన ప్రతినిధి దాఖలు చేసిన మొదటి క్లెయిమ్ పిటిషన్‌ను కొనసాగించాలి. తదుపరి దావా పిటిషన్ బదిలీ చేయబడుతుంది. మొదటి దావా పిటిషన్ దాఖలు చేయబడిన, పెండింగ్‌లో ఉన్న క్లెయిమ్స్ ట్రిబ్యునల్‌కు బదిలీ చేస్తారు" అని తెలిపింది.

"వివిధ హైకోర్టుల ప్రాదేశిక అధికార పరిధిలో దాఖలు చేసినప్పటికీ, ఇతర క్లెయిమ్ పిటిషన్‌ను బదిలీ చేయాలని కోరుతూ క్లెయిమ్‌దారు ఈ కోర్టు ముందు దరఖాస్తు చేయవలసిన అవసరం లేదు" అని పేర్కొంది. ప్రజలకు ఎంవి చట్టం, నిబంధనలను ఏదైనా సాంకేతిక ఏజెన్సీ సమన్వయంతో అమలు చేయడానికి, వాటాదారులతో సమన్వయం చేయడానికి, సులభతరం చేయడానికి ఉమ్మడి వెబ్ పోర్టల్ (ప్లాట్‌ఫారమ్)ను అభివృద్ధి చేయడానికి తగిన చర్యలు తీసుకోవాలని సుప్రీం కోర్టు అన్ని రాష్ట్రాల అధికారులను ఆదేశించింది.

బీమా కంపెనీ బాధ్యత విస్మరిస్తే ఖర్చులు భరించాల్సి ఉంటుంది

"క్లెయిమ్ ట్రిబ్యునల్స్‌కు పోలీస్ స్టేషన్‌లను జతచేసి డిస్ట్రిబ్యూషన్ మెమోలు అప్పటికే జారీ చేయకపోతే, అప్పటికప్పుడు హైకోర్టుల రిజిస్ట్రార్ జనరల్ జారీ చేస్తారు. క్లెయిమ్ ట్రిబ్యునల్‌లు న్యాయమైన, సహేతుకమైన నష్ట పరిహారాన్ని అందించాలనే ఉద్దేశ్యంతో బీమా కంపెనీ నియమించిన అధికారి ఆఫర్‌ను తనిఖీ చేయాలి. సంతృప్తి నమోదు చేసిన తరువాత, హక్కుదారు సమ్మతికి లోబడి ఎంవి చట్టంలోని సెక్షన్ 149 (2) కింద సెటిల్‌మెంట్ రికార్డ్ చేయాలి. హక్కుదారు దానిని అంగీకరించడానికి సిద్ధంగా లేకుంటే, విచారణ కోసం ఒక తేదిని నిర్ణయించాలి.

మెరుగుదల కోరే పత్రాలు, ఇతర సాక్ష్యాలను సమర్పించడానికి అనుమతి ఇవ్వాలి. ఇన్సూరెన్స్ కంపెనీ బాధ్యతను విస్మరిస్తే, క్లెయిమ్స్ ట్రిబ్యునల్ స్థానిక కమిషనర్‌తో సాక్ష్యాలను నమోదు చేస్తుంది. అటువంటి లోకల్ కమిషనర్ రుసుము, ఖర్చులను బీమా కంపెనీ భరించాలి" అని స్పష్టం చేసింది.

వాటాదారులందరికీ అవగాహన కల్పించాలి

"ఎంవి చట్టంలోని సెక్షన్ 149 ఆదేశాన్ని అనుసరించడానికి తగిన ఆదేశాలు జారీ చేయాలని జనరల్ ఇన్సూరెన్స్ కౌన్సిల్, అన్ని బీమా కంపెనీలను కోర్టు ఆదేశించింది. రూల్ 24లో నిర్దేశించిన నోడల్ అధికారి, రూల్ 23లో నిర్దేశించిన డిజిగ్నేటెడ్ అధికారి నియామకాన్ని వెంటనే చేయాలి. ఎంవి చట్టంలోని సెక్షన్ 164, 166 ప్రకారం హక్కుదారు కోర్టును ఆశ్రయిస్తే, క్లెయిమ్ పిటిషన్‌లో ప్రతివాదులుగా బీమా కంపెనీ నోడల్ అధికారి, నియమించబడిన అధికారిని చేర్చాల్సి ఉంటుంది. అక్కడ పోలీస్ స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ నమోదు చేయాలి" అని సూచించింది. ఎంవి చట్టంలోని 11, 12 అధ్యాయాలు, ఎంవి చట్టం 65 సవరణ నియమాల ప్రకారం వాటాదారులందరికీ వీలైనంత త్వరగా అవగాహన కల్పించాలని హైకోర్టుల రిజిస్ట్రార్ జనరల్, స్టేట్స్ లీగల్ సర్వీసెస్ అథారిటీ, స్టేట్ జ్యుడీషియల్ అకాడమీలను కోర్టు కోరింది.

తుపాను బాధిత రైతన్నకు ఊరటేదీ?

తడిసిన ధాన్యం కొనుగోలుకు నిబంధనల సడలింపు నిల్

క్వింటాలుకు రూ.125 నుంచి రూ.224 వరకూ నష్టపోతున్న రైతులు

ప్రజాశక్తి- కృష్ణా ప్రతినిధి

ప్రకృతి వైపరీత్యాలతోపాటు ప్రభుత్వాలు అనుసరిస్తోన్న విధానాలు రైతన్నల నడ్డి విరుస్తున్నాయి. తడిసిన ధాన్యం సేకరణలో ప్రభుత్వం నిబంధనలను సడలించకపోవడంతో తుపాను బాధిత రైతులు నష్టపోతున్నారు. మద్దతు ధరలో క్వింటాలుకు రూ.125 నుంచి రూ.224 వరకు కోల్పోతున్నారు. కృష్ణా జిల్లాలో 3.91 లక్షల ఎకరాల్లో వరి సాగైంది. 5.50 లక్షల టన్నుల ధాన్యం దిగుబడులు వస్తాయని వ్యవసాయ శాఖ అంచనా వేసింది. మాండస్ తుపాను కారణంగా 1.50 లక్షల టన్నుల ధాన్యం తడిసిపోవడంతో నాణ్యత దెబ్బతిందని జిల్లా అధికారులు ప్రభుత్వానికి నివేదిక పంపారు. రంగు మారిన, మొలకెత్తిన, పురుగుతిన్న ధాన్యపు గింజలు ఐదు శాతం, నూకలు (బ్రోకెన్ రైస్) మూడు శాతం, తేమ 17 శాతం కలిగి ఉన్న కామన్ వెరైటీకి క్వింటాలుకు రూ.2,040, గ్రేడ్ 'ఎ' రకానికి రూ.2060 చొప్పున ప్రభుత్వం మద్దతు ధర చెల్లించాలి. తడిసిన ధాన్యంలో రంగు మారిన గింజలు, నూకలు అయ్యే గింజల శాతం ఎక్కువగా ఉంటోంది.

ధాన్యం సేకరణలో రైతులకు ఊరట కలిగేలా ప్రభుత్వం నిబంధనలు సడలించి రైతులు పూర్తిగా నష్టపోకుండా జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంది. కానీ, తుపాను బాధిత రైతులకు ప్రభుత్వం ఎటువంటి ఊరట ఇవ్వలేదు. రంగు మారిన గింజలు, నూకలను లెక్కించి పాయింట్ల వారీగా ధరలో కోత పెట్టాలని నిర్ణయించింది. ఐదు శాతానికి మించి అదనంగా వచ్చే రంగు మారిన గింజలకు పాయింట్‌కు ఏడు రూపాయల చొప్పున ధర తగ్గించి మిల్లర్లు కొనుగోలు చేయాలని అధికారులు సూచిస్తున్నారు. వరి కుప్పల్లోకి నీరు చేరిన ధాన్యంలో 35 శాతం వరకూ రంగు మారిన గింజలుంటున్నాయి. ఇటువంటి ధాన్యానికి సగటున క్వింటాలుకు రూ.224 వరకు మద్దతు ధరలో కోత పెడుతున్నారు. పనలపై తడిసిన ధాన్యంలో ఎక్కువగా నూకలు వస్తున్నాయి. ఎఫ్‌సిఐ సేకరించే నాన్ సార్టెక్స్ రైస్‌లో 25 శాతం, రాష్ట్ర ప్రభుత్వం పంపిణీకి ఉపయోగించే సార్టెక్స్ రైస్‌లో 15 శాతం మాత్రమే నూకలను అనుమతిస్తున్నారు.

తడిసిన ధాన్యంలో 30 నుంచి 40 శాతం వరకు నూకలు వస్తున్నాయి. సార్టెక్స్ సేకరించే ధాన్యంలో క్వింటాలుకు రూ.75 నుంచి రూ.125 వరకు కోత పెడుతున్నారు. రంగుమారిన, తడిసిన ధాన్యం విషయంలో ప్రభుత్వం నిబంధనలు సడలించాలని రైతులు కోరుతున్నారు.

మిల్లర్ల మాయాజాలం

మచ్చు (శాంపిల్) పరీక్షించే యంత్రాల్లో కొందరు మిల్లర్లు మాయాజాలం ప్రదర్శిస్తున్నారు. నూక శాతం లెక్కించే యంత్రంలో పోసిన ధాన్యానికి 21 సెకన్ల నుంచి 30 సెకన్లలోపు ఒత్తిడి కలిగించాలి. రైతుల అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని 40 సెకన్లకుపైగా యంత్రంలో పోసిన ధాన్యంపై ఒత్తిడి కలిగించడంతో 20 శాతం రావాల్సిన నూకలు 40 శాతానికి పెరుగుతున్నాయి. దీంతో, 15కు మించి పెరిగిన ప్రతి ఒక్క శాతానికి మిల్లర్లు రూ.5 చొప్పున ధరలో కోత పెడుతున్నారు. తేమ శాతంలోనూ ఇదే తరహాలో రైతులను దోపిడీ చేస్తున్నారు.




కృష్ణా జిల్లా మొవ్వ మండలంలో మొలకలు వచ్చిన వరి ధాన్యం

వంద నిమిషాల్లో వంద గుణింతాలు

5న శ్రీచైతన్య స్కూల్ నిర్వహణ

ప్రజాశక్తి – హైదరాబాద్



శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులు జనవరి 5వ తేదిన 1 నుంచి 100 గుణింతాల వరకు చూడకుండా చెప్పడం ద్వారా నూతన ప్రపంచ రికార్డును నెలకొల్పడానికి సిద్ధం అవుతున్నారని శ్రీ చైతన్య స్కూల్ అకడమిక్ డైరెక్టర్ సీమ తెలిపారు. శుక్రవారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. 10 రాష్ట్రాల్లో వెయ్యి మంది విద్యార్థులు ఇందులో పాల్గొంటున్నారని తెలిపారు. విద్యార్థుల వయసు కూడా 2.5 నుంచి 7 సంవత్సరాలలోపు వారేనని తెలిపారు. వంద రోజుల శిక్షణతోనే వంద మ్యాథ్స్ టేబుల్స్‌ను, వంద నిమిషాల్లో అప్పజెప్పేలా ఈ రికార్డ్ ఉంటుందన్నారు. దీనిని వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లండన్ వారు పర్యవేక్షిస్తారని తెలిపారు. దీన్ని రికార్డ్ చేసే అనంతరం సర్టిఫికెట్లను ప్రదానం చేస్తారన్నారు. ప్రీ ప్రైమరీ, ప్రైమరీ స్థాయిలోనే చిన్నారుల నైపుణ్యాన్ని వెలికితీయడానికి ఇది దోహదం చేయనుందన్నారు. ఇప్పటికే తమ విద్యార్థులు అనేక పరీక్షల్లో రికార్డులను నమోదు చేశారని గుర్తు చేశారు.

పారిశ్రామిక ప్రగతికి చిరునామా ఎపి

రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్

ప్రజాశక్తి – ఎంవిపి.కాలనీ (విశాఖపట్నం)



రాష్ట్రంలో గత ప్రభుత్వాలేవీ పట్టించుకోని పారిశ్రామిక రంగానికి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఊతమిచ్చిందని, తద్వారా పారిశ్రామిక ప్రగతికి ఎపి చిరునామాగా మారిందని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ అన్నారు. విశాఖలోని సర్క్యూట్ హౌస్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గడచిన మూడేళ్లలో రాష్ట్రంలో రూ.73 వేల కోట్ల పెట్టుబడులతో 21 భారీ, అతి భారీ పరిశ్రమలు తీసుకొచ్చామని, తద్వారా 60 వేల మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించామని తెలిపారు. నాలుగు వేల కోట్ల రూపాయల పెట్టుబడులతో రాష్ట్రంలో ఏర్పాటు చేయనున్న సోలార్ ప్యానల్స్ పరిశ్రమకు వచ్చే నెలలో శంకుస్థాపన చేస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పారిశ్రామిక రంగానికి ఇస్తున్న ప్రోత్సాహకాలను చూసి అనేకమంది పారిశ్రామికవేత్తలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వస్తున్నారని, భారీ పరిశ్రమలు, ఐటి, హ్యాండ్లూమ్స్, గ్రీన్ ఎనర్జీ రంగాలలో పెట్టుబడులు పెట్టడానికి ఆసక్తి చూపుతున్నారని తెలిపారు. ఆదిత్య బిర్లా, లక్ష్మీ మిట్టల్ వంటి పారిశ్రామిక దిగ్గజాలు రాష్ట్రంలో పెట్టుబడుల కోసం ఎదురుచూస్తున్నారని వెల్లడించారు. వచ్చే ఏడాది మార్చి 3, 4 తేదీలలో విశాఖలో నిర్వహించనున్న గ్లోబల్ ఇన్వెస్టమెంట్ సదస్సుకు ప్రపంచ దేశాల నుంచి పారిశ్రామికవేత్తలను ఆహ్వానించనున్నామని తెలిపారు. త్వరలో 11 వేల ఎకరాలలో రూ.8500 కోట్ల పెట్టుబడులతో కడప స్టీల్‌ప్లాంట్ మొదటి దశ నిర్మాణం ప్రారంభమవుతుందని వెల్లడించారు. కొప్పర్తి, తిరుపతి, నెల్లూరుల్లో ఎలక్ట్రానిక్ మ్యానుఫ్యాక్చరింగ్ హబ్ ఏర్పాటు చేయనున్నామని తెలియజేశారు. లాజిస్టిక్స్, టెక్స్‌టైల్స్ ఎగుమతులకు సంబంధించిన మరొక పాలసీని తీసుకురానున్నామన్నారు. 2022–23 ఆర్థిక సంవత్సరంలో టైలర్ మేడ్ పాలసీ కింద రూ.15 వేల కోట్ల విలువైన ప్రాజెక్టులను తీసుకువస్తున్నామని, తద్వారా 12 వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని తెలిపారు.

తైవాన్‌కు మరిన్ని ఆయుధాలు : అమెరికా



వాషింగ్టన్ : తైవాన్‌కు తాజాగా ఆయుధాల అమ్మకాల ఒప్పందానికి అమెరికా విదేశాంగ శాఖ ఆమోద ముద్ర వేసింది. ఈ ఒప్పందం కింద 18 కోట్ల డాలర్ల విలువ చేసే ట్యాంక్ విధ్వంసక వ్యవస్థలను తైవాన్‌కు విక్రయించనున్నారు. తైవాన్‌కు వోల్కనో ట్యాంక్ విధ్వంసక వ్యవస్థలు, కార్గో ట్రక్కులు, మందుగుండు, ఇతర మౌలిక వసతుల సదుపాయాలకు సంబంధించిన ప్యాకేజీలు, సంబంధిత సేవలు తైవాన్‌కు అందుతాయని పెంటగన్ ఒక ప్రకటనలో పేర్కొంది. విశ్వసనీయమైన రక్షణ సామర్థ్యాలను కొనసాగించేందుకు గానూ తైవాన్ తన సాయుధ బలగాలను ఆధునీకరించే చర్యలు చేపడుతోంది. అందులో భాగంగా తైవాన్‌కు అమెరికా సాయం అందిస్తోందని, ఈ ప్రతిపాదిత విక్రయాలతో అమెరికా జాతీయ, ఆర్థిక, భద్రతా ప్రయోజనాలు నెరవేరుతాయని ఆ ప్రకటన పేర్కొంది. తైవాన్‌కు ఈ ఆయుధ వ్యవస్థలు అందినందువల్ల ఈ ప్రాంతంలో మౌలిక సైనిక సమతుల్యత మారబోదని అమెరికా వ్యాఖ్యానించింది. ప్రస్తుతం, భవిష్యత్తులోనూ తలెత్తే ముప్పులను ఎదుర్కొనేందుకే ఈ అమ్మకాలంటూ పేర్కొంది. అయితే ఇవన్నీ రెచ్చగొట్టే చర్యలంటూ, బీజింగ్ ఈ తాజా ఆయుధ ఒప్పందాన్ని తీవ్రంగా ఖండించింది.

కరోనా మృతుల కుటుంబాలకు న్యాయం చేయండి

ఎపియుడబ్ల్యుజె, ఇఎంజెఎ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

కరోనాతో మరణించిన జర్నలిస్టు కుటుంబాలకు న్యాయం చేయాలని ఎపియుడబ్ల్యుజె, ఎపిఇఎంజెఎ నేతలు కోరారు. బాధితుల కుటుంబ సభ్యులతో కలిసి ఇరు సంఘాల నాయకులు సమాచార శాఖ కమిషనర్ కార్యాలయంలో ఆ శాఖ జాయింట్ డైరెక్టర్ కస్తూరికి శుక్రవారం వినతిపత్రం అందజేశారు. కరోనాతో మృతిచెందిన జరల్నిస్టుల కుటుంబాలకు రూ.5లక్షల చొప్పున ఆర్థిక సహాయం చేస్తామని గతేడాది రాష్ట్రప్రభుత్వం జివో 154 విడుదల చేసినా, ఇప్పటికీ అమలు కాలేదని పేర్కొన్నారు. జిఒ అమలు కోసం బాధితులు ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించగా, తక్షణమే చెల్లింపులు జరపాలని న్యాయస్థానం ఆదేశించిందని వివరించారు. న్యాయస్థానం ఆదేశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని జెడి కస్తూరి నాయకులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎపి ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర అధ్యక్షులు యేచూరి శివ, ఐజెయు సభ్యులు ఒ మార్కండేయులు, నాయకులు సునీల్, సందీప్ తదితరులు ఉన్నారు.

పాఠశాలల పేర్లలో కులం పదాల తొలగింపు

- పంజాబ్ ప్రభుత్వ నిర్ణయం

చంఢీగఢ్ : కులం, కమ్యూనిటీకి సంబంధించిన పేర్లు ఉన్న 56 ప్రభుత్వ పాఠశాలలకు పేర్లు మార్చాలని పంజాబ్ ప్రభుత్వం నిర్ణయించింది. నిర్దిష్ట కులం లేదా కమ్యూనిటీ పేరు లేదా అభ్యంతరకరమైన పదాలు కలిగి ఉన్న పాఠశాలల జాబితాను సమర్పించాల్సిందిగా గత నెల రాష్ట్ర విద్యాశాఖను పంజాబ్ విద్యాశాఖ మంత్రి హర్జోత్ సింగ్ బైన్స్ ఆదేశించారు.

తృణమూల్ నేత గోఖలే మళ్లీ అరెస్టు

అహ్మదాబాద్ : తృణమూల్ కాంగ్రెస్ అధికార ప్రతినిధి సాకేత్ గోఖలేను గుజరాత్ పోలీసులు మళ్ళీ అరెస్టు చేశారు. క్రౌడ్ ఫండింగ్ ద్వారా వసూలు చేసిన మొత్తాలను దుర్వినియోగం చేసిన కేసులో గురువారం సాయంత్రం ఆయనను అహ్మదాబాద్ సైబర్ క్రైం బ్రాంచ్ అధికారులు అరెస్టు చేశారని సీనియర్ అధికారి వెల్లడించారు. ఈ నెల్లోనే గుజరాత్ పోలీసులు గోఖలేను అరెస్టు చేయడం ఇది మూడోసారి. మోర్బీలో వంతెన కూలిన ఘటన నేపథ్యంలో ప్రధాని మోడీ మోర్బీలో పర్యటించారు. ఈ పర్యటనకు అయిన ఖర్చుకు సంబంధించి తప్పుడు వార్తలు ప్రచారం చేస్తున్నారంటూ ఈ నెల 6వ తేదిన ఆయనను మొదటిసారిగా అరెస్టు చేశారు. మోడీ పర్యటనకు రూ.30కోట్లు ఖర్చయిందంటూ ఆర్‌టిఐ ద్వారా తనకు సమాచారం అందందని గోఖలే డిసెంబరు 1న ఒక వార్తా క్లిప్పింగ్‌ను పంచుకున్నాడు. ఆ కేసులో బెయిల్ వచ్చిన వెంటనే తిరిగి డిసెంబరు 8న మోర్బీ పోలీసులు మళ్ళీ అరెస్టు చేయగా మరుసటి రోజు బెయిల్‌పై విడుదలయ్యారు.

బీహార్ బిజెపి ఉపాధ్యక్షులు రజీబ్ రాజీనామా

పాట్నా : బీహార్‌లో బిజెపికి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రజీబ్ రంజన్ శుక్రవారం రాజీనామా చేశారు. దళితులు, ఇతర అణగారిన ప్రజలను వ్యతిరేకించేవారే ఇప్పుడు పార్టీలో బలంగా మారారని ఆయన విమర్శించారు. నైతిక విలువల నుండి బిజెపి రాష్ట్ర శాఖ పక్కకు మళ్ళుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అందువల్లే భారమైన హృదయంతో పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి, ఇతర పదవులకు రాజీనామా చేసినట్లు చెప్పారు. ఈ మేరకు ఆయన రాష్ట్ర బిజెపి రాష్ట్ర అధ్యక్షులు సంజయ్ జైస్వాల్‌కు లేఖ రాశారు. పాట్నా మినహా రాష్ట్రంలో ఎక్కడా బిజెపి క్రియాశీలకంగా లేదని కూడా ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇదిలావుండగా, రంజన్ త్వరలోనే జెడి(యు)లో చేరనున్నట్లు తెలుస్తోంది. 2010లో నలంద జిల్లాలోని ఇస్లాంపూర్ నుండి జెడియు ఎంఎల్‌ఎగా రంజన్ వున్నారు. ఆ తర్వాత పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారంటూ 2014లో సస్పెండ్‌కు గురయ్యారు. దాంతో 2015 ఆగస్టులో ఆయన బిజెపిలో చేరారు.

సంక్రాంతికి 16 ప్రత్యేక రైళ్లు

- దక్షిణ మధ్య రైల్వే

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

సంక్రాంతి పండుగ నేపథ్యంలో తెలంగాణాలో వికారాబాద్, హైదరాబాద్ నుంచి ఆంధ్రప్రదేశ్‌లో వేర్వేరు స్టేషన్లకు 16 ప్రత్యేక రైళ్లను నడపనున్నట్లు దక్షిణ మధ్య రైల్వే సిపిఆర్ఓ రాకేష్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ప్రకటన విడుదల చేశారు. జనవరి ఏడో తేదీ నుండి 18వ తేదీ వరకూ ఈ రైళ్ల నడవనున్నట్లు పేర్కొన్నారు.

తేదీ	నుండి	వరకు
7	తిరుపతి	వికారాబాద్
8	వికారాబాద్	కాకినాడటౌన్
9	కాకినాడటౌన్	కాచిగూడ
10	కాచిగూడ	తిరుపతి
11	తిరుపతి	వికారాబాద్
12	వికారాబాద్ నరసాపూర్	హైదరాబాద్ తిరుపతి
13	తిరుపతి	హైదరాబాద్
14	కాచిగూడ తిరుపతి	హైదరాబాద్ నరసాపూర్
15	నరసాపూర్ హైదరాబాద్	తిరుపతి వికారాబాద్
16	వికారాబాద్	నరసాపూర్
17	నరసాపూర్	కాచిగూడ
18	కాచిగూడ	తిరుపతి

కేంద్రం సెస్ బాదుడు

- మూడేళ్లలో రెట్టింపైన వసూళ్లు
- కరోనాలోనూ ఖజానా గలగల
- రాష్ట్రాలకు మొండిచేయి



న్యూఢిల్లీ : సెస్ పేరుతో ప్రజల నుంచి పన్నుల రూపంలో గణనీయంగా ఆదాయం పెంచుకుంటున్న కేంద్రం రాష్ట్రాలకు మొండిచేయి చూపుతోంది. తాజాగా ఈ విషయం మరోసారి స్పష్టమైంది. స్థూల పన్ను రెవెన్యూలో కేంద్ర ప్రభుత్వం సెస్ వాటాలు పెరిగాయి. 2019-20, 2020-21 మధ్య వార్షిక స్థూల పన్ను ఆదాయంలో కేంద్ర సెస్, సర్‌ఛార్జ్‌ల వాటా 10 శాతం పెరిగిందని వెల్లడించింది. చాలా వరకు సెస్, సర్‌చార్జి మొత్తం రాష్ట్రాలతో పంచుకోనందున ఇది చాలా పెరిగింది. ఎంపి జాన్ బ్రిట్టాస్ రాజ్యసభలో అడిగిన ఓ ప్రశ్నకు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సమాధానం ఇచ్చారు. ఆ వివరాల ప్రకారం.. 2019-20లో సెస్‌లు, సర్‌చార్జీల వాటా 20.10 కోట్ల స్థూల పన్ను ఆదాయంలో 18.2 శాతంగా ఉంది. 2020-21లో కరోనా తాండవం చేస్తున్న కాలంలోనూ ఇది 20.27 శాతంగా ఉండగా.. 2021-22లో 28.1 శాతానికి పెరిగింది.

స్థూలంగా మూడు ఆర్థిక సంవత్సరాల్లో 2019-20, 2020-21, 2021-22లో సెస్సులు, సర్‌ఛార్జ్‌లు వరుసగా రూ.3.65 లక్షల కోట్లు, రూ.5.09 లక్షల కోట్లు, రూ.7.07 లక్షల కోట్లుగా నమోదయ్యాయి. అంటే మూడేళ్లలో సెస్సు వసూళ్ల రాబడి రూ.3.42 లక్షల కోట్లు లేదా 93.7 శాతం పెరిగింది. సెస్‌లు, అదనపు సాధారణ పన్నుల వంటివి పన్ను చెల్లింపుదారులపై అదనపు భారాన్ని పెంచుతాయి. ఆరోగ్యం, విద్యా, పెట్రోల్, డీజిల్, రహదారులు, మౌలిక సదుపాయాలు, ముడి చమురు, ఎగుమతులు, దిగుమతులు తదితర వాటిపై కేంద్రం సెస్సులను వసూలు చేస్తోంది. దాదాపుగా అన్ని రంగాలపై ఏదో ఓ పేరుతో సెస్, సర్‌ఛార్జీల వసూళ్లను సాగిస్తోంది.

భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 270 ప్రకారం.. జాబితాలో సూచించబడిన అన్ని పన్నులు, సుంకాలను కేంద్రం విధించడంతో పాటు వసూలు చేస్తుంది. నిర్దిష్ట సుంకాలు, పన్నులు, సర్‌ఛార్జ్ మినహా మిగితావి మాత్రమే రాష్ట్రాలకు పంపిణీ చేయబడుతాయి. చాలా వరకు సెస్, సర్‌ఛార్జ్ లాంటి వాటిలో రాష్ట్రాలకు ఏమీ దక్కదు. ఫలితంగా కేంద్రం మొత్తం ఆదాయం పెరిగినా.. రాష్ట్రాలకు సెస్‌ల వల్ల ఎలాంటి ప్రయోజనం ఉండదు. అదనపు ఆదాయాన్ని రాబట్టుకోవడానికి తరుచుగా కేంద్రం దొడ్డిదారిన సెస్‌లను పెంచుతుంది. సెస్, సర్‌ఛార్జీలపై ప్రీ-బడ్జెట్ సమావేశంలో ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌తో పలు రాష్ట్రాలు ఆందోళన వ్యక్తం చేశాయి. ఈ సమావేశంలో సెస్‌లను ప్రాథమిక పన్ను రేట్లలో విలీనం చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని రాష్ట్రాలు కోరాయి. తద్వారా రాష్ట్రాలు అధికార మార్పిడిలో తమ వాటాను పొందుతాయని స్పష్టం చేశాయి. రాష్ట్రాలకు వాటాలను నిరాకరించడానికి కేంద్రం సెస్, సర్‌ఛార్జీలను పెంచుతుందని పశ్చిమ బెంగాల్ మాజీ ఆర్థిక మంత్రి అమిత్ మిత్రా సహా పలువురు నిపుణులు బహిరంగంగా విమర్శించారు. ఈ వాటాల మొత్తం సమస్యపై స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉందని పబ్లిక్ ఫైనాన్స్ నిపుణులు చెబుతున్నారు.

మరోసారి కార్పొరేట్ విరాళాల్లో బిజెపికే అధికం

న్యూఢిల్లీ : కార్పొరేట్ విరాళాల్లో బిజెపి మరోసారి మొదటి స్థానంలో నిలిచింది. కార్పొరేట్ సంస్థలు బిజెపిపై విరాళాల వర్షం కురిపించినట్లు అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రీఫార్మ్స్ (ఎడిఆర్) పరిశీలనలో వెల్లడైంది. 2021-22 సంవత్సరంలో ఎలక్టోరల్ ట్రస్ట్స్ ద్వారా బిజెపికి 72 శాతం కంటే ఎక్కువ చందాలు వచ్చినట్లు ఎడిఆర్ నివేదిక తెలిపింది. ఎడిఆర్ ప్రతి ఏడాది ఎలక్టోరల్ ట్రస్ట్స్ నుండి వచ్చే విరాళాలపై వార్షిక నివేదికను ప్రచురిస్తుంది. భారత రాష్ట్రసమితి (బిఆర్‌ఎస్), సమాజ్ వాది పార్టీ, ఆప్, మరియు వైఎస్‌ఆర్ కాంగ్రెస్ (వైసిపి)తో పోల్చితే కాంగ్రెస్‌కు తక్కువ విరాళాలు రావడం విశేషం. ఎలక్టోరల్ ట్రస్ట్ నుండి 2021-22లో కాంగ్రెస్ కంటే బిజెపికి 19 రెట్లు ఎక్కువ విరాళాలు అందాయని ఎడిఆర్ విశ్లేషణలో తేలింది. బిజెపికి వచ్చిన మొత్తం విరాళాలు మిగతా తొమ్మిది పార్టీలకు వచ్చిన దానికంటే 2.5 రెట్లు ఎక్కువ. ఎడిఆర్ ప్రకారం... ఎలక్టోరల్ ట్రస్ట్‌ల నుండి కాంగ్రెస్‌కు రూ.18.44 కోట్లు, టిఆర్‌ఎస్‌కు రూ.40 కోట్లు, సమాజ్‌వాది పార్టీకి రూ.27 కోట్లు, ఆప్ రూ.21.12 కోట్లు, వైఎస్‌ఆర్ కాంగ్రెస్‌కు రూ.20 కోట్లు వచ్చాయి. ఎలక్టోరల్ ట్రస్ట్ ద్వారా ఎస్‌ఎడి రూ.7 కోట్లు, పంజాబ్‌లో కాంగ్రెస్ పార్టీకి రూ. కోటి, గోవా ఫార్వర్డ్ పార్టీ, డిఎంకె రూ. 50 లక్షలు అందుకున్నట్లు నివేదిక పేర్కొంది.కార్పొరేట్లు, వివిధ వ్యక్తులు నుండి ఎలక్టోరల్ ట్రస్ట్‌కు మొత్తం రూ. 487.09 కోట్లు పొందాయని, వివిధ రాజకీయ పార్టీలకు 487.06 కోట్లు (99.99శాతం) పంపిణీ చేశాయని ఎడిఆర్ పేర్కొంది. 2020-21తో పోలిస్తే బిజెపికి విరాళాలు ఇచ్చే కార్పొరేట్ సంస్థల వాటా దాదాపు పది శాతం తగ్గినప్పటికీ.. నగదు మాత్రం దాదాపు రూ. 130 కోట్లకు పెరిగింది. ఎడిఆర్ గత ఏడాది విశ్లేషణ ప్రకారం.. ఎన్నికల ట్రస్టుల ఉండి అన్ని రాజకీయ పార్టీలు అందుకున్న మొత్తం విరాళాలలో బిజెపికి రూ. 212.05 కోట్లు (82.05 శాతం) అందాయి.

రూపాయి కకావికలం

- **2021లో డాలర్‌తో రూపాయి మారకం రూ.74.33**
- **2022లో 82.72..ఒక్క ఏడాదిలో 11.3శాతం పతనం**
- **2013 తర్వాత అత్యంత కనిష్టస్థాయికి భారతీయ కరెన్సీ**

న్యూఢిల్లీ : భారతీయ కరెన్సీ రూపాయి..ఈ ఏడాది దారుణంగా పతనమైంది. ఆసియాలోనే అత్యంత ఎక్కువగా పతనమైన కరెన్సీగా రికార్డుల్లో నిలిచింది. 2021 ఏడాది ముగింపులో డాలర్‌తో రూపాయి మారకం విలువ రూ.74.33 కాగా, డిసెంబర్ 2022 ముగింపు నాటికి రూ.82.72 వద్దకు చేరుకుంది. 2013 తర్వాత ఎన్నడూ ఈ స్థాయిలో రూపాయి మారకం విలువ పడిపోలేదు. ఈ ఏడాది రూపాయి మారకం విలువ 11.3శాతం పతనమైంది. ద్రవ్యోల్బణాన్ని నియంత్రించేందుకు అమెరికా ఫెడరల్ రిజర్వ్ (కేంద్ర బ్యాంక్) చేపట్టిన చర్యలు రూపాయి పతనానికి కారణమైంది. అక్కడ వడ్డీ రెట్లు పెంచడంతో భారత్‌లో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు తరలిపోయాయి. ఇవన్నీ డాలర్లలో రూపంలో ఉంటాయి కాబట్టి, వెంటనే రూపాయి మారకాన్ని ప్రభావితం చేసింది.

ఆసియాలో థాయ్ బట్, మలేసియా రింగిట్, దక్షిణ కొరియా వాన్, ఫిలిప్పైన్స్ పెసో, ఇండోనేషియా రూపయ్యా, చైనా యువాన్ కరెన్సీ ఈ ఏడాది తీవ్రంగా ప్రభావితమయ్యాయి. వీటన్నింటికంటే ఎక్కువగా భారతీయ రూపాయి దెబ్బతిన్నది. దీనికితోడు అంతర్జాతీయంగా చమురు ధరలు పెరగటమూ రూపాయిని తీవ్రంగా దెబ్బకొట్టింది. ఈ ఏడాది సెప్టెంబర్‌లో భారత్ కరెంట్ ఖాతా లోటు రికార్డు స్థాయిలో పెరిగింది. "అమెరికా వడ్డీ రెట్లు అధిక స్థాయిలో ఉండే అవకాశముంది. అభివృద్ధి చెందిన దేశాల ఆర్థిక వ్యవస్థల మందగమనం దీర్ఘకాలిక మాంద్యంగా మారితే, భారతదేశ ఎగుమతులు తీవ్రంగా దెబ్బతింటాయి. 2023లో రూపాయికి ఎదురయ్యే రెండు కీలక ప్రమాదాలు" అని ఐసీఐసీఐ సెక్యూరిటీస్‌కు చెందిన రీసర్చ్ హెడ్ రాజ్‌దీపక్ సింగ్ చెప్పారు. 2023లోనూ ప్రపంచాన్ని అనిశ్చిత పరిస్థితులు వెంటాడే అవకాశముందని ఆర్థిక నిపుణులు అంచనావేస్తున్నారు. పలు దేశాలు కఠినమైన ద్రవ్య విధానాలు, ఆర్థిక మాంద్యం, భౌగోళిక రాజకీయ సంఘర్షణల కారణంగా షేర్ మార్కెట్ దిశను అంచనావేయటం క్లిష్టతరమైందని చెబుతున్నారు.

గుజరాత్‌లో ఘోరాలెన్నో...

ప్రతినెలా సగటున 45 లైంగికదాడులు

- **2018-21మధ్య 2,159 మంది మహిళలపై అఘాయిత్యాలు**
- **కేంద్ర హోంశాఖ నివేదికలో వెల్లడి**



న్యూఢిల్లీ : 'గుజరాత్ మోడల్' అంటూ అక్కడి పాలకులు చేసే హడావిడి అంతా ప్రచారపు ఆర్భాటమేనని తేలిపోయింది. ఈ రాష్ట్రంలో మహిళల భద్రత అత్యంత ఆందోళనకర స్థాయిలో ఉందని కేంద్ర హోంశాఖ నివేదిక స్వయంగా పేర్కొంది. గుజరాత్‌లో ప్రతినెలా సగటున 45 లైంగికదాడి ఘటనలు చోటుచేసుకున్నాయని, 2018-21 మధ్యకాలంలో 2159 మంది మహిళలపై అఘాయిత్యాలు జరిగాయని లోక్‌సభలో హోంశాఖ నివేదిక విడుదల చేసింది. ఈ నివేదిక ప్రకారం గుజరాత్‌లో మహిళల భద్రత అత్యంత అధ్వాన్నంగా ఉందని తేటతెల్లమైంది. 'మహిళలకు అత్యంత సురక్షితమైన రాష్ట్రం గుజరాత్' అని బీజేపీ నాయకులు ఇటీవల అక్కడ జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ప్రచారం చేసిన కొద్ది రోజుల్లోనే, ఈ నివేదిక బయటకు రావటం గమనార్హం.

ఈ నివేదిక ప్రకారం, ఏటా ఆరుగురు మహిళలు యాసిడ్ దాడులకు గురవుతున్నారు. ఒక ఏడాదిలో 260 మంది మహిళలు హత్యకు గురయ్యారు. ప్రతిఏటా సగటున 550 లైంగికదాడి కేసులు నమోదయ్యాయి. అంతేగాక ప్రతిరోజూ మహిళలపై దాడులు సర్వసాధారణంగా మారాయి. నాలుగేండ్లలో దాదాపు 3762 మంది మహిళలపై దాడులు జరిగాయని, సగటున ప్రతినెలా 100 దాడులు నమోదయ్యాయని నివేదికలో తెలిపారు. 2018-21 మధ్య నాలుగేండ్లలో మొత్తం 22 యాసిడ్ దాడి ఘటనలు జరిగాయి. రాష్ట్రంలో ఇంత జరుగుతున్నా అక్కడి బీజేపీ నాయకులు, వాటిని తేలిగ్గా తీసుకుంటున్నారు.

సామూహిక లైంగిక దాడులు సైతం రాష్ట్రంలో విపరీతంగా పెరిగాయి. ఈ తరహా ఘటనలు 2018లో 8 జరగగా, 2021లో 17కు పెరిగాయి. నాలుగేండ్లలో మొత్తం 56 సామూహిక లైంగికదాడి ఘటనలు నమోద య్యాయి. మహిళల భద్రత అత్యంత దయనీయంగా తయారైనా బీజేపీ నాయకులు 'గుజరాత్ మహిళలకు సురక్షితంగా' చెప్పుకోవటంపై కాంగ్రెస్, ఆప్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వాస్తవ గణాంకాల్ని ఈ విధంగా ఉన్నాయని, నివేదికలోని ముఖ్యాంశాల్ని కాంగ్రెస్ అధికార ప్రతినిధి మనీశ్ మీడియాకు విడుదల చేశారు.

పాలకులకు పట్టింపు లేదు : కాంగ్రెస్

గుజరాత్ మహిళలకు సురక్షితమైన ప్రాంతంగా బీజేపీ తప్పుడు ప్రచారం చేస్తోంది. రాష్ట్రంలో హోంశాఖ అవినీతికి కేంద్రంగా మారింది. పోలీసులు, భద్రతా సిబ్బందిని ప్రతిపక్షాలపై నిఘా కార్యకలాపాలకు వినియోగించటం వల్లే ఇదంతా. మహిళల భద్రతపై పాలకులకు శ్రద్ధ లేదు..అనేందుకు తాజా గణాంకాలే నిదర్శనం. ఇకనైనా మేల్కొని చర్యలు చేపట్టకపోతే ఈ అంశంపై రాష్ట్రవ్యాప్త ఉద్యమం చేపడతాం.

మరో వందే భారత్ ఎక్స్‌ప్రెస్ ప్రారంభం

- 'జై శ్రీరామ్ నినాదాలు'పై మమత ఆగ్రహం
- వేదిక ఎక్కకుండా నిరసన

కోల్‌కతా : పశ్చిమ బెంగాల్‌లో బిజెపి నేతల తీరుతో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మమత బెనర్జీ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. హౌరా రైల్వే స్టేషన్‌లో వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌ను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వర్చువల్ పద్ధతిలో శుక్రవారం ప్రారంభించారు. అయితే ఈ కార్యక్రమంలో ప్రత్యక్షంగా పాల్గొనాల్సిన ఆయన తల్లి మరణంతో వర్చువల్‌గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా హౌరాలో నిర్వహించిన కార్యాక్రమ వేదికపై కేంద్ర రైల్వే మంత్రులు అశ్విని వైష్టవ్‌తో పాటు పలువురు కేంద్ర ప్రభుత్వ పెద్దలు పాల్గొన్నారు. గవర్నరు కూడా వేదికపై సివి ఆనంద్ కూడా ఆసీనులయ్యారు. అయితే ముఖ్యమంత్రి మమత బెనర్జీ వేదిక ఎక్కుతుండా బిజెపి నేతలు, కార్యకర్తలు 'జై శ్రీరామ్' అంటూ నినాదాలు చేశారు. ప్రజలందరికీ సంబంధించిన కార్యక్రమంలో మతతత్వ నినాదాలు ఏంటంటూ ఆమె అసహనం వ్యక్తం చేశారు. వేదిక ఎక్కకుండా ప్రేక్షకులు కూర్చున్న చోటే కూర్చుండిపోయారు. ఆమెను బుజ్జగించడానికి అశ్విని వైష్ణవ్, గవర్నర్ సి.వి.ఆనంద్ బోస్ ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. మొత్తంగా ఆ కార్యక్రమం నుండి వెళ్ళిపోవాలని కూడా తొలుత మమత భావించారు. 'జై శ్రీరామ్' నినాదాలపై గవర్నర్‌కి కూడా ఫిర్యాదు చేశారు. గతేడాది కూడా సుభాష్ చంద్ర బోస్ 125వ జయంతి సందర్భంగా కోల్‌కతాలో జరిగిన సభలో ఇదే నినాదాలతో ఆమె ఆ కార్యక్రమంలో మాట్లాడేందుకు తిరస్కరించారు. మమతను అవమానించేందుకే బిజెపి మద్దతుదారులు పదేపదే ఇలా చేస్తున్నారంటూ తృణమూల్ నేతలు పేర్కొన్నారు. హౌరా నుండి కొత్త జల్పాయ్‌గురిని కలిపే తొలి వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌ను శుక్రవారం ప్రధాని మోడీ వీడియో లింక్ ద్వారా ప్రారంభించారు. మోడీ వర్చువల్‌గా రైలును ప్రారంభించగానే మమత కాస్త కుదుటపడ్డారు. 'వ్యక్తిగత జీవితంలో సంభవించిన ఈ విషాదం సమయంలో మీకు బలం చేకూరాల'ని కోరుకుంటున్నట్లు అని మోడీని ఉద్దేశించి మమత పేర్కొన్నారు.

ఆంగ్ సాన్ సూకీకి అవినీతి కేసులో మరో ఏడేళ్లు జైలు శిక్ష

నెపిడా : మయన్మార్ నేత ఆంగ్ సాన్ సూకీకి అవినీతి కేసులో మరో ఏడేళ్లు జైలు శిక్ష విధిస్తూ శుక్రవారం మయన్మార్‌లోని కోర్టు తీర్పు వెలువరించింది. విశ్వసనీయ సమాచారం ప్రకారం..సూకీపై ఇప్పటివరకు బృహత్తరంగా సాగిన రహస్య విచారణలను ముగిస్తూ ఈ తీర్పు వెలువడింది. కాగా, సూకీపై జరుగుతున్న ఈ విచారణకు అంతర్జాతీయంగా తీవ్ర విమర్శలు ఎదురయ్యాయి. అవినీతి కేసులపై విచారణ అంతా మోసం, వట్టి మాయ అని సర్వత్రా ఖండించారు. 2021 ఫిబ్రవరిలో కుట్ర సందర్భంగా సూకీని అరెస్టు చేశారు. మయన్మార్ తాత్కాలిక ప్రభుత్వ నేతగా వున్న సమయంలో హెలికాప్టర్‌ను లీజుకు తీసుకుని ఉపయోగించడానికి సంబంధించిన నేరాల్లో ఆమెను దోషిగా నిర్ధారించినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి.

ఫ్యాషన్ డిజైనర్ వివియన్నే వెస్ట్‌వుడ్ కన్నుమూత

లండన్ : ప్రముఖ బ్రిటన్ ఫ్యాషన్ డిజైనర్ వివియెన్ వెస్ట్‌వుడ్ (81) గురువారం కన్నుమూశారు. ఈ సమాచారాన్ని ప్రముఖ ఫ్యాషన్ డిజైన్ కంపెనీ ఫ్యాషన్ హౌస్ వెల్లడించింది. 'ఆమె అద్భుతాన్ని జీవితాన్ని గడిపారు. గత 60 ఏళ్లలో ఫ్యాషన్‌లో ఆమె చేసిన ఆవిష్కరణలు ఎంతో ప్రభావం చూపాయి. ప్రపంచంలో మెరుగైన మార్పు కోసం వివియెన్ వంటి వ్యక్తులు అవసరం' అని ఫ్యాషన్ హౌస్ ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్టు చేసింది. అయితే ఆమె మృతికి గల కారణాలను ఫ్యాషన్ హౌస్ వెల్లడించలేదు. ఆమె మృతికి ఫ్యాషన్ ప్రముఖులు పలువురు సంతాపం తెలిపారు. ఫ్యాషన్‌లో లండన్‌ని ముందు వరుసలో నిలబెట్టేందుకు వివేయన్ కీలక పాత్ర పోషంచారు అని గుర్తుచేసుకుంటూ లండన్ మేయర్ సాదిక్ ఖాన్ ఆమె మృతికి సంతాపం వ్యక్తం చేశారు.



బ్రెజిల్ పర్యావరణ మంత్రిగా అమెజాన్ కార్యకర్త

- లూలా మంత్రివర్గంలో 11 మంది మహిళలు

రియో డీ జెనిరో : అమెజాన్ కార్యకర్త మరినా సిల్వాను పర్యావరణ మంత్రిగా నియమించనున్నట్లు బ్రెజిల్ అధ్యక్షుడుగా ఎన్నికైనా లూలా డసిల్వా గురువారం ప్రకటించారు. ఈ ప్రకటనతో కొత్త ప్రభుత్వం అక్రమంగా అడవుల నరికివేత కార్యక్రమాలపై అణచివేత చర్యలు చేపట్టడానికి ప్రాధాన్యతనివ్వనుందని అర్ధమవుతోంది. లూలా, మరినా సిల్వా ఇరువురూ ఇటీవల ఈజిప్ట్‌లో జరిగిన వాతావరణ సదస్సుకు హాజరయ్యారు. అమెజాన్‌లో అడవుల నిర్మూలనా కార్యక్రమాన్ని అడ్డుకుంటామని లూలా హామీ ఇవ్వడం సదస్సుకు హాజరైన వారిని సంతోషపరిచింది. ప్రపంచంలోనే అతిపెద్ద వర్షాధార అటవీ ప్రాంతమైన అమెజాన్, వాతావరణ మార్పులపై పోరులో చాలా కీలకమైనది. అమెజాన్‌ను కాపాడలేకపోతే ఇక పర్యావరణ భద్రతే వుండదని ఆయన వ్యాఖ్యానించారు. కాగా తనను మంత్రిగా ప్రకటించిన తర్వాత మరినా సిల్వా మాట్లాడుతూ, తాను నేతృత్వం వహించే శాఖ పేరు ఇకపై పర్యావరణ, వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖగా వుంటుందని చెప్పారు. రికార్డు స్థాయిలో 11మంది మహిళలను లూలా తన మంత్రివర్గంలోకి తీసుకున్నారు. వారితో కలిసి మొత్తంగా 16మంది మంత్రుల నియామకాన్ని ఆయన ప్రకటించారు. ఆదివాసీ మహిళ సోనియా గుజాజరా తొలిసారిగా ఏర్పాటు చేసే ఆదివాసీల మంత్రిత్వ శాఖ బాధ్యతలు చేపట్టనున్నారు. కొత్త సంవత్సరంలో వీరందరూ ప్రమాణ స్వీకారం చేయనున్నారు.

మోడీ విధానాలపై పోరుబాట

మూడో రోజూ కొనసాగిన కార్మిక చైతన్య యాత్రలు

ప్రజాశక్తి - యంత్రాంగం

పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలో జరిగే సిఐటియు రాష్ట్ర 16వ మహాసభను పురస్కరించుకుని చేపట్టిన కార్మిక చైతన్య యాత్రలు శుక్రవారం మూడో రోజూ కొనసాగాయి.కర్నూలు, ప్రకాశం, నెల్లూరు, విశాఖలో యాత్రకు ఘన స్వాగతం లభించింది. ఆయా జిల్లాల్లో చేపట్టిన ర్యాలీల్లో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్ని తమ మద్దతు తెలియజేశారు. కేంద్రం అనుసరిస్తోన్న విధానాలను పోరాటాల ద్వారా ఎదుర్కోగలమని పలువురు నాయకులు పేర్కొన్నారు.

హిందూపురంలో ప్రారంభమైన జాతా కర్నూలు నగరానికి చేరింది. నంద్యాల చెక్‌పోస్టు నుంచి సుందరయ్య సర్కిల్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సుందరయ్య సర్కిల్‌లో సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు స్వరూపరాణి, రాష్ట్ర కార్యదర్శి ఆర్‌వి.నరసింగరావు, రాష్ట్ర నాయకులు జి.ఓబులు మాట్లాడారు. కార్మికులకు నష్టదాయకమైన విధానాలను కేంద్రం అవలంభిస్తోందని విమర్శించారు. కార్మిక చట్టాలను రద్దు చేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకొని రావడం ద్వారా కార్మికులను బానిసలుగా మార్చివేసిందన్నారు. హక్కులను కాపాడుకునేందుకు పోరాటాలకు కార్మికుల సిద్ధం కావాలని కోరారు. నందికొట్కూర్ మీదుగా ఆత్మకూరుకు చేరుకుంది. సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు గౌస్‌దేశాయ్ తదితరులు పాల్గొన్నారు.శ్రీకాకుళంలో ప్రారంభమైన కార్మిక చైతన్య యాత్ర విశాఖ, అనకాపల్లి జిల్లాల మీదుగా కాకినాడకు చేరుకుంది. అనకాపల్లి, కాకినాడలో నిర్వహించిన సభలనుద్దేశించి సిఐటియు జాతీయ ఉపాధ్యక్షులు జి.బేబిరాణి, రాష్ట్ర అధ్యక్షులు నరసింగరావు మాట్లాడారు. కార్మిక వ్యతిరేక విధానాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తూ కార్మికులకు తీవ్ర నష్టం కలిగిస్తున్నాయన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్లకు కారు చౌకగా కట్టబెట్టేందుకు కేంద్రం కుట్రపన్నుతుందన్నారు. అందులో భాగంగానే విశాఖ స్టీల్ ప్లాంట్‌ను అమ్మకానికి పెట్టిందన్నారు. ఎస్ఇజెడ్‌లో కార్మికుల ప్రాణాలకు రక్షణ కల్పించాలని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని, ఇఎస్ఐ, పిఎఫ్ అమలు చేయాలని డిమాండ్ చేశారు.

చిత్తూరు జిల్లా కుప్పంలో ప్రారంభమైన ప్రచార యాత్ర నెల్లూరు జిల్లా కావలి మీదుగా ఒంగోలుకు చేరింది. కావలి, ఒంగోలులో



ఒంగోలులో బైక్‌ర్యాలీలో పాల్గొన్న ఉద్యోగ, కార్మికులు

నిర్వహించిన సభలనుద్దేశించి సిఐటియు రాష్ట్ర నాయకులు రమాదేవి, స్వరూపరాణి, అజయ్‌కుమార్ మాట్లాడుతూ..ప్రభుత్వ రంగ పరిశ్రమలను అంబానీ, ఆదాని వంటి బడా పారిశ్రామికవేత్తలకు కేంద్ర ప్రభుత్వం అప్పగిస్తోందని విమర్శించారు. స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్రం అవలంభిస్తోన్న ప్రజావ్యతిరేక విధానాలపై రాష్ట్ర మహాసభలో చర్చించి, రాబోవు రోజుల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేంగా పోరాటాలు కొనసాగిస్తామని హెచ్చరించారు. జెన్‌కో ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా 345 రోజులుగా ఉద్యోగులు, కార్మికులు ఆందోళన కొనసాగిస్తున్నా.. రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమన్నారు.





సోషల్ వేదికలపై సొంత గొంతులు

ట్రెండ్ 2022

ప్రస్తుతం ఫోన్ ఎంత ప్రభావం చూపుతుందో చెప్పనక్కర్లేదు. ప్రతి ఒక్కరూ తమ ఆలోచలను, భావాలను వ్యక్తీకరిస్తున్నారు. అభిప్రాయాలను, అభిరుచులను సోషల్ మీడియాలో వ్యాప్తి చేస్తున్నారు. ఆండ్రాయిడ్ ఫోన్లు చేతిలోకి రావడంతో అందులో ఉన్న సాంకేతికతను వాడుకోవడంలో భారతీయులు ముందున్నారు. ఈ సమాచార వ్యాప్తిలో సామాజిక మాధ్యమాల ట్రెండ్ కీలక పాత్ర పోషిస్తున్నాయి. భావాలను వ్యక్తీకరించేలా, సొంత ప్రతిభను చాటిచెప్పేలా సోషల్ మీడియా యాప్స్ అందుబాటులోకి వచ్చాయి. ఎవరికి వారు తమ తెలిసిన విషయాన్ని స్వేచ్ఛగా చెబుతున్నారు. కరోనా తర్వాత ఈ ట్రెండ్ ఎక్కువైంది.

లాక్‌డౌన్‌లో ఇంటికే పరిమితమైన యువతీయువకులు సోషల్ మీడియాను వేదికగా చేసుకుని చిన్న చిన్న షాట్ వీడియోస్ చేయడం ప్రారంభించారు. కరోనా వైరస్ మనుషులను ఏ విధంగా ఇబ్బందులు పాలు చేస్తుందో తెలియజేస్తూ కామెడీ వీడియోస్ చేశారు. వీటికి భారీస్థాయిలో వ్యూస్ వచ్చాయి. ఇవి ఎంతగా ప్రభావం చూపిందంటే ప్రతి పదిమందిలో ఒకరికి సోషల్‌మీడియాలో అకౌంట్ క్రియేట్ చేసుకునేలా చేశాయి.

తేలిగ్గా వీడియోలు

ప్రతిఒక్కరిలో ఏదో ఒక టాలెంట్ ఉంటుంది. అద్భుతంగా మాట్లాడడం, పాటలు పాడటం, నటించడం, డ్యాన్సు చేయడం. ఇదంతా వేదికల మీద అందరి ముందూ ప్రదర్శించి శభాష్ అనిపించుకోవడం ఒకప్పటి గొప్ప. కాని ఇప్పుడు సోషల్‌మీడియా వ్యాప్తి పెరిగింది. కరోనా కాలంలో టిక్‌టాక్ యాప్‌ని నిలిపేశారు. తర్వాత ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ రీల్స్ వచ్చాయి. ఈ ఏడాది కొత్తగా ఎంఒజి, ఎంఎక్స్ టాకా టక్, యూట్యూబ్ షాట్స్, రోపోసో, స్నాప్ ఛాట్, జిపి, షేర్ ఛాట్ వంటి వేదికలు కొత్తగా వచ్చాయి. ఏ ఖర్చు లేకుండా యాప్‌లు డౌన్‌లోడ్ చేసుకుంటున్నారు. అందులో తమ టాలెంట్ అంతా ఉపయోగించి చిన్న వీడియోల రూపంలో అప్‌లోడ్ చేస్తున్నారు. దాంతో లైక్ కొట్టించుకోవడం అలవాటై చివరకు వ్యసనంగా మారిందని నిపుణులు అభిప్రాయాలు వ్యక్తపరుస్తున్నారు. ఎక్కువ మంది గృహిణులు, పిల్లలు వీటి వైపుకు మళ్లారని అధ్యయనాలు వచ్చాయి. కుటుంబ సభ్యులంతా కలిసి సందేశాత్మక స్కిట్స్ చేస్తున్నారు. భార్య భర్తలు కలిసి కామెడీలు, అత్తాకోడళ్ల, తల్లీకుతూళ్లతో సందేశాత్మక విషయాలు వీడియో రూపంలో చెబుతున్నారు. కాలేజీ పిల్లలు స్నేహితులతో డ్యాన్సుల చేస్తూ సంబరపడిపోతున్నారు. చాలా మంది నటీనటులు ఈ వీడియోస్ ద్వారా తమ వ్యక్తిగత జీవిత విషయాలను పంచుకుంటున్నారు.

రకరకాల కార్యకలాపాలు

తెలుగు రాష్ట్రాల్లో ప్రసిద్ధి చెందిన పిండివంటలు, రకరకాల పాత వంటకాలు, గిరిజనుల అలవాట్లు, పద్ధతులు, సంప్రదాయాలు వేషభాషలతో, తెలంగాణ, ఉత్తర, దక్షిణ ఆంధ్ర యాస భాషలతో యూట్యూబ్ వీడియోస్ వచ్చాయి. పాపులర్ అయిన సినిమా డైలాగ్స్, హీరోల డాన్సు స్టెప్‌లు, వినోదాత్మకంగా మాటలతో స్వంతంగా వీడియోలు చేస్తున్నారు. వాటికి తగ్గట్టుగా కాస్ట్యూమ్స్‌తో ముస్తాబవుతున్నారు. ఆ వీడియోలను స్వయంగా ఎడిట్ చేసి మరీ అప్‌లోడ్ చేస్తున్నారు. ఈ క్రమంలో సృజనాత్మకంగా ఆలోచించడమూ పెరిగింది. సబ్‌స్క్రైబర్స్‌కు వినోదాన్ని పంచుతున్నారు.


ప్రకాశం జిల్లా శింగరాయకొండ పరిధిలో ఓ పల్లెటూరుకు చెందిన పాఠశాల పిల్లలు మహేష్‌బాబు 'పోకిరి' సినిమా ఫైట్ సీన్‌ను అదే తరహాలో చేసి చూపారు. గోదావరి జిల్లాకు చెందిన పది మంది ఆడపిల్లలు అత్తాకోడళ్ల మధ్య రిలేషన్‌షిప్‌ను వినోదాత్మకంగా చెప్పారు. 'ఆంధ్రా పెళ్లాం–తెలంగాణా మొగుడు'తో రోజూవారి పనుల్లో ఆలోచించదగ్గవి, నవ్వు పుట్టించేవి, మనుషుల ఆలోచనా ధోరణి వంటి ఎన్నో వీడియోలు ఉన్నాయి. ఇలా ఎంతో మంది ఈ యాప్‌ల ద్వారా తమ అభిప్రాయాలను చెబుతున్నారు. యూట్యూబర్లు తమ స్వేచ్ఛను, భావాలను వీడియోల రూపంలో వ్యక్తపరుస్తున్నారు. కోవిడ్ కాలంలో ఈ వీడియోస్‌కు బాగా వ్యూస్ పెరిగాయి.

ఈ వీడియోస్ వల్ల యువత పెడదోవ పడుతుందని పెద్దల విమర్శ. సోషల్ మీడియా వల్లే పిల్లలు చెడిపోతున్నారని, ఫోన్లు చూస్తూ సమయాన్ని వృధా చేస్తున్నారని, చదువు మీద ధ్యాస తగ్గిందని ఆందోళనా పెరిగింది. అదే సాంకేతిక ఉపయోగించుకుని స్వయంగా చదువుకుని ఎంబిబిఎస్‌లో సీటు సంపాదించిన వారూ ఉన్నారు. ఈ సాంకేతికను పిల్లలు ఎలా ఉపయోగిస్తున్నారో గమనించాల్సిన బాధ్యత పెద్దలదే!

మనిషి తనను తాను వ్యక్తీకరించుకోవటానికి, తోటి మనుషుల గురించి తెలుసుకోవటానికి ఏ కాలంలోనైనా ఎక్కువ ప్రాధాన్యం ఇస్తాడు. ఒకప్పుడు పాటలు, నాటకాలు, పద్యాలు, బొమ్మలు, సంగీతం .. వంటి కళలు అయితే– ఇప్పుడు చాలామందికి సోషల్ మీడియా అలాంటి ప్రదర్శనల వేదిక. దీనికి వినోదానికి మాత్రమే కాదు; సమాజంలోని వివిధ పరిణామాలపై తమ అభిప్రాయాలను చెప్పటానికి, విశ్లేషించటానికి కొంతమంది వినియోగిస్తున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పాలనపైనా, వివిధ నాయకుల వ్యాఖ్యలపైనా, ఆచరణపైనా కూడా మాట్లాడుతున్నారు. సమాజానికి మంచి చేసే దిశగా ఈ వేదికలు ఇంకా ముందుకు వెళ్లాలి. సోషల్ మీడియాలో సొంత గొంతు వినిపిస్తున్న తీరు అభినందనీయం. ఇది భవిష్యత్తులో మరింత విస్తరించటానికి వీలున్న పరిణామం.

పిల్లలూ, ఈ రోజు సాహితీవేత్త, రచయిత, కవి రవీంద్రనాథ్ ఠాగూర్ గురించి తెలుసుకుందామా!


విశ్వకవి రవీంద్రుడు



వంగదేశంలో 1861 మే 7వ తేదీన దేవేంద్రనాథ ఠాగూర్, శారదాదేవీలకు పద్నాలుగవ సంతానంగా రవీంద్రనాథ్ ఠాగూర్ జన్మించాడు. బాల్యంలో ఆముదం దీపం ముందు పుస్తకం పట్టుకొని కూర్చొని అర్ధరాత్రి వరకూ చదివేవాడు. ప్రకృతి అంటే చాలా ఇష్టం. కథలు బాగా వినేవారు. సామాన్య దుస్తులతో, నిరాడంబరంగా పెరిగాడు. ఇంట్లోనే నాలుగు గోడల మధ్య ఎక్కువ పెరిగాడు. దాంతో బయటి ప్రపంచం తెలుసుకోవాలనే కుతూహలం ఉండేది. ఇంట్లోనే ఉండి చదువుకున్నారు. క్రమశిక్షణతో ప్రతి ఉదయం వ్యాయామం చేసి, లెక్కలు, చరిత్ర, భూగోళ పాఠాలను చదివేవాడు. సాయంత్రం చిత్రలేఖనం, ఆటలు, ఇంగ్లీషు అభ్యసించేవాడు. ఆదివారాలలో సంగీత పాఠాలు, భౌతిక శాస్త్రం ప్రయోగాలు, సంస్కృత వ్యాకరణం నేర్చుకొనేవాడు. బొమ్మలున్న ఆంగ్ల నవలలను స్వయంగా చదివేవాడు. కాళిదాసు, షేక్స్పియర్ రచనలు చదివాడు. భాషను క్షుణ్ణంగా అభ్యసించి మాతృభాష పట్ల అభిమానం పెంచుకున్నాడు.

రవీంద్రుడు ఇంగ్లాండులో ఒక పబ్లిక్ స్కూలులో చేరి, ప్రొఫెసర్ మార్లే ఉపన్యాసాలు విని ఆంగ్ల సాహిత్యంపై అభిరుచి పొంచుకొన్నాడు. సాహితీపరుల ప్రసంగాలు విని వారితో సంభాషించి నాటకాలకు, సంగీత కచేరీలకు వెళ్లి, ఆంగ్ల సంస్కృతీ సంప్రదాయాలు బాగా ఆకళించుకొన్నాడు. రవీంద్రుడు బాల్యం లోనే అనేక పద్యాలు, వ్యాసాలు, విమర్శలు ప్రచురించాడు. ఆయన రచించిన సంధ్యాగీత్ కావ్యాన్ని కవులందరూ మెచ్చుకొనేవారు.

బెంగాల్ విభజన ప్రతిఘటనోద్యమంలో ఠాగూర్ ప్రముఖపాత్ర వహించారు. రవీంద్రనాథ టాగోర్ 1896లో జరిగిన కలకత్తా కాంగ్రెస్ సదస్సులో రవీంద్రుడు రాసిన 'జనగణమన'ను జాతీయ గీతంగా ప్రకటించారు. రవీంద్రుని రచనలలో గీతాంజలి చాలా గొప్పది. 1913లో రవీంద్రుని గీతాంజలికే నోబెల్ సాహిత్య బహుమతి లభించింది. విశ్వకవి అనే బిరుదును సాధించి పెట్టింది.



లెక్క తేల్చండి

చిన్నారులూ... ఇక్కడున్న పట్టికలో రకరకాల బొమ్మలున్నాయి. వాటిని నెంబర్లు గా గుర్తించి గణించాము. చివరి లైన్లో ఉన్న బొమ్మల అంకెల ఆధారంగా మీరు జవాబు రాబట్టండి.

జవాబు : 64

నేను గీసిన బొమ్మ




- వి. వందన,
9వ తరగతి,
నారాయణ హై స్కూలు,
తెనాలి,
గుంటూరు జిల్లా.



పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

రంగవల్లి

మా చిరునామా
రంగవల్లి
ప్రజాశక్తి దినపత్రిక
ప్రజాశక్తి భవనం
అరవింద హై స్కూలు దగ్గర,
అమరారెడ్డి కాలనీ,
తాడేపల్లి - 522501,
గుంటూరు జిల్లా.
మెయిల్ ఐడి : jeevana-pageps@gmail.com
వాట్సాప్ : 83329 25496



20 చుక్కలు 4 వరుసలు 4 వచ్చేవరకు



ఆర్ గీతికా రెడ్డి,
6వ తరగతి, అరవింద స్కూలు,
కుంచనపల్లి.



ఎం.విజయలక్ష్మి,
స్టీల్‌ప్లాంట్.
విశాఖపట్నం



21 చుక్కలు 1 వచ్చేవరకు (సరిచుక్క)

' లక్ష్యాలు నిర్ణయించుకునే టైం ఇదే '




నటి సమంత గత కొన్నిరోజులుగా మయోసైటిస్ అనే ఆటో ఇమ్యూనిటీ డిసీజ్‌తో బాధపడుతున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఆమె సినిమా షూటింగ్‌లకు దూరంగా ఉన్నారు. సోషల్‌మీడియాలోనూ తక్కువ సమయం ఉంటున్నారు. ఈ క్రమంలో ఆమె ముందస్తు శుభాకాంక్షలతో ఇన్‌స్టాగ్రామ్ ద్వారా అభిమానులకు పలకరించింది. కొత్త లక్ష్యాలను నిర్ణయించుకుని కొత్త ఏడాదిలో వాటిని సాధించుకునేందుకు కష్టపడాలని అభిమానులకు సూచించింది. 'సులభమైన లక్ష్యాల కోసం నిర్ణయాలు తీసుకోవడానికి ఇదే సరైన సమయం. లక్ష్యాలను నిర్దేశించుకునే సమయంలో సాధ్యాసాధ్యాలను గమనించుకోవాలి. సులభమైన, మీరు చేయగలిగే లక్ష్యాలనే పెట్టుకోవాలి. అడ్వాన్స్ హ్యాపీ న్యూ ఇయర్ 2023' అంటూ పోస్ట్ చేసింది. దీనికి నవ్వుతున్న ఓ ఫోటోను కూడా జత చేసింది. ఇది చూసిన నెటిజన్లు సామ్ పోస్ట్‌కు రిప్లై ఇస్తున్నారు. కొందరు న్యూ ఇయర్ శుభాకాంక్షలు చెప్పగా.. మరికొందరు తన ఆరోగ్యం గురించి ఆరా తీస్తూ కామెంట్లు చేస్తున్నారు.



మా బ్యానర్‌లో 11 సినిమాలు

'గతంలో ఒక సినిమా కంప్లీట్ అయ్యాక ఇంకో సినిమాని మొదలు పెట్టే వాళ్లం, ఇప్పుడు బ్యాక్ టు బ్యాక్ ప్రాజెక్ట్స్ చేస్తున్నాం. 2023లో మా నుంచి 11 సినిమాలు వస్తున్నాయి. అల్లు అరవింద్ గారు అవకాశం ఇచ్చినట్లే, మేము కూడా ఇంకొంతమంది కొత్త వాళ్లకి ఛాన్స్ ఇస్తున్నాం. టాలెంట్ ఎక్కడ ఉన్నా వాళ్లతో సినిమా చేస్తున్నాం' అంటున్నారు నిర్మాత బన్నీ వాసు. అయితే ఏ సినిమాలు రాబోతున్నాయి? ఎవరు నటిస్తున్నారు? ఎవరు డైరెక్ట్ చేస్తున్నారు? లాంటి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. స్టార్ హీరోస్, స్టార్ డైరెక్టర్స్‌తో సినిమాలు చేసే 'గీతా ఆర్ట్స్' బ్యానర్ నుంచి చిన్న సినిమాలు, కంటెంట్ ఓరియెంటెడ్ సినిమాలని నిర్మించేందుకు 'గీత ఆర్ట్స్ 2' అనే బ్యానర్ ప్రారంభించిన సంగతి తెలిసిందే. అల్లు అర్జున్‌కి అత్యంత సన్నిహితుడు 'బన్నీ వాసు' నిర్వహణలో 'గీత ఆర్ట్స్ 2' బ్యానర్ సినిమాలని ప్రొడ్యూస్ చేస్తూ ఉంటుంది. 2015లో నాని నటించిన 'భలే భలే మగాడివోయ్' సినిమాతో మొదలైన గీత ఆర్ట్స్–2 ప్రయాణం, టాలీవుడ్‌లో ఎంతోమంది యువ నటీనటులను ఇండస్ట్రీకి పరిచయం చేసింది.

నాని 30వ సినిమా



నాని కెరీర్‌లో మైల్ స్టోన్ చిత్రం 30వ సినిమాపై తాజా అప్డేట్ బయటకి వచ్చింది. ఈ సినిమా ద్వారా వైరా ఎంటర్టైన్మెంట్స్ అనే నూతన నిర్మాణ సంస్థ పరిచయం అవుతోంది. మోహన్ చెరుకూరి, ఆయన స్నేహితులు డాక్టర్ విజేందర్ రెడ్డి తేగల, కె ఎస్ మూర్తి కలిసి సినిమాపై ఉన్న ఫ్యాషన్‌తో నిర్మాణ సంస్థను ఆరంభించారు. తాజాగా ఈ ప్రాజెక్ట్ నుంచి ప్రీ లుక్ పోస్టర్‌ని విడుదల చేశారు. కొత్త ఏడాది 2023 జనవరి 1న సినిమా అనౌన్స్‌మెంట్ చేయనున్నామని చిత్రబృందం తెలిపింది.

డెబ్యూ హీరో పవన్ కుమార్‌తో 'తు బేఖబర్'



మార్షల్ ఆర్ట్స్, ఫిజికల్ ఫిట్నెస్ కోచ్, మెరైన్ ఇంజినీర్ పవన్ కుమార్ హీరోగా గ్లిట్టర్స్ ఫిల్మ్ అకాడెమీ సారథి దీపక్ బల్దేవ్ ఠాకూర్ స్వీయ నిర్మాణ దర్శకత్వంలో తెలుగు, హిందీ భాషల్లో 'తు బేఖబర్' చిత్రం తెరకెక్కుతోంది. ప్రస్తుతం షూటింగ్ కార్యక్రమాలు పూర్తి చేసుకుని, పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటోంది. ఇటీవల ఈ చిత్రం ట్రైలర్‌ను జాతీయ అవార్డు గ్రహీత నీలకంఠ ఆవిష్కరించారు. బాలీవుడ్ నటి జరీనా వహాబ్ ఈ చిత్రంలో ఓ ముఖ్య పాత్ర పోషించారు.



విమర్శలను స్వీకరిస్తాం : నయనతార

నయనతార ప్రధాన పాత్రలో నటించిన హరర్, సస్పెన్స్ థ్రిల్లర్ చిత్రం 'కనెక్ట్'. ఇటీవల విడుదలైన ఈ సినిమా అనుకున్న స్థాయిలో స్పందన రాలేదు. ఈ నేపథ్యంలో నయనతార ఓ లేఖను తన సోషల్ మీడియా ఖాతాలో విడుదల చేసింది. తమ సినిమాపై ప్రేమాభిమానాన్ని చూపించిన వారందరికీ ధన్యవాదాలు చెప్పారు. అంతేకాకుండా విమర్శలనూ స్వీకరిస్తున్నట్లు వివరించారు. ' ఈ ఏడాది నాకెన్నో ఆనందాలను అందించింది. కృతజ్ఞతా భావంతో మనుసు నిండింది. మా 'కనెక్ట్' చిత్రాన్ని వీక్షిస్తూ.. మమ్మల్ని సపోర్ట్ చేస్తోన్న వారికి ధన్యవాదాలు. ఈ సినిమా తీర్చిదిద్దేందుకు మేము ఎంతగానో శ్రమించాం. సినిమా విషయంలో నన్ను నమ్మి, ప్రతి క్షణం నాకు అండగా ఉన్న దర్శకుడు అశ్విన్‌కు ధన్యవాదాలు. ఆయన సినిమాలు తెరకెక్కించే విధానం అద్భుతంగా ఉంటుంది. ఆయనతో మరెన్నో చిత్రాలు చేయాలని ఉంది. ఇక నిర్మాత విఘ్నేశ్ శివన్, రౌడీ, పిక్చర్స్ బృందానికి ధన్యవాదాలు' అని తెలిపారు. అనంతరం సినీ ప్రేక్షకులను ఉద్దేశిస్తూ..'మీరు చూపిన ప్రేమ, అభిప్రాయాలు, విమర్శలనూ అంగీకరిస్తున్నాం. భవిష్యత్తులో తెరకెక్కించే చిత్రాలకు వీటిని అనుభవ పాఠాలుగా భావిస్తున్నాం' అని అన్నారు.

పీలే కన్నుమూత.. షాక్‌లో క్రీడా ప్రపంచం

బ్రెజిల్‌కు మూడు ఫిఫా ప్రపంచకప్‌లు అందించిన దిగ్గజం • భారత్‌తోనూ అనుబంధం





ఇక సెలవు

బ్రెస్సెలియా: బ్రెజిల్ దిగ్గజ ఫుట్‌బాల్ ఆటగాడు పీలే(82) కన్నుమూతతో క్రీడా ప్రపంచం షాక్‌కు గురైంది. సావోపాలోలోని ఆల్బర్ట్ ఐన్‌స్టీన్ ఆసుపత్రిలో క్యాన్సర్‌కు చికిత్స తీసుకుంటున్న పీలే గురువారం అర్ధరాత్రి దాటిన అనంతరం కన్నుమూశారు. పీలే కొంతకాలంగా క్యాన్సర్‌కు చికిత్స తీసుకుంటున్నాడు. ఇటీవల ఆరోగ్యం విషమించడంతో అవయవాలన్నీ చచ్చుబడి పోయాయి. ఫుట్‌బాల్ చరిత్రలోనే అత్యుత్తమ ఆటగాళ్లలో ఒకడిగా పేరు తెచ్చుకున్న పీలే నాలుగు ప్రపంచకప్‌ల్లో బ్రెజిల్ తరఫున ప్రాతినిథ్యం వహించాడు. 1958, 1962, 1970 బ్రెజిల్‌కు ప్రపంచకప్ టైటిళ్లను సంపాదించి పెట్టాడు. ఫార్వర్డ్‌గా, అటాకింగ్ మిడ్‌ఫీల్డర్‌గా మైదానంలో అతని విన్యాసాలు అసాధారణం. మెరుపు వేగంతో బంతిని గోల్‌పోస్టులోకి నెట్టడంలో అతనికి అతనే సాటి. రెండు కాళ్లతోనూ బంతిని నియంత్రించే అతను.. ప్రత్యర్థి వ్యూహాలను పసిగట్టడంలో దిట్ట. ఎదురుగా ఎంతమంది ప్రత్యర్థి ఆటగాళ్లు ఉన్నా బంతిని డ్రిబ్లింగ్ చేయడంలో అతని శైలే వేరు. గాల్లో వేగంగా వచ్చే బంతిని ఛాతీతో నియంత్రించి.. అది కిందపడి పైకి లేవగానే కాలుతో సూటిగా తన్ని గోల్‌పోస్టులోకి పంపించడంలో అతని ప్రత్యేకతే వేరు. 1970 ప్రపంచకప్‌లో రొమేనియాతో పోరులో దాదాపు 25 గజాల దూరం నుంచి ఫ్రీకిక్‌ను.. డిఫెండర్ల మధ్యలో నుంచి గోల్‌పోస్టులోకి అతను పంపించిన తీరు అమోఘం. 1958 ప్రపంచకప్ ఫైనల్లో స్వీడన్‌పై పెనాల్టీ ప్రదేశంలో సహచర ఆటగాడి నుంచి బంతి అందుకున్న అతను.. ఇద్దరు ప్రత్యర్థి ఆటగాళ్లను తప్పించి, గోల్‌కీపర్‌ను బోల్తా కొట్టించిన వైనం అసాధారణం. గోల్‌కీపర్ డైవ్ చేసినా ఆ బంతిని ఆపలేకపోయాడు. ఇలాంటి గోల్స్ మరెన్నో. ప్రపంచ ఫుట్‌బాల్‌లో తిరుగులేని శక్తిగా బ్రెజిల్ ఓ వెలుగు వెలిగిందంటే అందుకు ప్రధాన కారణం పీలే. 1958 ప్రపంచకప్‌లో మోకాలి గాయాన్ని సైతం లెక్కచేయకుండా రాణించి ఉత్తమ యువ ఆటగాడి అవార్డు అందుకున్నాడు. 1962, 1966 ప్రపంచకప్‌లో గాయం కారణంగా ప్రభావం చూపలేకపోయాడు. 1966లో జట్టు నిరాశాజనక ప్రదర్శనతో అతను ఆటకు వీడ్కోలు పలకాలని నిర్ణయించుకున్నాడు. కానీ మళ్లీ జట్టులోకి వచ్చి 1970 ప్రపంచకప్‌లో ఉత్తమ ఆటగాడిగా గోల్డెన్ బంతిని సొంతం చేసుకున్నాడు. 1971 జులైలో యుగోస్లేవియాతో చివరి అంతర్జాతీయ మ్యాచ్ ఆడాడు. ప్రపంచకప్‌ల్లో 14 మ్యాచ్‌ల్లో 12 గోల్స్ సాధించాడు.


భారత్‌తోనూ పీలేకు అనుబంధం

పీలేకు భారత్‌తోనూ మంచి అనుబంధం ఉంది. 2015 అక్టోబరు 11న కోల్‌కతాకు మూడు రోజుల పర్యటనకు పీలే విచ్చేశారు. ఆలిండియా ఫుట్‌బాల్ ఫెడరేషన్ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇండియన్ సూపర్‌లీగ్(ఐఎస్‌ఎల్) ప్రారంభ సీజన్‌కు ముఖ్య అతిథిగా విచ్చేశారు. కోల్‌కతా చేరుకున్న పీలే టీమిండియా మాజీ క్రికెటర్ సౌరవ్ గంగూలీ, ఫ్రాంచైజీల యజమానులు సాదరంగా ఆహ్వానించారు. భారత్‌లో ఫుట్‌బాల్‌కు ఆదరణ పెంపుకు, పిల్లల్లో ఫుట్‌బాల్ పట్ల ఆసక్తి పెంచేందుకు పలు సూచనలు చేశారు. ప్రతిభ గల ఆటగాళ్లకు విదేశీ కోచ్‌ల వద్ద శిక్షణ అందిస్తే.. మరింతగా రాటుదేలుతారని సలహాలిచ్చారు.

ప్రాణాపాయం నుంచి తృటిలో బయటపడ్డ రిషబ్ పంత్

రోడ్డు ప్రమాదంలో పూర్తిగా దగ్ధమైన కారు





న్యూఢిల్లీ: టీమిండియా యువ వికెట్ కీపర్ రిషబ్ పంత్ తృటిలో ప్రాణాపాయం నుంచి బయటపడ్డాడు. శుక్రవారం తెల్లవారుజామున ఢిల్లీ నుంచి రూర్కీ వెళ్తున్న పంత్ కారు అదుపుతప్పి డివైడర్‌ను ఢీ కొట్టడంతో పూర్తిగా మంటల్లో కాలిపోయింది. మంటల్లో అంటుకున్న కారులోంచి పంత్‌ను ఓ బస్ డ్రైవర్ బయటకు లాగడంతో పంత్.. గాయాలబారినపడి ప్రాణాపాయంనుంచి బయటపడ్డారు. మంటల్లో కాలుతున్న కారును తొలుత చూసింది బస్ డ్రైవర్ సుశీల్ మన్. "నేను హరిద్వార్ వైపు నుంచి వస్తున్నా. ఢిల్లీ వైపు నుంచి వేగంగా వస్తున్న ఒక కారు అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టింది. అది చూసిన వెంటనే బస్సు ఆపాను. ఆ కారు బారికేడ్‌ను ఢీకొట్టి 200 మీటర్లు దూసుకెళ్లింది. అయితే కారులో ఎవరున్నది తెలిసేలోపే మంటలు అంటుకున్నాయి. ఈ లోగా కారులో నుంచి ఓ వ్యక్తి బయటికి రావడానికి ప్రయత్నిస్తున్నాడు. నేను వెళ్లి అతడ్ని బయటికి లాగాను. ఆ తర్వాత అతను "నాపేరు రిషబ్ పంత్ అని.. టీమిండియా క్రికెటర్‌నని.. మా అమ్మకు ఫోన్ చేయండి" అని చెప్పాడు. వాస్తవానికి నేను క్రికెట్ చూడను. పంత్ ఎవరో కూడా నాకు తెలియదు. ఆపదలో ఉన్న వ్యక్తిని కాపాడడం బాధ్యతగా భావించి చేశాను. ఇంతలో బస్‌లో మిగతావారు వచ్చి అతను క్రికెటర్ పంత్ అని చెప్పుకున్నారు. కారులో ఇంకా ఎవరైనా ఉన్నారా అని తొంగి చూశాను. ఎవరు కనిపించలేదు. అయితే ఒక బ్లూ బ్యాగ్ మాత్రం కనిపించింది. ఓపెన్ చేసి చూస్తే అందులో ఎనిమిది వేల రూపాయలు ఉన్నాయి. పంత్‌ను ఆంబులెన్స్ ఎక్కించి ఆ తర్వాత బ్యాగ్‌ను అతనికి అందజేశాను" చెప్పుకొచ్చాడు. తీవ్రంగా గాయపడ్డ పంత్ డెహ్రాడూన్‌లోని ఓ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. పంత్ ఆరోగ్యంపై బిసిసిఐ ఓ ప్రకటన విడుదల చేసింది. పంత్‌కు చికిత్స జరుగుతోందని.. అతని ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉన్నట్లు పేర్కొంది. పంత్ నుదురు చిట్లిందని, వీపుపై కాలిన గాయాలు, కుడి మోకాలి ఎముక చిట్లినట్లు ఎక్స్‌రేల్లో తేలినట్లు బిసిసిఐ వెల్లడించింది.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68